



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 28 జూన్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 209

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం బ. సప్తమి సా.6.12, పూర్వాభాద్ర మ.12.29, వర్జ్యం రా.9.24 నుంచి 10.53 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.14 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.14 వరకు

## పేపర్ లీకేజీ నిందితులపై
# కఠిన చర్యలు



6 లో

● పార్లమెంట్ ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ● ప్రజాస్వామ్య పరిరక్షణలో సభ్యులు విజయవంతం కావాలి ● పరీక్షల్లో పారదర్శకత పెరగాల్సిన అవసరం ఉంది ● పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నతస్థాయిలో విచారణ ● జమ్మూకశ్మీర్‌పై అంతర్జాతీయ వేదికలపై శత్రువులది దుష్ప్రచారం

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. కొత్తగా కొలువుదీరిన 18వ లోక్సభతో పాటు రాజ్యసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం ప్రసంగించారు.



2 లో

## రామోజీ ఓ అక్షర
# శిఖరం

● ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం ● విలువల కోసం బతికిన రామోజీరావు ● సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు ● అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం ● ఎన్టీఆర్‌కు, రామోజీకి భారత రత్న ఇవ్వాలి : సిఎం చంద్రబాబు ● అమరావతిలో రామోజీ విగ్రహం ఏర్పాటు చేయాలి : పవన్ కల్యాణ్ ● అమరావతికి రూ.10 కోట్లు విరాళమిచ్చిన రామోజీ కుటుంబం

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత దివంగత రామోజీరావు ఓ అక్షర శిఖరమని ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు. అచంచలమైన విశ్వాసంతో ఎదిగిన వ్యక్తికి గొప్ప ఉదాహరణ రామోజీరావు అని చెప్పారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



5 లో

## సూచీల రికార్డుల పరుగు
### సెన్సెక్స్@ 78000..
### నిఫ్టీ@ 24000

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ర్యాలీ కొనసాగుతోంది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు తర్వాత పుంజుకొని సరికొత్త రికార్డులను తిరగరాశాయి. కొత్త జీవనకాల గరిష్ఠాలను నెల కొల్పుతూ వస్తున్న సూచీలు.. మరో కీలక మైలురాయిని అధిగమించాయి.

## ఎయిమ్స్ నుండి ఎల్‌కె అద్వానీ డిశ్చార్జ్

● వృద్ధాప్యంతో బాధపడుతున్న బీజేపీ కురువృద్ధుడు

ప్రముఖ బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కె అద్వానీ (96) గత రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అనంతరం వైద్యుల్ని ఆయన్ను పరీక్షించారు. పలు టెస్టులు కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. టెస్టులు పూర్తన తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని ఎయిమ్స్ ధృవీకరించింది. అద్వానీ వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి ఆస్పత్రిలో చేరారు.



3 లో

## తెలంగాణ
# ప్రయోజనాలే లక్ష్యం



6 లో

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ● నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ ● జాతీయ రహదారులు, వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి ● లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణ స్వీకారానికి హాజరు ● సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్
## సర్వీసు 6 నెలలు
# పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును కేంద్ర ప్రభుత్వం మరో ఆరు మాసాలు పొడిగించింది.



2 లో

### వైసీపీ సర్కార్ డేటా ఎంట్రీ ఆపరేటర్లను
## వేదనకు గురిచేసింది



2 లో

● పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా? ● ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోంది ● బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు? ● అలాంటి కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ మేరకు చెల్లించారో నివేదిక ఇవ్వండి ● గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలు స్థానిక ప్రజలకు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలి ● పి.ఆర్. అండ్ ఆర్డీ,ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


### లాభాల్లో ఉన్న సింగరేణిని
## నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం



7 లో

● ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం బీఆర్ఎస్ పార్టీ విధానం ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కేటీఆర్ ఫైర్

## నీట్ పేపర్ లీక్ కేసులో అరెస్టులు




6 లో

● నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు వేగవంతం ● రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను బదలాయించాలని సూచన

## అంతా ఇంతే!




మనకు అన్నీ సీట్లు లేవుకదా మళ్లీ జంపింగ్‌లు షురూ చేస్తారా

## ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ



అమరావతి : రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్.. జులై ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. ఇంటింటికి గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.. పెన్షన్ల పంపిణీ నిమిత్తం ఒక్కొక్క ఉద్యోగికి 50 ఇళ్లు కేటాయించాం.. అదనంగా ఉద్యోగులు అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని క్లారిటీ ఇచ్చారు. మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛను దారులు ఉన్నారు.. 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దారులకు మొత్తం రూ.7000 పెన్షన్ అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్. కాగా, సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రోజు పింఛన్దారులకు శుభవార్త చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సూపర్ 6లో భాగంగా హామీ ఇచ్చినట్లే పింఛన్ పెంచి ఇవ్వనున్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన సమయంలో.. పెన్షన్ల పెంపు ఫైల్పై సంతకం చేసిన విషయం తెలిసిందే.గత సర్కార్లో కంటే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పెన్షన్ పెంచింది.. దీంతో.. ఇప్పుడు నెలవారి పెన్షన్ రూ.4 వేలు.. గత మూడు నెలల పెంపు రూ.3000 కలిపి మొత్తం రూ.7000 పింఛన్.. ఎన్టీఆర్ భరోసా పేరుతో జులై 1వ తేదీ నుంచి ఇంటి వద్దే అందించబోతున్నారు.

# రామోజీ ఓ అక్షర శిఖరం



● ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం ● విలువల కోసం బతికిన రామోజీరావు ● సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు
● అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం ● ఎన్టీఆర్‌కు, రామోజీకి భారత రత్న ఇవ్వాలి : సిఎం చంద్రబాబు
● అమరావతిలో రామోజీ విగ్రహం ఏర్పాటు చేయాలి : డిప్యూటీ పవన్ కల్యాణ్ ● అమరావతికి రూ.10 కోట్లు విరాళమిచ్చిన రామోజీ కుటుంబం

అమరావతి : రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత దివంగత రామోజీరావు ఓ అక్షర శిఖరమని ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు ) పేర్కొన్నారు. అచంచలమైన విశ్వాసంతో ఎదిగిన వ్యక్తికి గొప్ప ఉదాహరణ రామోజీరావు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లోని కోనూరులో ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రామోజీరావు ఇచ్చిన స్ఫూర్తిని ముందు తరాలకు అందించాలని సూచించారు. ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీరావు ఉంటారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం పోరాటం చేసిన యోధుడు ఆయన అని కొనియాడారు. అమరావతిలో ఒక రోడ్ కు రామోజీరావు మార్గ్ పేరు పెడతాం. విశాఖపట్నంలో చిత్రనగరి ఏర్పాటు చేస్తాం. తెలుగుజాతికి ఆయన చేసిన సేవలకు గానూ తగిన గుర్తింపు రావాలన్నారు. ఎన్టీఆర్, రామోజీరావులకు భారతరత్న సాధించడం మన బాధ్యత. రామోజీరావు ప్రజల ఆస్తి. ఆయన స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలని సూచించారు. విజయవాడలో జరిగిన రామోజీ సంస్మరణ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు.

మీడియాను పెట్టుకుని.. విశ్వసనీయతకు విలువనిచ్చారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. భయం అనేది తెలియకుండా ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి అని పొగిడారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి రామోజీరావు అని.. అటువంటి వ్యక్తి సంస్మరణ సభ చేయడం తన అదృష్టమని సీఎం చెప్పారు. ఎన్టీఆర్ తరహాలోనే రామోజీరావుకు అన్ని విధాలా గుర్తింపు వచ్చే కార్యక్రమాలు చేపడతామన్నారు. అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం, విశాఖలో రామోజీ చిత్రనగరి ఏర్పాటు చేస్తామన్నారు.ఢిల్లీలో విజ్ఞాన్ భవన్ మాదిరిగా అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని పోరాటం చేస్తున్నామని, అలాగే రామోజీరావుకు కూడా బారతరత్న ఇవ్వాలని పోరాటం చేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీడియాకు అందించిన కృషికి గానూ రామోజీరావుకు అనేక అవార్డులు వచ్చాయని.. ఎంచుకున్న ప్రతి రంగంలోనూ ఆయన నంబర్ వన్గా ఎదిగారని సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. నీతి, నిజాయతీకి రామోజీరావు ప్రతిరూపమని.. ఏ పనిచేసినా ప్రజాహితం కోరుకునేవారని చెప్పారు.

మార్గదర్శి స్థాపించి 62 ఏళ్లు దాటిందని.. ఎన్నో ప్రభుత్వాలు అడ్డంకులు సృష్టించాలని చూశాయని, అయినా ఖాతాదారులందరూ ఆయన పక్షాణ నిలిచారని అన్నారు. ఎందరో నటీనటులు, జర్నలిస్టులు, కళాకారులకు జీవితం ఇచ్చిన ఆయన.. కొవిడ్ సమయంలోనూ ప్రజలకు అండగా ఉన్నారన్నారు. రామోజీ ఫిల్మ్సిటీని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలోనూ ఆయన పాత్ర ఎంతో ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. రామోజీ ఫిల్మ్ సిటీ ప్రపంచ సినిమాల్లోనే ఒక చరిత్ర అని.. హైదరాబాద్కు వచ్చిన వాళ్లు ఆ ఫిల్మ్ సిటీని చూడకుండా వెళ్లరని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి రామోజీరావు అని.. పనిచేస్తూ చనిపోవాలని ఆయన కోరారని.. చివరి రోజుల్లో అదే జరిగిందని చెప్పారు. వ్యాపారం, సినీ, సేవ, పత్రికా రంగాల్లో ఆయనకు ఆయనే సాటి అని.. తెలుగు జాతి అంటే రామోజీరావుని ఎనలేని ఆప్యాయత అని తెలిపారు.

ప్రియా పచ్చళ్లను 150 దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారని.. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన సమయంలో ఒకేసారి ఏడు ఛానల్స్ను ప్రారంభించారన్నారు. రామోజీరావు నిరంతరం విలువ కోసం బ్రతికారు.. ప్రజల కోసం పోరాటం చేశారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. నవ్యాంధ్రకు రాజధానికి ఏ పేరు పెట్టాలా? అని ఆలోచిస్తున్న సమయంలో రీసెర్చ్ చేసి 'అమరావతి' పేరును సూచించారు. ఐదేళ్ల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఇక నుంచి అమరావతి దశ, దిశ మారుతుందన్నారు. తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు అమరావతి నాంది పలుకుతుంది. తెలుగు భాష, తెలుగు జాతి అంటే ఆయనకు ఎనలేని ఆప్యాయత. పనిచేస్తూ చనిపోవాలని ఆయన కోరుకున్నారు.చివరి రోజుల్లో అదే జరిగింది. ఢిల్లీలో విజ్ఞాన్ భవన్ మాదిరిగా.. అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. రామోజీరావును దెబ్బతీయడానికి మార్గదర్శిపైనా దాడులు చేశారని అయినా ఆయన ఎక్కడా చెక్కు చెదరలేదన్నారు. సినిమాలు చేసే సమయంలో రామోజీరావుతో ప్రత్యక్ష అనుబంధం లేదని.. 2008లో నేరుగా ఒకసారి రామోజీరావును కలిసి మాట్లాడానని పవన్ కల్యాణ్ తెలిపారు. రామోజీరావు ప్రజల పక్షపాతి... జర్నలిస్టు విలువను కాపాడటంలో ముందున్నారని తెలిపారు. ప్రజల కోసం ఏం చేయాలనే అంశాలపైనే ఆలోచించారనియయ 2019లో నన్ను లంచ్ మీటింగ్ కు రామోజీరావు ఆహ్వానించారని పవన్ గుర్తు చేసుకున్నారు. దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులు, పత్రికా రంగం గురించి మా మధ్య చర్చ సాగిందన్నారు.

జనం తాలూకా అభిప్రాయాలే ఈనాడు పేపర్లో ప్రతిబింబిస్తాయని.. ప్రజాస్వామ్యానికి పత్రిక స్వేచ్ఛ ఎంతో అవసరమో ఈ దేశానికి చాటి చెప్పారన్నారు. అటువంటి వ్యక్తి పై ఎన్ని ఇబ్బందులు పెట్టారో మనందరికీ తెలుసని.. పేపర్ ఒక్కటే నడపటం చాలా కష్ట సాధ్యం.. కానీ విలువలతో ముందుకు సాగారన్నారు.

### గత ప్రభుత్వం వాళ్ళు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా

# వేదనకు గురిచేసింది



● పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా?
● ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోంది
● బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు? ● అలాంటి కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ మేరకు చెల్లించారో నివేదిక ఇవ్వండి ● గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలు స్థానిక ప్రజలకు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలి ● పి.ఆర్. అండ్ ఆర్డీ,ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

సూర్య ప్రధాన ప్రతినిధి, అమరావతి: డేటా ఎంట్రీ ఆపరేటర్లు లాంటి చిరుద్యోగులకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించకుండా గత ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా ఆ చిన్నపాటి ఉద్యోగుల కుటుంబాలు వేదనతో ఉన్నాయి... ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. కచ్చితంగా ప్రతి శాఖలో గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రివర్యులు బయలుదేరగా క్యాంపు కార్యాలయం వెలుపల వేచి ఉన్నవారిని చూసి వాహనం నిలిపారు. పి.ఆర్. ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పని చేస్తున్న మహిళలు తమకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రావలసిన జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. ఈ విధంగా బాధపడుతున్నవారు 129మంది ఉన్నామని, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చులకు కూడా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ శాఖాపరమైన సమీక్షలు మొదలుపెట్టి, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగంపై నివేదికలు పరిశీలిస్తున్నాము. కచ్చితంగా ఈ అంశాన్ని చర్చిస్తాము అన్నారు.

**రోడ్లు ధ్వంసమైపోయాయి :** సమీక్ష సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగం మొదలుపెట్టిన రోడ్లు, వంతెనల పనులు, వాటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బంక్ (ఏఐఐబీ) నుంచి సమీకరించిన రుణం.. వాటి వినియోగంపై కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా కేంద్రం అమలు చేసే పి.ఎం.జి.ఎస్.వై., ఆర్.సి.పి.డబ్ల్యూ.ఈ., ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా వచ్చిన నిధులు ఏ మేరకు వినియోగించారో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు, అందుకు కారణాలను తెలిపే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు పాడైపోయిన తీరుపై చర్చించారు. ఏ మేరకు దెబ్బ తిన్నాయో, ఎంత కాలం నుంచి మరమ్మతులు చేయడం లేదో చెబుతూ, రోడ్ల కోసం కేటాయించిన నిధులను ఏం చేశారో తెలుపుతూ నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏఐఐబీ నుంచి వచ్చిన రుణాన్ని వినియోగించుకోవడంలోనూ గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారులు వేస్తే ఆ మొత్తాన్ని రీ ఎంబర్స్ చేస్తామని ఏఐఐబీ చెప్పిందని తెలిసి ఉప ముఖ్యమంత్రివర్యులు ఆశ్చర్యపోయారు.

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. బ్లాక్ లిస్టులో ఉన్నవారికి ఏ విధంగా పనులు అప్పగిస్తున్నారు, ఆ జాబితాలో ఉన్నవారికి బిల్లులు చెల్లింపులు ఎలా చేశారో తెలుపుతూ వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకు క్వాలిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ నిధులతో ఏ ప్రాంతంలో ఏ పని చేస్తున్నామో, అందుకు సంబంధించి అనుసరించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, బడ్జెట్ వివరాలు ప్రజలకు తెలియచేలా బోర్డులు పెట్టాలనే నిబంధన ఉన్నా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కచ్చితంగా ఆ బోర్డులు ఏర్పాటు చేయాలని, శాఖ చేసే పనుల వివరాలు స్థానికులకు తెలియచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, ఆ శాఖ ఈ.ఎన్.సీ. శ్రీ బాలు నాయక్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు ఉంటే ఇంతవరకా?

● రెడ్ బుక్‌పై హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు
● నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు
● కనీస శిక్షణలేని వారిని సచివాలయాలలో మహిళా పోలీసులుగా పెట్టారు
● మహిళలకు రక్షణ, గంజాయి నిర్మూలన, పోలీసుల సంక్షేమం మాలక్ష్యం
● త్వరలో పోలీస్ శాఖలో నియామకాల భర్తీకి చర్యలు



అమరావతి : 'తమకు కక్ష సాధింపు, ప్రతీకారం ఉంటే ఇంతవరకూ ఆగుతామా.?' అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం డీజీపీ, ఉన్నతాధికారులతో సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తొలిసారిగా 'రెడ్ బుక్'పై స్పందించిన ఆమె.. అది కక్ష సాధింపు చర్యలకు కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారులపై చట్టపరంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. తాము ప్రతీకారం తీర్చుకోవాలంటే ఎంతోమందిని అరెస్ట్ చెయ్యొచ్చని.. కానీ ఎక్కడా కక్ష సాధింపు చర్యలకు దిగడం లేదని చెప్పారు. తమ నాయకుడు, సీఎం చంద్రబాబు చెప్పిన ప్రకారం రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 4 అంశాలను ఎజెండాగా పెట్టుకుని ముందుకెళ్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. మహిళలకు రక్షణ, గంజాయి నిర్మూలన, పోలీసుల సంక్షేమం, పోలీస్ శాఖలో నియమకాల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'గత ప్రభుత్వ హయాంలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా వైఫల్యం చేయించారు. ఆ శాఖకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించటంలో వైఫల్యం చెందారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఈ 12 రోజుల్లో చాలా అంశాలను పరిశీలించాను.

పోలీస్ అకాడమీ లేదు, గ్రేహౌండ్స్ అకాడమీ లేదు. కేంద్రం నుంచి నిధులొచ్చినా పోలీస్ అకాడమీ నిర్మించలేదు. గత ఐదేళ్లలో హోంగార్డులు, కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. వైసీపీ హయాంలో పోలీసులను కేవలం బందోబస్తుకే వాడారు. నేటికీ విశాఖ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ రేకుల షెడ్డులోనే నడుస్తోంది. ఎస్కార్ట్ వాహనాలు కూడా పనిచేయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. 2014లో ఇచ్చిన వాహనాలనే ఇప్పటికీ వాడుతున్నారు. పోలీస్ స్టేషన్లలో మెయింటెనెన్స్ ఖర్చు రూ.8 వేలు కూడా ఇవ్వలేదు.' అని పేర్కొన్నారు. ఎలాంటి శిక్షణ లేకుండా సచివాలయాల్లో మహిళా పోలీసులను పెట్టారని.. ఏ విధంగా వారు పోలీసు విధులు నిర్వహిస్తారని హోంమంత్రి అన్నారు. వారి సేవలు ఏ విధంగా వినియోగించాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి రవాణా బాగా పెరిగిందని.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్లో రాష్ట్రాన్ని మూడో స్థానంలోకి తెచ్చారని అన్నారు. గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని.. ఇప్పటికే ఉప సంఘం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టే వీలుంటుందని అన్నారు. మంచి ఆలోచనలతో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. పోలీసులు రాజకీయాలు చెయ్యొద్దని.. వారి విధులు వారు బాధ్యతగా నిర్వర్తించాలని మంత్రి అనిత సూచించారు. 'ప్రజలు ధైర్యంగా స్టేషన్కు వెళ్లి బాధలు చెప్పుకొనేలా భరోసా ఇవ్వాలి. పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి. ఇకపై ఫ్రెండ్లీ పోలీసింగ్ రావాలి. సోషల్ మీడియాలో నేనూ ఓ బాధితురాలినే. కొంతమంది ఐపీఎస్ అధికారుల తీరుతో పోలీస్ వ్యవస్థకే చెడ్డపేరు వస్తోంది. గత ప్రభుత్వంలో నాపైనే అక్రమంగా కేసులు నమోదు చేశారు. అసభ్య పోస్టులపై విచారించి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో దిశ చట్టమే లేదు. ఇక ఆ స్టేషన్ల పేరు కూడా మార్చే ఆలోచన చేస్తాం.' అని తెలిపారు.

## సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసు 6 నెలలు పొడిగింపు

అమరావతి, 27 జూన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును కేంద్ర ప్రభుత్వం మరో ఆరు మాసాలు పొడిగించింది. వాస్తవానికి ఈనెల 30వ తేదీతో ఆయన పదవీ కాలం పూర్తి కావాల్సింది.రాష్ట్ర ప్రభుత్వం సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలాన్ని పొడిగించాలని ఈనెల 16వ తేదీన కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. ఆమేరకు కేంద్ర ప్రభుత్వం సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును మరో ఆరు మాసాలకు అనగా జూలై 1వ తేదీ నుండి డిశంబరు 31 వరకూ పొడిగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది.

## వారానికి ఐదు రోజుల విధానం పొడిగింపు

సూర్య ప్రధాన ప్రతినిధి, అమరావతి: రాష్ట్ర సచివాలయం మరియు హెచ్వోడీలలో వారానికి ఐదు రోజుల పనిదినాల విధానం ఈ నెల 27వ తేదీతో ముగుస్తుంది. ఈ విధానాన్ని మరికొంత కాలం తొలగించాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం కోరింది. మా విజ్ఞప్తిని పరిశీలించి మరొక సంవత్సరం పాటు వారానికి ఐదు రోజుల పనిని నాలుగు విధానాన్ని కొనసాగించే ప్రతిపాదనకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆమోదం తెలిపారు దీనిపై ఈరోజు లేదా రేపు ఉత్తర్వులు వెలబడతాయి. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని పొడిగించినందుకు ముఖ్యమంత్రి గారికి ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# జూలై 1 నుంచి పింఛన్ రూ. 4వేలు



● ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలతో కలిపి రూ.7వేలు ● రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4400 కోట్లు మంజూరు ● జిల్లాలో 319961 మంది లబ్ధిదారులకు రూ. 218.87 కోట్లు మంజూరు
● పింఛన్ల పంపిణీకి వాలంటీర్లనును వినియోగించడం లేదు ● గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు ● తిరుమల నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం
● ఆలయాల్లో ధూపదీప నెవేద్యాలకు రూ.5వేల నుంచి రూ.10వేల పెంపునకు ప్రతిపాదన
● రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, జూన్ 27 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ మొదలుపెట్టిందని, ఇందులో భాగంగా జూలై నెల 1వ తేదీ నుంచి రూ.వెయ్యి పెంచి రూ.4వేలు ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తం అందించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరంలోని సంతపేటలో గల క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గతంలో ఇస్తున్న 3వేల ఫించన్కు రూ.వెయ్యి పెంచి జులై ఒకటో తేదీ నుంచి రూ. 4 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకి అధికారులు సమాయత్తమవుతున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ మొత్తం ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలతో కలిపి జూలై 1న రూ.7వేలు పింఛన్ అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వం రూ. 2700 కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం ఈ నెలలో రూ. 4400 కోట్లు రెట్టింపు మొత్తాన్ని పింఛన్లకు మంజూరు చేసిందన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను వినియోగించడం లేదని, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీ పింఛన్ల పెంపు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుదేన్నారు. జిల్లాలో 319961 మంది లబ్ధిదారులకు రూ. 218.87 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేల రూపాయలకు పెంచుతున్నట్లు చెప్పారు. దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు. కిడ్నీ, లివర్, బెలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్ ను రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు.

**ప్రజలకిచ్చిన హామీల అమలుకు కార్యాచరణ**

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలెన మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, తొలి విడతలో 183 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యాచరణ ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు. మెగా డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయనున్న 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఎస్జీటీలు - 6,371, పీఈటీలు- 132, స్కూల్ అసిస్టెంట్ లు- 7,725, టీజీటీలు - 1781, పీజీటీలు - 286, ప్రిన్సిపాల్ లు - 52 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి ఫలితాల వరకు అత్యంత పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ పై చేయడం, తదనంతరం మంత్రి మండలిలో ఆమోదింప చేయడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణమన్నారు. ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం 2022 (యాక్టు సంఖ్య 27 ఆఫ్ 2023) రద్దుకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం అమలుచేయ తలపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను భయాందోళనకు గురిచేసిన విషయం తెలిసిందేనన్నారు. గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చే క్రమంలో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకొచ్చినట్లు గుర్తించామని, కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్ల ఈ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కాలేజీలు, 1400 డిగ్రీ కాలేజీలు, 267 పాలిటెక్నిక్ కాలేజీలు, 516 ఐటీఐ కాలేజీ ల నుండి దాదాపు 4.4 లక్షల యువత ఆయా కోర్సులను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పంగా ఆంధ్రప్రదేశ్ నెపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు తొలి మంత్రి మండలిలోనే ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రం లోని పేదవారి ఆకలి దప్పులను తీర్చే లక్ష్యంతో సబ్సిడీ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్ లను వున: ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని, తొలి దశలో 183 అన్నా క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగిలిన 20 క్యాంటీన్లను కూడా తదుపరి దశలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడలోని డా.వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా వునర్ నామకరణం చేసినట్లు మంత్రి చెప్పారు.

**తిరుమల నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల ఆలయం నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. పీఠాధిపతులు, అర్చకులు, పెద్దల సహకారం, ఆలోచనలతో ఆలయాల అభివృద్ధి, వునర్నిర్మాణానికి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో 27 వేల ఆలయాలు ఉండగా, అందులో 7వేల పెద్ద ఆలయాలని, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడ, సింహాచలం, అన్నవరం, అరసవెల్లి, ఒంటిమిట్ట ఆలయాలు అత్యంత ప్రసిద్ధి చెందినవి మంత్రి చెప్పారు. ఈ ఆలయాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. దేవాలయాల్లో ధూప దీప నెవేద్యాల ఖర్చుల నిమిత్తం గతంలో ఇస్తున్న రూ. 5000ను రూ. 10 వేలకు పెంచేలా ప్రతిపాదనలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.



# అసదుద్దీన్ సభ్యత్వాన్ని రద్దు చేయండి

● రాష్ట్రపతికి బిజేపి ఎంపీ నవనీత్ రాణా లేఖ ● ప్రమాణం సందర్భంగా జై పాలస్తీనా అని నినదించిన అసదుద్దీన్ ● భారత్‌కు బదులు మరో దేశానికి విధేయతను వ్యక్తం చేశారంటూ నవనీత్ రాణా ఆగ్రహం

న్యూఢిల్లీ... లోక్ సభలో ప్రమాణ స్వీకారం సందర్భంగా 'జై పాలస్తీనా' అని నినదించిన హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అమరావతి మాజీ ఎంపీ, బీజేపీ నేత నవనీత్ రాణా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఒవైసీ తన ప్రమాణం స్వీకార కార్యక్రమంలో పాలస్తీనా పేరును లేవనెత్తడం ద్వారా భారత్కు బదులుగా మరో దేశానికి విధేయతను వ్యక్తం చేశారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే తన డిమాండ్కు మద్దతుగా రాజ్యాంగంలోని 102, 103 ప్రకరణలను ఈ సందర్భంగా ఆమె ఉదాహరించారు. ఈ ప్రకరణలు ఒవైసీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి ఉపకరిస్తాయన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు... ఎంపీలుగా ప్రమాణం చేశారు. ప్రమాణం సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ... జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై సభలోని పలువురు కేంద్ర మంత్రులతోపాటు వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో ప్రొటెం స్పీకర్ స్థానంలో ఉన్న రాధా మోహన్ సింగ్ స్పందిస్తూ... ఒవైసీ చేసిన వ్యాఖ్యలను పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు.

## ఫించనుదారుల ఇంటి వద్దే పంపిణీకి

# పటిష్ఠమైన ఏర్పాట్లను చేయాలి

● పెంచిన ఫించన్ల మేరకు రూ.4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారులకు ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు ● గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉ.6 నుండి ఫించన్లు పూర్తి అయ్యే వరకూ పంపిణీ చేయాలి ● ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు కేటాయింపు, అవసరం మేరకు ఇతర శాఖల ఉద్యోగులకు పురమాయింపు ● 29వ తేదీ శనివారం నాడే బ్యాంకుల నుండి నగదును డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధం కావాలి ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమరావతి, జూన్ 27: ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమల్లో బాగంగా నూతన ప్రభుత్వం పెంచి సామాజిక భద్రతా ఫించన్లను జూలై 1 ఫించనుదారుల ఇంటి వద్దే పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నున్న 65,18,496 మంది ఫించనుదారులు అందరికీ పెంచిన ఫించన్లను ఒక్క రోజులోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఫించన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటవ కేటగిరీలోని వృద్ధులు, వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు సంబందించి పెరిగి ఫించను సొమ్ము నెలకు రూ.1,000/- ల చొప్పు మూడు మాసాల ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000/-లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు నాల్గో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు ఫించను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ చేయాలని సూచించారు.

మిగిలిన ఐదో కేటగిరీలోని వారికి గతంలో వలే ఎటు వంటి మార్పు లేకుండా యాధావిధిగా ఫించను సొమ్మును పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పెంచిన ఫించన్ల మేరకు జూలై 1 తేదీన రూ.4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారుల ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో రూ.4,369.82 కోట్లను 64.75 లక్షల ఫించనుదార్ల ఇళ్ల వద్ద, మిగిలిన సొమ్ము రూ.30.05 కోట్లను రాష్ట్రానికి బయట ఉండే 0.43 లక్షల ఫించను దారులు, బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు డిబిటి పద్దతో పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేయాల్సిన ఫించను సొమ్మును 29 వ తేదీ శనివారం నాడే సంబందిత బ్యాంకు బ్రాంచ్ ల



నుండి డ్రా చేసుకుని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. జూలై 1 న ఉదయం 6.00 గంటల నుండి ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం కల్లా పూర్తి చేయాలన్నారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఆధార్ బయోమెట్రిక్, ఫేషియల్, ఐరిష్, ఆర్బిఐఎస్ అథంటికేషన్ ఆధారంగానే ఫించను సొమ్మును పంపిణీ చేయాలని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ సర్టిఫికేట్ ను కూడా జారీ చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణిలో ప్రభుత్వానికి ఎటు వంటి మాట రాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శులు సౌరబ్ గౌర్, సత్యనారాయణ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అనువుగా విధానాల రూపకల్పన

● వచ్చే నెల నుంచి మద్యం దుకాణాలు ● టీడీపీ కార్యకర్తలు, నాయకులకు ఉపాధి అవకాశాలు ● రెడీ అవుతున్న ఇసుక పాలసీ ● ఈ చర్యలు తీసుకోని గత ప్రభుత్వం

సూర్య, ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వ వైఫల్యాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విధానాల రూప కల్పనలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వివిధ పథకాల అమలులో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అప్పటి ప్రభుత్వం ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు. కనీసం విధానాల రూపకల్పనలోనూ నాయకుల అభిప్రాయాలను తెలుకునే ప్రయత్నం చేయలేదు. గ్రామ సచివాలయాల్లోని ఉద్యోగులను కలిసి ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటును కల్పించారు. దీంతో పార్టీ కార్యకర్తలు, నాయకులకు గుర్తింపు లేకుండా పోయింది. పార్టీ కోసం అహరహం శ్రమించిన వీరికి ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో ఆర్థికంగా చితికిపోయారు. ఎప్పటికప్పుడు తమకు మంచి రోజులు వస్తాయని ఆశతో ఎదురు చూశారు. అయితే ఎటువంటి ప్రయోజనం పొందకపోవడంతో వైసీపి పట్ల అంతర్గతంగా వ్యతిరేకతను పెంచుకుని, సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేయలేదు. కూటమి నాయకుల ప్రయత్నాలను నిలువరించలేదు. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో కూటమి సభ్యులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. సుధీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు ఈ విషయాన్ని ఎన్నికల సమయంలోనే గుర్తించారు. టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు ఆర్థికంగా ప్రయోజనం కల్పించాలనే భావనకు వచ్చారు. గతంలోనూ జన్మభూమి కమిటీల ద్వారా కార్యకర్తలు, నాయకులకు ప్రయోజనాలు కల్పించారు. అయితే కొన్ని ప్రాంతాల్లో జన్మభూమి కమిటీలు అరాచకాలకు పాల్పడంతో టీడీపీ ఓటమికి ఆ కమిటీలు ఒక కారణం అయ్యాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని కొత్తగా అమలులోకి తీసుకు వస్తున్న పాలసీల్లో టీడీపీ కార్యకర్తలకు కొంత వరకైనా ప్రయోజనం కల్పించే విధంగా విధానాల రూపకల్పన చేయాలని అధికారులకు సూచించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలో టెండర్ల విధానాన్ని తీసుకువస్తున్నారు. ఈ విధానంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా వ్యాపారులుగానీ, ఇతర రాజకీయ పార్టీల నాయకులు గానీ టెండర్లు వేసే అవకాశం లేదు. ఆ టెండర్లను టీడీపీ నాయకులే పొందే అవకాశం ఉంటుంది. తద్వారా మద్యం వ్యాపారం ద్వారా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు. ఆ ధుకాణాల్లో పని చేసే సిబ్బంది, వాటికి అనుబంధంగా ఏర్పడే ఇతర దుకాణాల్లోనే టీడీపీ కార్యకర్తల పిల్లలకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఏర్పడుతాయి. వచ్చే నెల మొదటి వారంలోనే మద్యం పాలసీని అమలు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొత్త దుకాణాల ఏర్పాటుతో టీడీపీ కార్యకర్తలు, నాయకులకు కొంత ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇసుక పాలసీ ద్వారా టీడీపీ కార్యకర్తలు, నాయకులు ప్రయోజనం పొందే విధంగా విధానాల రూప కల్పన జరుగుతున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం ఇటువంటి అవకాశాలు కల్పించకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకుల వ్యతిరేకతను మూటకట్టుకుంది.

## ఎస్‌హెచ్‌జిల సహకారంతో

# జల్ శక్తి అభియాన్ లక్ష్యాల సాధన



అమరావతి, జూన్ 27: జల్ శక్తి అభియాన్ పథకం అమల్లో స్వయం సహాయక బృందాల భాగస్వామ్యాన్ని విస్తృత స్థాయిలో పెంచడం ద్వారా నిర్ణీత లక్ష్యాలను సకాలంలో సాధించాలని కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబ అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను ఆదేశించారు. భవిష్యత్తులో దేశం ఎదుర్కోబోయే నీటి సంక్షోభానికి పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో కన్వర్జెన్స్ మోడ్ లో భూగర్భ జలాలను మెరుగుపర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురువారం అన్నిరాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి జల్ శక్తి అభియాన్ పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జల్ శక్తి అభియాన్ పథకాన్ని నారీ శక్తి సే జల్ శక్తి థీమ్ తో అమలు పరుస్తున్న నేపథ్యంలో స్వయం సహాయక బృందాల మహిళలకు నీటి వనరుల సంరక్షణ, నిల్వ మరియు వాటి వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

వర్షపు నీటి నిల్వలను పెంపొందించుకోవడం మరియు అందుబాటులో జల వనరులను సమర్ధవంతంగా పరిరక్షించడం ద్వారా జల వనరులను పెంపొందించుకోవాలన్నారు. అందుకు అవసరమైన జల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి వనరులను అన్నింటినీ గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకొని పరిరక్షించాలని, అటవీ ప్రాంతాలను నిర్మూలించే విధాలను అరికట్టాలన్నారు. నిర్ణీత లక్ష్యం మేరకు అమృత్ సరోవర్స్ పనులను కూడా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్టుమెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్జిఎన్ఆర్జిఎస్, పిఎమ్కెఎస్వై వాటర్ షెడ్స్, అటవీ, ఐ.సి.డి.ఎస్., 15 వ ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. అనిల్ కుమార్ సింఘాల్, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కన్నబాబు, వ్యవసాయ, ఉద్యానవన మరియు మత్స్యశాఖ కార్యదర్శి బాబు ఎ తదితరులతో పాటు భూగర్భవనరుల శాఖ అధికారులు ఈ వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

## డీజీపీకి వైసీపీ నేతల లేఖ

సూర్య ప్రధాన ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 రోజులు కావొస్తోందని, ఈ 15 రోజుల్లో రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపైన, కార్యకర్తలపైన అమానుషంగా దాడులు చేస్తున్నారని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి డీజీపీకి రాసిన లేఖలో వివరించారు. ఈ కేసులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పోలీసులు తగిన రీతిలో చర్యలు తీసుకోవడంలేదు. మా ప్రాణాలకు హాని ఉందని చెప్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వారి ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ఘటనలను పరిగణలోకి తీసుకుని వెంటనే కేసులు నమోదు చేసి, కారకులను వెంటనే అరెస్టుచేయాలని, దీనికోసం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లోకి టీడీపీ, జనసేన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఇవ్వాల్టికి రాష్ట్రంలోని 14 చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లోకి చొరబడ్డారు. మా పార్టీ ఆస్తుల్లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యాలకు పాల్పడి చట్టాన్ని ఉల్లంఘించారు. ఉద్రిక్తతులు రెచ్చగొట్టి, ఘర్షణలు రేపేందుకు ప్రయత్నించారు. టీడీపీ, జనసేన నాయకులు అక్రమంగా ప్రవేశించినా, బెదిరింపులకు దిగినా పోలీసులు ఎక్కడా వారిని నియంత్రించలేదు, సరికదా వారి అక్రమాలకు దన్నుగా నిలబడ్డారు.

# పాక్ ఎన్నికలపై దర్యాప్తు

● అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం ● మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలనకు పిలుపు

వాషింగ్టన్: పాకిస్థాన్లో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం చేసింది. దీన్ని రెండు ప్రధాన పార్టీలు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించాయి. పాక్లో ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలనకు పిలువునిస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం, భద్రతా సవాళ్ల మధ్య జీవిస్తున్న పాక్ ప్రజల హక్కుల పరిరక్షణ చాలా కీలకమని తీర్మానం పేర్కొంది. నిష్పక్షపాత ఎన్నికలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో అక్కడి ప్రజలకు అమెరికా అండగా ఉంటుందని తెలిపింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సామాన్యుల మెరుగైన భవిష్యత్తు కోసం అవినీతిని అరికడుతూ చట్టబద్ధమైన పాలనను అందించాల్సిన అవసరం ఉందని గుర్తుచేసింది. పాక్లో ప్రజాస్వామ్య ప్రక్రియల్లో భాగస్వామ్యం కాకుండా ప్రజలను బెదిరించడం, హింసకు పాల్పడడం, నిర్బంధించడం, ఇంటర్నెట్పై ఆంక్షల వంటి చర్యలను తీర్మానం ద్వారా అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికా తీర్మానంపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన లేకుండా చేసిన చర్యగా అభివర్ణించింది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి తీర్మానం రావడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రాజ్యాంగ విలువలు, మానవ హక్కులు, చట్టబద్ధ పాలనకు పాక్ కట్టుబడి ఉందని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో పాక్ సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగినట్లు అక్కడి ప్రధాన రాజకీయ పార్టీలే ఆరోపించాయి. ఇంటర్నెట్పై ఆంక్షలు, రిగ్గింగ్, హింసాత్మక చర్యలు వంటి



ఘటనలు నమోదయ్యాయి. నిర్బంధంలో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్.. ఎన్నికల ఫలితాలను వ్యతిరేకించాయి. ఆయన పార్టీ మద్దతుగా నిలిచిన స్వతంత్ర అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. కానీ, నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్, బిలావల్ భుట్టో జర్దారీ ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. షెహబాజ్ షరీఫ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఏపీలో డయేరియా.. డేంజర్ బెల్స్

### చికెన్, మటన్ అమ్మకాలు బంద్

అమరావతి.. ఆంధ్రప్రదేశ్లో డయేరియాడేంజర్ బెల్స్ మోగిస్తోంది. జగ్గయ్యపేటను మంచాన పడేసింది. భారీ సంఖ్యలో బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత నాలుగు రోజుల్లో వందల మంది డయేరియా బారినపడ్డారు. బాధిత ప్రాంతాల్లో అధికారులు యుద్ధప్రాతిపదికన రక్షిత తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలలో వాంతులు విరోచనాలతో పలువురు చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట రూరల్లో పరిస్థితి కొంత కంట్రోల్లోకి వచ్చినా.. పట్టణంలో కేసులు పెరుగుతున్నాయి. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులకు చికిత్స అందించారు. ట్రీట్మెంట్ తర్వాత కొందరు డిశ్చార్జ్ కాగా.. మరికొందరు డయేరియాతో ఆస్పత్రిలో చేరారు. ఏపీ వైద్య శాఖమంత్రి సత్యకుమార్ రాకతో అలర్టైన అధికారులు.. డయేరియా ప్రబలుతున్న ప్రాంతాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

## ఎయిమ్స్‌లో ఎల్కే అద్వానీకి టెస్టులు పూర్తి

● గురువారం డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు వెల్లడి
● వృద్ధాప్యంతో బాధపడుతున్న బీజేపీ కురువృద్ధుడు

ప్రముఖ బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కె అద్వానీ (96) గత రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్లో చేరారు. అనంతరం వైద్యుల్ని ఆయన్ను పరీక్షించారు. పలు టెస్టులు కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. టెస్టులు పూర్తన తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని ఎయిమ్స్ ధృవీకరించింది. అద్వానీ వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి ఆస్పత్రిలో చేరారు. బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లోని పాత ప్రైవేట్ వార్డులో చేరారు. అద్వానీకి యూరాలజీ, జెరియాట్రిక్ మెడిసిన్తో సహా వివిధ స్పెషాలిటీలకు చెందిన వైద్యుల బృందం పరీక్షించారు. టెస్టులు అనంతరం వైద్యం చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఇక అద్వానీ గురువారం డిశ్చార్జ్ అయినట్లు ఆసుపత్రి అధికారి తెలిపారు.

## వైసీపీ కార్యాలయాల కూల్చివేతలపై హైకోర్టు తీర్పు రిజర్వ్

అమరావతి : ఏపీలో వైసీపీ కార్యాలయాలకు ప్రభుత్వం కూల్చివేత నోటీసులు ఇవ్వడంపై.. వైసీపీ నేతలు వేసిన పిటిషన్ను హైకోర్టు గురువారం మధ్యాహ్నం విచారించింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకూ స్టేటస్ కో కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో వైసీపీకి కాస్త ఊరట లభించినట్లయింది. కాగా, రాష్ట్రంలోని 16 వైసీపీ కార్యాలయాలను అనుమతులు లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా కడుతున్నారని ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు.

తాడేపల్లిలోని సీతానగరం వద్ద నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని సీఆర్డీఏ అధికారులు 5 రోజుల క్రితం కూల్చేశారు. నీటి పారుదల శాఖ స్థలంలో భవనం నిర్మించారని.. బోట్ యార్డుగా ఉపయోగించే స్థలాన్ని అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి తక్కువ లీజుకే కట్టబెట్టారని అందుకే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అలా అనుమతులు లేకుండా మరిన్ని కార్యాలయాలు సైతం నిర్మిస్తు న్నారని.. వాటికి అధికారులు నోటీసులు జారీ చేశారు. సరైన వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు.



**హైకోర్టులో వైసీపీ పిటిషన్ :** అయితే, ప్రభుత్వ ఉత్తర్వులపై వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన ధర్మాసనం స్టేటస్ కో విధిస్తూ నిర్ణయం తీసుకుంది. పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం గురువారం విచారణ సందర్భంగా.. ఇరు వర్గాల వాదనలను విన్న ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. అంతవరకూ యథాతథ స్థితి కొనసాగుతోందని.. రాష్ట్రంలో 16 కార్యాలయాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేసింది.

## తుడా చైర్మన్‌గా చైతన్య?



తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ- తుడా ఛైర్మన్ గా జనసేనా పార్టీ నాయకురాలు చైతన్య పేరు దాదావు ఖరారైంది. జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ఇన్ఛార్జ్, పార్టీ బలోపేతంతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపునకు విశేషంగా కృషి చేసినందుకు గానూ జనసేనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీర్వాదంతో చైతన్య పేరు దాదావు ఖరారైనట్లు సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తుడా ఛైర్మన్ పదవి కోసం పలువురు టీడీపీ నాయకులు పోటీలో ఉన్నారు. కానీ చిత్తూరు జిల్లాలోని సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని స్వయానా ఆదికేశవులు నాయుడు మనుమరాలైన చైతన్య వైపు జనసేన పార్టీతో పాటు కూటమి అగ్రనాయకులు మొగ్గుచూపుతున్నారు. చైతన్య అభ్యర్థిత్వాన్ని జనసేనా, టీడీపీ, బీజేపీ పూర్తిగా బలపరుస్తున్న కారణంగా రెండు, మూడు రోజుల్లో శ్రీమతి చైతన్య పేరును తుడా ఛైర్మన్గా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు శాసనసభకు, చిత్తూరు పార్లమెంట్ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశాలున్నా అధినాయకత్వం ఎంపికల్ని కాదనకుండా ఆయా చోట్ల నిలిపిన కూటమి అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి నాయకులు చైతన్య అభ్యర్థిత్వానికి మద్దతు పలుకుతున్నారు. పైగా ఈమె అదికేశవుల నాయుడు కుటుంబం నుంచి వచ్చి న యువ నాయకురాలు కావడంతో ఈ పదవిని చైతన్యకు ఇవ్వడం ద్వా రా వారి కుటుంబానికి సరైన గౌర వం కల్పించినట్లవు తుందని, ఆ ప్రాంతంలోని సామా జిక సమీకర ణాల్ని సైతం తృప్తి పరిచినట్లవు తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు.

## 5 రోజుల పని దినాలు పొడిగిస్తున్నట్టు

# సీఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగులకు ఉన్న వారానికి ఐదు రోజుల పనిదినాన్ని పొడిగించారు. సచివాలయ ఉద్యోగులతోపాటు హెచ్వోడీ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనిపై రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తీసుకురాగా.. అదే విధానాన్ని తర్వాత వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా కొనసాగించారు.

తాజాగా మళ్లీ సీఎం అయిన నారా చంద్రబాబు నాయుడు కూడా ఆ విధానాన్ని అలాగే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్కు వెళ్లిన సచివాలయ ఉద్యోగుల కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొన్ని సదుపాయాలు కల్పించారు. రాజధానిలో క్వార్టర్స్తో పాటు 5 రోజులు మాత్రమే పనిచేసేలా అవకాశం కల్పించారు. ఈ విధానం తీసుకురావడం వల్ల సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిచేసిన సచివాలయ ఉద్యోగులు.. శని, ఆదివారాల్లో హైదరాబాద్కు వెళ్లి తమ కుటుంబ సభ్యులతో గడిపేవారు.

# సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ సక్సెస్

ఖమ్మం... ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులకు నీటి కష్టాలు తీర్చే సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభానికి సిద్ధమైంది. గురువారం నిర్వహించిన ట్రయల్ రన్ సక్సెస్ అయ్యింది. ప్రాజెక్ట్ లోని మొదటి పంప్ నుంచి నీళ్లు విడిచి పెట్టడంతో గోదారి నీళ్లు ఎగిసిపడుతూ పరవళ్లు తొక్కాయి. ఈ దృశ్యాలను చూసి అక్కడున్నవారంతా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. మంత్రి తుమ్మల భావోద్వేగంతో భూమికి ప్రణమిల్లారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాలలోని లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందనుంది. ఉమ్మడి ఖమ్మంలోని సుమారు పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే ఉద్దేశంతో అశ్వాపురంలో సీతారామ ప్రాజెక్ట్ ని ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు దాదావు పూర్తంది.

ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే గురువారం ట్రయల్ రన్ నిర్వహించింది. అయితే, 2004 కంటే ముందే దీనికి ప్రతిపాదనలు సిద్ధమైనా ప్రాజెక్ట్ పనులు రూపుదాల్చలేదు. 2016 ఫిబ్రవరి 16న కేసీఆర్ సీఎం హోదాలో శంకుస్థాపన చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పనులు పూర్తి అయ్యాయి.

దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రాజెక్ట్ క్రెడిట్స్ మావంటే మావని చెప్పుకునే పనిలో పడ్డారు. ట్విట్టర్ వేదికగా పోటాపోటీగా కౌంటర్లు ఇచ్చుకుంటున్నారు. కేసీఆర్ కల సీతారామ ప్రాజెక్టు పూర్తయిందని బీఆర్ఎస్ చెప్పుకుంటుంటే... మీరు అవినీతితో ఆగమాగం చేయబట్టే 2014 లో ప్రారంభం కావాల్సినప్రాజెక్ట్ లేట్ అయిందని కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది. నెరవేరిన తెలంగాణ సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ గారి కల.. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్. ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యంతో ఆగమైన తెలంగాణను పచ్చగా చేయడానికి కంకణం కట్టుకున్న కేసీఆర్ కల నిజమవుతున్న తరుణం.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్ల అంచనాతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ సక్సెస్. గంగమ్మ జల సవ్వడులతో తడిచిన ఖమ్మం నేల. ఉమ్మడి ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాలోని లక్షలాది ఎకరాలకు అందనున్న సాగు నీరు అంటూ బీఆర్ఎస్ అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది.

## అమరావతి పై పెదవి విప్పరెందుకు

ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి పై అప్పుడు అధికారం లో వున్న ముఖ్య మంత్రి, ఇప్పటి మాజీ ముఖ్యమంత్రి, ఆయన పార్టీ అనుచరులు, నాయకులు అమరావతి పై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతంలో అమరావతిని భ్రమరావతి అని చెప్పిన వై. యస్. ఆర్. పార్టీ నాయకులు ఇప్పుడు పిల్లులు అయ్యారు. ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అమరావతి పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ పర్యటించారు. గత ప్రభుత్వం ఏ మాత్రం అమరావతి పై దృష్టి పెట్టడం కాని, నిర్మాణాలు కాని చేయలేదు. ముందు మద్దతు తెలిపి తరువాత విశాఖ అని మూడు రాజధానులు తెరపైకి తెచ్చి నవ్వుల పాలైనారు. కోర్ట్ అమరావతి అని తీర్పు ఇచ్చినా అహంకారం తో విర్ర వీగారు. అమరావతిని గాలికి వదిలేశారు. ఇక అప్పటి నుంచి అమరావతి భ్రష్టు పట్టి పోయింది. ఒక ప్రక్క రైతులు పోరాటాలు చేసినా నిర్దాక్షిణ్యంగా అణచి వేసి వై. సీ. పి. పార్టీ పైశాచిక ఆనందం పొందింది. అయినా రైతులు వెనక్కి తగ్గక పోరాటాలు ఉధృతం చేశారు. దీనిపై ఒక్క వై. సీ. పి నాయకులు మా ట్లాడిన పాపాన పోలేదు. ఇదంతా మాజీ ముఖ్యమంత్రి కి భయపడే వారు మిన్న కుండిపోయారు. అమరావతిని డెవ లప్మెంట్ చేసి ఉంటే బాగుండేది. కేవలం మాజీ ముఖ్య మంత్రి కక్ష్య సాధింపు చర్యల వలన అమరావతి నిలిచిపోయింది. మూడు రాజధానులు పేరిట కాలయాపన చేసి, పెట్టుబడులు పెట్టె కంపెనీలు ముందు వచ్చినా తరు వాత మాజీ తీరు చూసి వెనక్కి తగ్గారు. అమరావతిని జగన్ విమర్శిస్తుంటే ఆ పార్టీ నాయకులు డూ.. డూ బసవన్నల మాదిరి వెకిలి చేష్టలు, రోత మాటలు , వ్యగంగా మాట్లాడి తెలుగు దేశం పార్టీని, నాయకులను వేధించారు. అటు మూడు రాజధానులు అన్నారు కాని ఏ మాత్రం అభివృద్ధి లేదు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచటమే మా లక్ష్యం అని సభలో వారి బాణి వినిపి ంచారు. కేవలం మాకు మెజారిటీ ఉన్నది అనే అక్కసుతోనే అందరూ ముకుమ్మడి మాటలు దాడి చేశారు. అమ రావతి మాకు అంగీకారం కాదని వారి మాటలలో తేట తెల్ల మైంది. అందుకే రైతులు తమ పోరాటం వివిధ రూపాలలో చేశారు. పోరాటంలో చిన్న, చితుక, ముదుసలి అనే బేధం లేక చరిత్రలో నిలిచి పోయేలా, అమరావతే ఏకైక రాజధాని అని ఎలుగెత్తి చాటారు. వారి పోరాటం స్ఫూర్తిని గ్రహించలేక అప్పటి ప్రభుత్వం అణచి వేసింది. అణచి వేసే కొద్ది రైతులు పోరాటాలు ఉధృతం చేశారు. అలా పోరాటా లు చేస్తూనే ఉన్నారు. కాని వై. సీ. పి పార్టీ వాళ్ళు మాత్రం ఏ ఒక్కరు నోరు మెదప లేదు. ఇదంతా ఒక పథకం మాదిరి సాగింది. అలా అమరావతిలోని కట్టడాలు బోసి పోయాయి. కొన్ని మధ్యలోనే ఆగిపోయాయి. కొన్ని వస్తువులు చోరికి గురి అయ్యాయి.మొత్తం అమరావతే వై. సి. పి వాళ్ళు నాశనం చేశారు. ఇప్పుడు అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు పర్యటించడం తో రైతులు సంతోషించారు. వారికి అభినందనలు. మొత్తం ఆంధ్ర జాతి యావత్తు సంతోషించింది. అమరావతి నిర్మాణం పై ఒక తెలుగు ఛానల్ కూడ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ ప్రజలలో స్ఫూర్తిని నింపింది. అనేకులు అమరావతి జై కొట్టారు. ఇప్పుడు అమరావతికి ఊపిరి వచ్చింది. పనులు వేగ వంతం అయ్యాయి. అతి త్వరలో అమరావతి అందుబాటులోకి వస్తుంది.చరిత్రలో నిలుస్తుంది.ఇప్పటికైనా శాసన సభలోని పద కొండు స్థానాలు పొందిన పార్టీ అమరావతికి సహకారం అందిస్తే ప్రజలు హర్షిస్తారు. లేకపోతే ఆ పార్టీ మనుగడ కష్టం.

## ప్రజాతీర్పు స్ఫూర్తి ని పార్లమెంట్ ప్రతిబింబించాలి

కాపురం చేసే కళ కాళ్ళు కడుక్కున్నప్పుడే తెలుస్తుందంటారు. 18 వ లోక్ సభ కొలువు తీరిన వెంటనే అధికార, ప్రతి పక్షాలు తమ తమ రంగులు బయట పెట్టాయి. మాటలు పార్లమెంటు గోడలు దాటినా పనులు పాతవే అని నిరూపించాయి. ప్రొటెం స్పీకరు ఎంపిక మొదలు కొని తమ మధ్య ముందు ముందు విభేదాలు తప్ప ఏకాభిప్రాయం ఉండబోదని తెలియ జెప్పాయి. సభలో అత్యంత సీనియర్ ని ప్రో టెం స్పీకరుగా ఎంచుకొని గౌరవిస్తారు. అలా అయితే విపక్షానికి చెందిన సురేష్ ని నియమించాలి. కానీ అధికార పక్షం తమ పార్టీకి చెందిన సభ్యుణ్ని నియమించింది. అలా పరిమిత అధికారం, రెండు మూడు రోజుల తాత్కాలిక పదవీ కాలం ఉన్న గౌరవ స్థానం విషయంలోనే అధికార పక్షం సంకుచితంగా ఆలోచించింది. తర్వాత పాటించాల్సిన సంప్రదాయం పట్ల కూడా మౌనం దాల్చింది. అదేమిటంటే డిప్యూటీ స్పీకరు పదవి విపక్షాలకు ఇవ్వడం. అధికార పక్షం మౌనంలో నిరాకరణ అర్థమై, స్పీకరు పదవికి పోటీ నిలబెట్టింది విపక్షం. అది కూడా సంప్రదాయానికి విరుద్ధమే. ఎలాగూ గెలిచే బలం లేదు. పెద్ద మనసుతో స్పీకరు ఎన్నిక ను ఏకాభిప్రాయంతో జరగనిస్తే హుందాగా ఉండేది. అధికార పక్షపు వైఖరి కన్నా మెరుగైనదిగా భావించబడేది.ఇక స్పీకరు, తన మొదటి తీర్మానంలోనే తన ఉద్దేశ్యం తెలియబర్చారు... 47 ఏళ్ళ క్రితం కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ, దేశంలో పెట్టిన ఎమర్జెన్సీ ని వ్యతిరేకిస్తూ. ఎమర్జెన్సీని వ్యతిరేకించడం వందశాతం ఒప్పే కానీ ఇప్పుడా పని చెయ్యడం అంత ఎమర్జెన్సీ నా ? నిష్పక్షపాతంగా ఉండాల్సిన స్పీకరు కాంగ్రెస్ పార్టీని రక్షణలో పడేయడానికి అర్జెంటుగా పూనుకున్నట్లు ఉంది తప్పించి ఇదేమంత అత్యవసర కార్యక్రమం అనిపించలేదు. అధికార, ప్రతి పక్షాలు పార్లమెంటులో ఏకాభిప్రాయంతో మెలగనక్కర లేదు. అలా మెలగడం మంచిది కూడా కాదు. సంప్రదాయాల్ని, ఉన్న చట్టాల్ని, ఎదుటి పక్షాల్ని, వారి వాదనలో ఔచిత్యాన్ని గౌరవించాలి. అంతిమంగా ప్రజల పట్ల తమ బాధ్యతని గుర్తించాలి. ఈ సారి ప్రజా తీర్పు ఇరు పక్షాలకూ పాఠాలు నేర్పింది. అధికార పక్షమైనా, ప్రతి పక్షమైనా ఏక పక్ష ధోరణులు విడిచిపెట్టి ప్రజా పక్షం వహించాలని స్పష్టం చేసింది. ఆ స్ఫూర్తి ఇరు పక్షాలూ నిలపాలి. అర్థవంతమైన చర్చలకూ, ఆరోగ్యకరమైన సంప్రదాయాలకూ మరల పట్టంగట్టాలి.

**– డా. డి వి. జి. శంకర రావు, మాజీ ఎంపీ 944083691.**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కెసిఆర్ కు సీన్ రివర్స్



- ప్రభుత్వం మారడంతో గోడ దూకుతున్న ఎమ్మెల్యేలు
- ఒకప్పుడు ఇతర పార్టీల నుండి టిఆర్ఎస్ లోకి
- ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్ రావు
- తాజాగా హస్తం పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ ను చేరుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అభివృద్ధి పేరుతో కొందరు భవిష్యత్తు రాజకీయాల కోసం మరికొందరు
- కాంగ్రెస్ లో విలీనం దిశగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నేతలు పట్టించుకోని పార్టీ మారిన ఎమ్మెల్యేలు
- ఎమ్మెల్యేలతో విడతల వారిగా మాట్లాడుతున్న కెసిఆర్
- ఓపిక పట్టండి కొద్ది రోజుల్లోనే పరిస్థితులు మారుతాయని ధైర్యం చెబుతున్న కేసీఆర్

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

అధికారం కోల్పోవడంతో మాజీ సీఎం కేసీఆర్ కు సీన్ రివర్స్ అయింది. రాష్ట్రంలో తాజా రాజకీయాలు చూస్తుంటే మీ ఊరు మాకెంత దూరము మా ఊరు మీకు అంతే దూరం అన్న విధంగా రాజకీయాలు తయారయ్యాయి. కాంగ్రెస్ను ఖాళీ చేస్తాం... ఖతం చేస్తాం... ఇవన్నీ కాదు ఆ పార్టీని బొంద తీసి పాతరేస్తాం. ఇవన్నీ గతంలో అప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్ నోట్లో నుంచి ఊడిపడిన ఆణిముత్యాలు. సీన్ కట్ చేస్తే ఏమైంది.. కంప్లీట్గా రివర్సైనట్టుంది సిట్యూవేషన్. ఇప్పటికే టైర్లు పంక్చర్ అయి ఇంజన్ బోర్కు వచ్చిన కారు పార్టీ షెడ్డుకు చేరింది. కానీ ఉన్న అరకొర నేతలు కూడా ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. చూడటం కాదు.. బీఆర్ఎస్లో అత్యంత కీలకమైన నేత, మాజీ స్పీకర్ ఇప్పటికే కాంగ్రెస్లో చేరిపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ స్పీడ్ పెంచింది. మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తాజాగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్కెచ్ ఏంటీ ? ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ కాపాడుకుంటుందా ? కండువా మార్చడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారా ? కాంగ్రెస్ ముందు వారు పెట్టిన డిమాండ్లు వర్కవుట్ కావడం లేదా ? ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కారు కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమీకరణాలు ఎలా ఉండబోతున్నాయి? రాష్ట్ర రాజధాని నగరాన్ని ఆనుకుని ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజకీయాలు కాస్త డిఫరెంట్ గా ఉన్నాయి. బీఆర్ఎస్ నుంచి ఇక్కడ పది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. కాంగ్రెస్ కేవలం నాలుగు స్థానాలకే పరిమితమైంది. ఆపరేషన్ ఆకర్ష్ పై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిన నేపథ్యంలో జిల్లాలో కారు దిగి ఎవరైనా హస్తం గూటికి చేరుకుంటారా ? అన్నది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. ఉమ్మడి జిల్లా నుంచి స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ కు అవకాశం దక్కింది. రేవంత్ మంత్రి వర్గంలో జిల్లా ఎమ్మెల్యేలకు ఛాన్స్ దక్కలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి వచ్చే ఎమ్మెల్యేల కోసమే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి క్యాబినెట్ లో బెర్త్ దక్కలేదా ? అన్న చర్చ ప్రారంభమైంది.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గతంలో మంత్రులుగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి. మల్లారెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. మల్లారెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేయాలని ట్రై చేశారని సీఎం రేవంత్ తో వైరం కారణంగా అతన్ని హస్తం గూటికి రానివ్వడం లేదనే ప్రచారం సాగుతోంది. సబితారెడ్డి కుటుంబానికి రేవంత్ రెడ్డికి మధ్య కొంత గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లోక్ సభ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డితో పలుసార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ గూటికి రావడం ఖాయమని ప్రచారం జరిగింది. మంత్రి పదవిపై గ్యారంటీ ఇవ్వకపోవడంతో ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాకుండా ఆగిపోయినట్లు ఆయన వర్గీయులు గుసగుసలాడుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపుడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లలో ఎవరికి కాంగ్రెస్ పార్టీ వల వేయబోతుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. ఇంకోవైపు బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. జిల్లా ఎమ్మెల్యేలతో గులాబీ బాస్ టచ్ లో ఉన్నట్లు చెబుతున్నారు. హైదరాబాద్ శివారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ నేతలు పార్టీలకి రావాలని కోరితే.. మంత్రి వర్గంలో ఛాన్స్ కోసం పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో చేవెళ్ల, మల్కాజిగిరి రెండు పార్లమెంట్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్ పై సందిగ్ధంలో పడ్డారు. కాంగ్రెస్ ఆఫర్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సీఎం రేవంత్ ఏ విధంగా డీల్ చేస్తారనేది మాత్రం ఇంట్రస్టింగ్ గా మారింది. అయితే ఓ పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ చేసే వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి తూట్లు పొడుస్తున్నా వ్యవస్థలు కఠిన చర్యలు తీసుకోలేకపోవడంపై చర్చ జరుగుతోంది. ఈ అనైతిక వ్యవహారాలకు అడ్డుకట్ట పడాల్సిందే అంటున్నారు వారు.

కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చాయి. ప్రభుత్వ పాలసీలు ప్రజారంజకంగా ఉన్నాయి. అందుకే నేను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నానని చెప్పారు పోచారం. నిజానికి పోచారం ఇంటికి స్వయంగా వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. నేరుగా ఆయనతో మాట్లాడారు. పార్టీలోకి ఆహ్వానించారు. చేర్చుకున్నారు. ఇది నిజంగా బీఆర్ఎస్ పార్టీకి మాములు దెబ్బ కాదు.. కోలుకోలేని దెబ్బ అనే చెప్పాలి. అయితే కథ అప్పుడే అయిపోలేదు. ఈ సీన్ జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే మరో కీలక పరిణామం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో బీఆర్ఎస్ ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు. ఎందుకు అంటే? జానారెడ్డి పుట్టిన రోజు కావడంతో ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపానన్నారు. కాస్త వింతగా ఉంది కదా. అంటే బర్త్ విషెస్ చెప్పవద్దని కాదు కానీ.. రాజకీయాల్లో ఏది అనూహ్యంగా జరగదు కదా. లక్ష్మారెడ్డి కూడా త్వరలోనే కాంగ్రెస్లో చేరేందుకు రెడీ అయ్యారని అర్థమైపోతుంది.

శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి మాత్రమే కాదు. బీఆర్ఎస్కు చెందిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్లో చేరేందుకు రెడీ అవుతున్నారని ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్లో జరుగుతున్న చర్చ. ఇలా చేరేవారి సంఖ్య డజనుగా ఉన్నట్టు తెలుస్తుంది. సీఎం రేవంత్రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ లీడర్. ఆ ఎమ్మెల్యేలతో రెగ్యులర్గా టచ్లో ఉన్నట్టు తెలుస్తోంది. కబురు పంపిన వెంటనే వారంతా పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారట. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఒకరు ఇద్దరు ఎమ్మెల్యేల చేరికలు కాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీ విలీనం కోసం కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య కోసం కాంగ్రెస్ ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తుంది. అయితే కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమైన ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది గ్రేటర్కు చెందినవారే ఉన్నారు. వీరంతా పార్టీ మారితే వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతాయే ఆశతో ఉన్నట్టు కనిపిస్తుంది. అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ.. సీఎల్పీలో విలీనం కావాలంటే ఆ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేలలో 2/3 పార్టీ మారాలి. అప్పుడే పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. జులై రెండోవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించే ఛాన్స్ ఉంది. ఈ లోపే అన్నీ అనుకున్నట్టుగా జరిగితే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్ శాసనసభపక్షంలో విలీనం ప్రక్రియ పూర్తి చేసే అవకాశం కనిపిస్తుంది. మీకు గుర్తుందా అసెంబ్లీ ఎన్నికలు అయిపోగానే.. గులాబీ కండువా కప్పుకున్న చాలా మంది నేతలు చేసిన వ్యాఖ్యలు మీకు గుర్తున్నాయా ? మాట్లాడితే కాంగ్రెస్ సర్కార్ను కూల్చేస్తాం.. ఇదంతా మూన్నాళ్ల ముచ్చటే అంటూ మాట్లాడేవారు.. కానీ ఇప్పుడేమైంది.. కథ మారింది.. కూల్చడం అటుంచి.. సొంత పార్టీ నుంచి వలస వెళుతున్న నేతలను కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నారు కేసీఆర్. మరి ఆ టైమ్లో సీఎం రేవంత్ రెడ్డి ఓ మాట చెప్పారు.. అదేంటో మీరే వినండి.

మా ప్రభుత్వాన్ని కూలగొడతామంటే ఊరుకుంటామా ? కుక్కకాటుకు చెప్పుదెబ్బ తప్పదంటూ సీఎం రేవంత్ రెడ్డి అప్పుడే చెప్పారు.. ఇప్పుడు చేసి చూపిస్తున్నారు. ఓవరాల్గా చూస్తే.. కార్యకర్తలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ఇందులో ఓడినవారు.. గెలిచినవారు.. అంతా కారు దిగేందుకు సిద్ధంగా ఉన్నవారే. అందుకే తొందర్లోనే బీఆర్ఎస్ దుకాణం కంప్లీట్గా బంద్ అయ్యే అవకాశం కనిపిస్తుంది.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని రాజకీయ పార్టీలు పదే పదే చెబుతున్నాయి. దీంతో ఎమ్మెల్యేలుగా గెలుపొందినవారిలో చాలామంది కారు దిగిపోయారు. తమకున్న పరిచయాలతో కాంగ్రెస్, బీజేపీ వైపు వెళ్లిపోతున్నారు. మరికొందరు తమ పార్టీ టీడీపీలోకి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. అధికారం లేకుంటా ఐదేళ్లపాటు కేడర్ని కాపాడుకోవడం కష్టమని అంటున్నారు. ఈ క్రమంలో ఎవరి నచ్చని పార్టీకి వాళ్లు వెళ్లిపోతున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కీలక నేతలు వారిలో మంతనాలు సాగిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని చెబుతూ వాళ్లని కన్విన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయినా సరే చాలా మంది కారు దిగిపోతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ఆ పార్టీ సిద్ధమవుతున్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. ఈ విషయమై న్యాయ నిపుణులతోనూ ఆ పార్టీ చర్చించింది.

గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని గులాబీ పార్టీ చెబుతోంది. తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తాజాగా ఈ జాబితాలోకి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూడా వచ్చి చేరారు. ఆయన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా అక్కడే ఉండటం గమనార్హం. ఇదిలా ఉంటే అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంది. వీరిలో ఇటీవలే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు. కాగా గతంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పార్లమెంట్ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ పై సికింద్రాబాద్ ఎంపీగా కూడా పోటీ చేశారు. ఇదిలా ఉంటే అధికార పార్టీ కాంగ్రెస్ లోకి చేరేందుకు ఈ పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆసక్తి చూపిస్తున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ నేతలు పలుమార్లు ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే చేరికలు కూడా కనిపిస్తున్నాయి. మరోవైపు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఉన్నప్పటికీ, ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి ఫిరాయించడం అనేది భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించింది. ఇందులో భాగంగానే తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీకి బలం లేదు. దీంతో ఆపరేషన్ ఆకర్ష్ కింద ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై గాలం వేసి వారిని కాంగ్రెస్ గూటిలోకి చేర్చుకోవాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వ్యూహాలు రూపొందించినట్లు చెబుతున్నారు. సీఎం ప్రతినిధిగా సలహాదారు అయిన వేం నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. మరోవైపు ఢిల్లీ కేంద్రంగా మూడు రోజుల నుండి అధిష్టానంతో చర్చలు జరుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి తీసుకుంటామని మాటలే చెబుతున్నారు ఢిల్లీ కేంద్రంగా విలేకరుల చిట్ చాట్ లో స్పష్టం చేయడంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు ఎటువైపు నుండి ఎటువైపు మారుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

# మిథ్యగా మారిన పార్టీ పిరాయింపుల నిరోధక చట్టం



- స్పీకర్ నిర్ణయానికి నిర్ణీత వ్యవధి విధించాలి
- 1985 లో వచ్చిన చట్టానికి 1991లోనే తూట్లు పొడిచిన కాంగ్రెస్
- పివి ప్రభుత్వాన్ని కాపాడేందుకు జంపింగ్లకు చోటు
- టిడిపి సభ్యుల గైరు హాజరయ్యేలా చేసి గట్టెక్కిన కాంగ్రెస్
- తెలుగు రాష్ట్రాలలో నూ విపక్ష సభ్యులను కలిపేసుకుంటున్న అధికార పార్టీలు

**కైలసాని శివప్రసాద్**
**9440203999**

**(నిన్నటి తరువాయి)**

తెలంగాణా రాష్ట్రంలో అప్పట్లో అధికారంలోకి వచ్చిన వెంటనే టి.ఆర్.యస్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెంది ఇద్దరు శాసనసభ్యులు పిరాయించారు.ఆఇద్దరిలో ఒకరు కెసిఆర్ ప్రభుత్వంలో అసహజ పద్దతులలో మంత్రి పదవి చేపట్టడం పలు విమర్శలకు తావిచ్చింది. 2016 లో తెలుగుదేశం పార్టీకి చెందిన మొత్తం పదిహేను మంది శాసనసభ్యులు టి.ఆర్.యస్ పార్టీలో చేరిపోయారు.దాంతో టి.ఆర్.యస్ పార్టీలో టిడిపిలో విలీనం అయినట్లయింది. అదేసమయంలో కాంగ్రెస్స్ పార్టీకి చెందిన పన్నెండు మంది శాసనసభ్యులు టి.ఆర్.యస్ పార్టీలోకి జంప్ చేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలోకి వై.యస్.ఆర్.కాంగ్రెస్స్ పార్టీకి చెందిన 23 మంది శాసనసభ్యులు పిరాయించారు. వారిలో ఇద్దరు చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో స్థానం సంపాదించి పిరాయింపులను మరో స్థాయికి చేర్చారు.2018 లో రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన టి.ఆర్.యస్ పార్టీలోకి కాంగ్రెస్స్ పార్టీకి చెందిన పదహారు మంది శాసనసభ్యులు పిరాయించారు. అప్పట్లో కాంగ్రెస్స్ పార్టీకి శాసనసభలో 19 మంది సభ్యులు మాత్రమే ఉండేవారు. దాంతో తెలంగాణా రాష్ట్ర శాసనసభలో అధికార టి.ఆర్.యస్ పార్టీలో కాంగ్రెస్స్ పార్టీ విలీనం అయినట్లయింది.2019 లో రాజ్యసభలో తెలుదేశం పార్టీకి ఆరు మంది సభ్యుల బలం ఉండేది.వారిలో నలుగురు సభ్యులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. దాంతో రాజ్యసభ యందు బీజేపీలో టిడిపి విలీనం అయింది. 2019 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వై.యస్.ఆర్ కాంగ్రెస్స్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు శాసనసభ్యులు అధికారికంగా చేరకుండానే అధికార పార్టీ మీటింగులకు హాజరవుతూ, పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేవారు. 2023 లో తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్స్ పార్టీలోకి కొద్ది రోజుల వ్యవదిలోనే టి.ఆర్.యస్ పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు వలస వెళ్లారు. వీరిలో ఒక శాసనసభ్యుడు తన శాసనసభా స్థానానికి రాజీనామా చేయకుండానే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వలస వెళ్ళిన కాంగ్రెస్స్ పార్టీనుంచి పోటీ చేశారు. ఈ పరిణామం పిరాయింపులలో వింత పోకడలకు దారితీసింది.ఈ విధంగా అప్రజాస్వామిక పద్దతులలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకుని అనర్హత వేటు వేయమని సంబందిత శాసనసభా స్పీకర్ కు పిరాయింపుదారుల మాతృ పార్టీలు పిర్యాదు చేస్తున్నాయి. అయినా సకాలంలో పార్టీ పిరాయించిన ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకున్న దాఖలాలు రెండు తెలుగురాష్ట్రాలతో పాటూ దేశవ్యాప్తంగా ఎక్కడా లేవు. తనకున్న విచాక్షణాధికారాలతో ఆ పిర్యాదులను స్పీకర్ బుట్టదాఖలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో మాత్రమే పార్టీలు మారిన ప్రజాప్రతినిధుల సమయం ముగుస్తున్న చివరి రోజులలో తూ తూ మంత్రంగా కొందరిపై అనర్హత వేటు వేసి స్పీకర్ మమా అనిపిస్తున్నారు. స్పీకర్ తీసుకుంటున్న ఇటువంటి ప్రజాస్వామ్యాన్ని చులకన చేసే నిర్ణయాయాలపై న్యాయస్థానాలు కూడా జోక్యం చేసుకోలేక చేతులెత్తేస్తున్నాయి. ప్రజాతీర్పులను, ప్రజాస్వామ్య విలువలను మంటగలపుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటూ దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీ పిరాయింపుల నిరోధానికి స్పీకర్ కు ఉన్న విచాక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. పార్టీ పిరాయింపుల నిరోధక చట్టంలో పిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్ కు ,రాజ్యసభలో సభ చైర్మెన్ కు ఇవ్వబడ్డాయి.ఈ నిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరం లేదు.స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడం మరియు విచారణకు నిర్ణీత వ్యవధి చట్టంలో కల్పించక పోవడమే ప్రస్తుతం పార్టీ పిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది. కనుక పార్టీ పిరాయించిన ప్రజాప్రతినిధులపై వచ్చిన పిర్యాదులను విచారించి ఆ పిర్యాదులపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునే విధంగా నిర్ణీత వ్యవధిని కల్పిస్తూ యుద్ధప్రాతిపధికన చట్టంలో పొందుపరచి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన భాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది.

# కాంగ్రెస్‌తో కలుస్తారా? కలిపేస్తారా?



- 40 శాతం ఓట్లు సాధించినప్పటికీ, సీట్లు రాలేదు
- ఓటమి తర్వాత పొత్తుల కోణంలో జగన్ కొత్త ఆలోచనలు
- కాంగ్రెస్ తో పొత్తు కోసమే బెంగళూరు పర్యటన?
- పార్టీ విలీనం చేయనున్నారంటూ సామాజిక మాధ్యమాలలో పుకార్లు

**బి. వెంకటరమణ**
**94407 40015**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘోర ఓటమిపాలై 11సీట్లకే పరిమితమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుండి హుటాహుటిన బెంగళూరుకు ఎందుకు వెళ్ళారు అన్నది ఏపీలో చర్చిస్తున్నారు. టిడిపి కూటమి విజయం సాధించడంతో చంద్రబాబు మోడీల కూటమి తనను టార్గెట్ చేస్తుందని భావిస్తున్న వైయస్ జగన్ ఆసక్తికర రాజకీయానికి తెరలేపారని ప్రస్తుతం ఏపీలో చర్చ జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత ఎన్నికల్లో ఒంటరిపోరు పని చేయదని, పొత్తులతోనే ఎన్నికల్లోకి దిగాలని వైయస్ఆర్?సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీని పొత్తుకు ప్రధానంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను కలవడానికి బెంగళూరు వెళ్తున్నట్లు సమాచారం. అయితే వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేయనున్నట్లు విపక్ష నేతలు ఆరోపణలు చేస్తుండడం గమనార్హం.ఈ క్రమంలో ప్రస్తుతం గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు, 4 ఎంపీలు కూడా జగన్ మోహన్ రెడ్డితో ఉంటారో లేదో తెలియని పరిస్థితి ఉందని బిజెపి శాసనసభ్యుడు నల్లమిలి వ్యాఖ్యానించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. చివరికి రాజ్యసభ సభ్యులు కూడా తనతో ప్రయాణం చేస్తారో లేదో తెలియదని అందుకే దిక్కుతోచని స్థితిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించారని ఆరోపణలు వాస్తవంగా ఉన్నట్టు వైసిపి వర్గాలలో చర్చ నడుస్తోంది. ఎన్నికల్లో ఘోర ఓటమి తరువాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోయారని, అందుకే కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తన సోదరి వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు పంపిస్తేనే వైఎస్సార్సీపీని విలీనం చేస్తానని జగన్ అన్నట్లు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. అయితే డీకే శివకుమార్ కాంగ్రెస్ హై కమాండ్ తో మాట్లాడిన తర్వాత నిర్ణయం చెబుతామని చెప్పినట్టు ప్రచారం జరుగుతుంది.పొత్తుకు కారణం విపక్ష తెలుగుదేశం పార్టీ, జనసేనలు చేతులు కలపడమే కాకుండా భారతీయ జనతా పార్టీని తమ కూటమిలోకి తీసుకున్నాయి. ఈ కలయికే జగన్ పార్టీకి చాలా దెబ్బ పడింది. 40 శాతం ఓట్లు సాధించినప్పటికీ, అవి సీట్లుగా మారలేదు. స్వల్ప ఓట్ల తేడాతో టీడీపీ కూటమి క్లీన్ స్వీప్ చేసింది. వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. ఓట్ల ఐక్యత వల్ల జరిగే లాభనష్టాలను చూసిన జగన్.. రాబోయే ఎన్నికల్లో పొత్తుల కోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు చెప్తున్నారు. బెంగళూరు పర్యటన దాదాపు పదేళ్ల తర్వాత బెంగళూరుకు జగన్ వెళ్లడం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది. "అసలు ఆట ఇప్పుడు మొదలైంది.. ఎవరూ ఊహించని పరిణామాలు చూస్తారు" అంటూ వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలతో రాజీ కుదుర్చేవడానికే బెంగళూరుకి జగన్ వెళ్లినట్లు ఆ పార్టీ నేతలే గుసగుసలాడుతున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో చర్చలు చేసి, కాంగ్రెస్ తో దోస్తీ చేసే ప్రయత్నాల్లో జగన్ ఉన్నారట. జగన్ హడావుడిగా బెంగళూరు వెళ్లడం వెనక కారణం ఇదే అని ప్రజలు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వకపోవడంతో వైఎస్ జగన్ పరిస్థితి దారుణంగా తయారైందని అందుకే ఆయన కాంగ్రెస్ లో వైసీపీ విలీనం చేసే ఆలోచనలో ఉన్నారని పార్టీ వర్గాలలోనూ చర్చ ఆరంభమైంది. నిజానికి జగన్ ఇప్పటికే డీకే శివకుమార్ తో చర్చలు జరిపారని, తొందరలోనే వైసీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారని బీజేపీ ఎమ్మెల్సీ నల్లిమల్లి రామకృష్ణారెడ్డి నోటనే కాదు మరికొంత విపక్ష పార్టీల నేతల కూడా నుంచి కూడా ఇదే మాటలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో వైసీపీని విలీనం చేయడమనేది ఊహాజనితమే కానీ, రాజకీయాల్లో ఏమైనా జరుగొచ్చని చాలా ఉదహారణలు ఉన్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం.

# భారత క్రికెట్ చరిత్రనే, రూపురేఖలనే మార్చివేసిన 1983 వరల్డ్ కప్ ఫైనల్స్ విజయం

ఇంగ్లాండ్ లో లార్డ్స్ వేదికగా 1983, జూన్ 25 న జరిగిన 1983 వరల్డ్ కప్ ఫైనల్స్ లో ఎవ్వరూ కూడా కలలో ఊహించని విధంగా ఒక గొప్ప అద్భుతం,ఓ అసాధారణ ఘట్టం ఆవిష్కృతమైంది,చరిత్ర లోనే ఒక చారిత్రాత్మిక ఘట్టంగా ఆ మ్యాచ్ నిలిచిపోయింది అనే మాట సత్యదూరం కాదు.ఎందుకంటే ఆ గొప్ప,వెలకట్టలేని, అత్యంత సంతోదాయకమైన మధుర క్షణాలు ముగిసిపోయి నేటికీ 41 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్క భారత క్రికెట్ అభిమాని ఆ తీపి అనుభూతులను ఒక్కసారి మననం చేసుకునే శుభ తరుణం ఇదే. అదేమంటే కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు అండర్ డాగ్స్ గా బరిలోకి దిగి 1983 వరల్డ్ కప్ ఫైనల్స్ లో అగ్రశేణి జట్టు అయిన భీకరమైన వెస్టిండీస్ జట్టును 43 పరుగుల తేడాతో మట్టి కరిపించి మరీ 1983 వరల్డ్ కప్ ను తొలిసారి తమ ఖాతాలో వేసుకొన్న తీరు నభూతో న భవిష్యత్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ 1983 వరల్డ్ కప్ ఫైనల్స్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన మన భారత క్రికెట్ జట్టు 54.5 ఓవర్ లలో 183 పరుగులు సాధిస్తే, ఆ తరువాత 183 పరుగుల అత్యంత సులభమైన లక్ష్య సాధన కోసం బ్యాటింగ్ ఆరంభించిన వెస్టిండీస్ జట్టు మన భారత బౌలర్ల దాటికి కేవలం 52 ఓవర్లలో కేవలం 140 పరుగులకే ఆలౌట్ అయ్యి 1983 వరల్డ్ కప్ ను పువ్వుల్లో పెట్టి మరీ అప్పనంగా మన భారత క్రికెట్ జట్టుకు వారు అందించారు.అంతేగాకుండా ఈ అత్యంత ప్రతిష్టాత్మక మ్యాచ్ లో అందరి కంటే అత్యధికంగా ఓపెనర్ క్రిస్ శ్రీకాంత్ 57 బంతుల్లో 38 పరుగులు ( 7 ఫోర్లు,1 సిక్స్ తో ) సాధించడం, మిడిల్ ఆర్డర్ లో సందీప్ పాటిల్ 27 విలువైన పరుగులను( 1 సిక్స్ తో ) కేవలం 29 బంతుల్లో సాధించడం, ఇక బౌలింగ్ విషయానికి వస్తే మదన్ లాల్, మొహిందర్ అమర్ నాథ్ చెరో మూడు వికెట్లు సాధించి వెస్టిండీస్ జట్టు నడ్డి విరచడం వెరసి కపిల్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టుకు ఈ ఆఖండ విజయం సంప్రాప్తించింది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అదేవిధంగా ఈ ఫైనల్ మ్యాచ్ లో మరో ప్రత్యేకత ఏమంటే ఓకానొక దశలో మంచి వూపు తో బ్యాటింగ్ చేస్తున్న సర్ వివ్ రిచర్డ్స్ గాల్లో కొట్టిన ఒక షాట్ ను వెనక్కు వెళుతూ కెప్టెన్ కపిల్ దేవ్ పట్టిన ఒక అద్భుతమైన క్యాచ్ ఆ మ్యాచ్ కే హైలైట్ గా నిలువడమే కాదు, భారత క్రికెట్ జట్టు విజయానికి ఒక టర్నింగ్ పాయింట్ లా నిలిచినది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఏదిఎమైన కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు తొలిసారి సాధించిన ఈ 1983 వరల్డ్ కప్ విజయం ఎప్పటికి ప్రత్యేకమే. ఎందుకంటే ఆ అనితర సాధ్యమైన గొప్ప విజయం ఇచ్చిన స్ఫూర్తి తోనే అనతికాలంలోనే భారత క్రికెట్ జట్టు లోకి అనేక మంది ప్రతిభావంతమైన, నాణ్యమైన క్రికెట్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా భారత క్రికెట్ జట్టు లోకి పుట్టుకు రావడం, దూసుకురావడం ఆరంభించిన తదనంతర కాలంలోనే ప్రపంచ క్రికెట్ లో భారత క్రికెట్ జట్టు కూడా ఒక అగ్రశేణి జట్టుగా ఎదగడం లో వారంతా తమ వంతు పాత్రను చాలా అమోఘంగా పోషించారు అనే మాట అక్షర సత్యం.అందులో భాగం గానే మహేంద్రసింగ్ ధోని సారథ్యంలో టీం ఇండియా మరో రెండు వరల్డ్ కప్ లను తమ ఖాతా లో వేసుకుంది. ఏమైనా అశేష భారత క్రికెట్ అభిమానుల దృష్టిలో మాత్రం ఈ 1983 వరల్డ్ కప్ ఫైనల్స్ లో భారత క్రికెట్ జట్టు సాధించిన ఆ చిరస్మరణీయ విజయం వారి మదిలో ఎప్పటికి చిరస్థాయిగా నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.జయ జయహో 1983 వరల్డ్ కప్ టీం మెంబర్స్! హ్యాట్సాఫ్ టూ కపిల్ సేన!

**– బుగ్గన మధుసూదనరెడ్డి,9000369660**

# బిజినెస్

## ఎస్ యు వి మార్కెట్లో దూసుకెళుతున్న టాటా మోటార్స్

ముంబై : టాటా మోటార్స్, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారులలో ఒకటి, పంచ్ – నెక్సాన్ అనే రెండు ఉత్పత్తులు దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్యువిలుగా దూసుకెళుతుండటంతోఆర్థిక ఏడాది 24ని అత్యధికంగా ముగించింది, ఈ విభాగంలో విపరీతమైన పోటీ ఉన్నప్పటికీ, టాటా నెక్సాన్ ముందంజలో ఉంటూ ఈ మార్కెట్లో మూడు సంవత్సరాలుగా ఆధిపత్యం చెలాయించింది, దానిని అనుసరిస్తూ పంచ్ రెండవ స్థానంలో నిలిచింది. టాటా నెక్సాన్ ఇటీవలే తన 7వ సంవత్సరంలో 7 లక్షల విక్రయాల మైలురాయిని సాధించింది, ఇది భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఎస్యువిగా నిలిచింది.కాంపాక్ట్ విభాగం సంవత్సరాలుగా విశేషమైన వృద్ధిని కనబరిచింది, ఈ రంగంలో అత్యంత పోటీతత్వ విభాగంలో ఒకటిగా టాటా మోటార్స్ అగ్రస్థానంలో కొనసాగుతుంది. నెక్సాన్ మరియు పంచ్ కోసం వివిధ ఆవిష్కరణల్లో కంపెనీ యొక్క నిరంతర పెట్టుబడి ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది.




సూచీల రికార్డుల పరుగు..

## సెన్సెక్స్ @ 78000.. నిఫ్టీ @ 24000



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ర్యాలీ కొనసాగుతోంది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు తర్వాత పుంజుకొని సరికొత్త రికార్డులను తిరగరాశాయి. వరుసగా కొత్త జీవనకాల గరిష్ఠాలను నెలకొల్పుతూ వస్తున్న సూచీలు.. మరో కీలక మైలురాయిని అధిగమించాయి. సెన్సెక్స్ 79 వేలు, నిఫ్టీ 24 వేల పాయింట్ల మార్కును దాటాయి. సరికొత్త రికార్డుల ఎగువనే ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, ఐటీ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతు దీనికి కారణం. బీఎస్ఈ సెన్సెక్స్ సూచీ ఉదయం 78,758.67 వద్ద ప్రారంభమైంది. ఆరంభంలో నష్టాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత పుంజుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 79396.03 దగ్గర జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ సైతం 24 వేల మైలురాయిని దాటి 24,087.45 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. సెన్సెక్స్ జూన్ 25న 78 వేల మైలురాయిని అందుకోగా.. నిఫ్టీ 23 సెషన్లలోనే 23 వేల స్థాయి నుంచి 24 వేల స్థాయికి చేరుకుంది.సెన్సెక్స్ చివరికి 568.93 పాయింట్ల లాభంతో 79,243.18 వద్ద ముగిసింది. నిఫ్టీ 175.70 పాయింట్ల లాభంతో 24,044.50 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎల్అండ్టీ, సన్ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, మారుతీ సుజుకీ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.57 డాలర్లు, బంగారం ఔన్సు 2323 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 83.45గా ఉంది. భారత సిమెంట్ తయారీ పరిశ్రమలో మరో కీలక ఒప్పందం ఖరారైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఇండియా సిమెంట్స్ లిమిటెడ్లో 23 శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో అల్ట్రాటెక్ సిమెంట్ షేరు విలువ గురువారం రూ.606.75 (5.45 శాతం) లాభపడి రూ.11,749 వద్ద ముగిసింది. ఇండియా సిమెంట్స్ షేరు సైతం రూ.29.13 (11.09 శాతం) లాభంతో రూ.291.75 వద్ద ముగిసింది.

## వివో నుండి వివో టీ3 లైట్ లాంచ్




వినూత్న గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో తన సిరీస్ టి లైనప్ కు తాజా అదనంగా వివో టి 3 లైట్ 5జి ని ప్రవేశపెట్టింది. టర్బో పనితీరును కోరుకునే టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఈ సరికొత్త వివో టి3 లైట్ 5జి దాని తరగతిలో సాటిలేని వేగం మరియు సామర్థ్యాన్ని అందిస్తుంది. వివో టీ3 లైట్ 5జీ స్మార్ట్ ఫోన్ 4జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.10,499 కాగా, 6జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.11,499. వినియోగదారులు జూలై 4, 2024 నుండి ఫ్లిప్ కార్ట్, వివో ఇండియా ఇ-స్టోర్ మరియు అన్ని భాగస్వామ్య రిటైల్ స్టోర్లలో ఈ స్మార్ట్ ఫోన్ ను కొనుగోలు చేయవచ్చు.

జూలై 4 నుండి ప్లాస్టిక్ రీసైక్లింగ్ పై

## అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీ : ఆల్ ఇండియా ప్లాస్టిక్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మరియు కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ అసోసియేషన్ చే నిర్వహించబడనున్న గ్లోబల్ కాన్క్లేవ్ ఆన్ ప్లాస్టిక్స్ రీసైక్లింగ్ మరియు సస్టైనబిలిటీ (జిసిపిఆర్ఎస్ ) సదస్సు జూలై 4 నుండి 7, 2024 వరకు జరగనుంది. 2033 నాటికి 6.9 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్న ప్లాస్టిక్ వినియోగం మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమకు సంబంధించిన క్లిష్టమైన సమస్యలను ఢిల్లీలోని ప్రగతి మైదాన్లోని భారత్ మండపంలో జరుగనున్న ఈ కాన్క్లేవ్ పరిష్కరించనుంది.ఏఐపిఎంఎ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ అరవింద్ మెహతా, జిసిపిఆర్ఎస్ 2024 చైర్మన్హి తేన్ భేడా మరియు ఏఊపిఎంఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ ఆర్ . షా లు మెరుగైన సేకరణ, వేరు చేయడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం మరియు రీసైక్లింగ్ పద్ధతులుపై దృష్టి సారించిన ఈవెంట్ యొక్క లక్ష్యం ను నొక్కి చెప్పారు. "ఈ కాన్క్లేవ్ రీసైక్లబిలిటీ కోసం మెకానికల్, కెమికల్ మరియు డిజైన్ ఆవిష్కరణలను అన్వేషిస్తుంది, వాల్యూ చైన్ అంతటా వనరుల సామర్థ్యాన్ని మరియు సహకారాన్ని ప్రోత్సహిస్తుంది" అని వారు చెప్పారు."ఈ ఈవెంట్ పరిశ్రమల నాయకులు, స్టార్ట్-అప్ల మరియు పర్యావరణ నిపుణులు తమ తాజా పురోగతులను ప్రదర్శించడానికి మరియు ప్లాస్టిక్ పరిశ్రమలో సుస్థిరతను సాధించడంపై పరిజానం పంచుకోవడానికి వేదికగా ఉపయోగపడుతుంది. వ్యాపారాలు నెట్వర్క్ చేయడానికి, సహకారాన్ని ఏర్పరచుకోవడానికి మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ ధోరణుల గురించి పరిజ్ఞానం పొందేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది" అని అరవింద్ మెహతా అన్నారు.

జూలై 10న శాంసంగ్ గెలాక్సీ కొత్త

## ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ




గురుగ్రామ్ : జూలై 10న జరిగే గ్లోబల్ ఆవిష్కరణ కార్యక్రమంలో తదుపరి తరం గెలాక్సీ జెడ్ స్మార్ట్ఫోన్లు మరియు ఎకోసిస్టమ్ పరికరాలను విడుదల చేయనున్నట్లు శాంసంగ్ ఈరోజు ప్రకటించింది. గెలాక్సీ అన్ ప్యాకెడ్ కార్యక్రమం పారిస్లో నిర్వహించబడనుంది – ఇక్కడ ఐకానిక్ సాంస్కృతిక బంధం మరియు ట్రెండ్ ఎపిక్ సెంటర్ మా తాజా అత్యాధునిక ఆవిష్కరణల విడుదలకు సరైన నేపథ్యంగా మారుతుందని శాంసంగ్ ఒక ప్రకటనలో తెలిపింది."గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి ఆవిష్కరణ జరుగనుంది. గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని కనుగొనడానికి సిద్ధం అవండి, ఇప్పుడు తాజా గెలాక్సీ జెడ్ సిరీస్ మరియు మొత్తం గెలాక్సీ పర్యావరణ వ్యవస్థలోకి ఇది చొప్పించబడింది. మేము మొబైల్ ఏఐ యొక్క నూతన దశలోకి ప్రవేశించినప్పుడు అవకాశాల ప్రపంచానికి సిద్ధంగా ఉండండి, "అని కంపెనీ జోడించింది.అంతర్జాతీయ ఆవిష్కరణ కోసం శాంసంగ్ యొక్క ఆహ్వానానికి ముందు, దాని ముఖ్య కార్యనిర్వాహకుల్లో ఒకరు మాట్లాడుతూ, శాంసంగ్ పూర్తిగా కొత్త మరియు ప్రత్యేకమైన ఏఐ అనుభవాన్ని అందించడానికి రాబోయే ఫోల్డబుల్ పరికరాల కోసం గెలాక్సీ ఏఐ అనుభవాన్ని ఆప్టిమైజ్ చేస్తుందని చెప్పారు. మా ఫోల్డబుల్స్ శాంసంగ్ గెలాక్సీ లో అత్యంత వైవిధ్యమైన మరియు సౌకర్యవంతమైన ఫారమ్ ఫ్యాక్టర్ మరియు గెలాక్సీ ఏఐతో కలిపినప్పుడు, ఈ రెండు పరిపూరకరమైన సాంకేతికతలు కలిసి పూర్తి సరి కొత్త అవకాశాలను తెరుస్తాయి" అని ఈవిపి మరియు మొబైల్ ఆర్ డి హెడ్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వోన్-జూన్ చోయ్ చెప్పారు.

## 'టెక్నాలజీ నయా, భరోసా వహీ!' బజాజ్ ఆటో కొత్త డీలర్

హైదరాబాద్ : ప్రపంచంలోనే అత్యంత విలువైన ద్విచక్రవాహన మరియు మూడు చక్రాల వాహన కంపెనీ బజాజ్ ఆటో లిమిటెడ్, తమ నూతన కార్గో మరియు ప్యాసింజర్ త్రీ వీలర్ ఆటోల కోసం ఈరోజు హైదరాబాద్లో తమ సరికొత్త డీలర్ షిప్ ను ఉప్పల్ భాగాయత్ వద్ద శ్రీ వినాయక బజాజ్ పేరిట ప్రారంభించింది. ఈ డీలర్ షిప్ ను అన్షుల్ చోప్రా ( విపి సేల్స్ , ఐబియు) ప్రారంభించగా , వర్క్ షాప్ ను అనుపమ్ శ్రీవాస్తవ (విపి – సర్వీస్ , ఐబియు) ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శ్రీ వినాయక ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైర్మన్ కె వి బాబుల్ రెడ్డి సహ పలువురు ముఖ్య అతిధులు పాల్గొన్నారు.




ఈ డీలర్ షిప్ వద్ద బజాజ్ ఆటోల సమగ్ర శ్రేణి అందుబాటులో ఉంటుంది. ఈ నూతన డీలర్ షిప్ ప్రారంభం పురస్కరించుకుని ప్రయాణీకుల ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ బజాజ్ ఆర్ఈ ఈ టెక్ 9.0ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అన్షుల్ చొప్రా మరియు అనుపమ్ వాస్తవ మాట్లాడుతూ "కొత్త బజాజ్ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ సహ ప్యాసింజర్, కార్గో ఫార్మాట్లలో ఇక్కడ త్రీ వీలర్ వాహనాలను అందించనున్నారు. వినియోగదారులకు మా సేవలను విస్తరించేందుకు తెలంగాణ వ్యాప్తంగా మా డిస్ట్రిబ్యూషన్ సేవలను విస్తరించనున్నాము " అని అన్నారు.శ్రీ వినాయక ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కె వి బాబుల్ రెడ్డి మాట్లాడుతూ బజాజ్ ఆటో డీలర్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు, మెరుగైన అమ్మకాలు మరియు అమ్మకం తరువాత సేవలను అందించనున్నాం" అని అన్నారు.

## ఒప్పో నుంచి కొత్త ఏఐ రెనో 12 సిరీస్ విడుదల




ఒప్పో ఇండియా 'యువర్ ఎవ్రీడే ఊఐ కంపానియన్', రెనో 12 5జి మరియు రెనో 12 ప్రో 5జి లను విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. రెండు పరికరాలు కృత్రిమ-మేధ-ఆధారిత ఫీచర్లతో కూడిన కెమెరాలను ప్యాక్ చేస్తాయిఏఐ బెస్ట్ ఫేస్, ఏఐఎరేజర్ 2.0, ఏఐస్టూడియో మరియుఏఐ క్లియర్ ఫేస్ఇవి ప్రో-గ్రేడ్ ఫలితాల కోసం ఫోటో ఎడిటింగ్ అవసరాన్ని తొలగిస్తాయి. రెనో 12 సిరీస్, దాని స్మార్ట్ఫోన్ లైనప్లో ఏఐని అందుబాటులో ఉంచడంలో ఒప్పో నిబద్ధతను నొక్కి చెబుతుంది, ఉత్పాదకత పనులను క్రమబద్ధీకరించడానికి ఏఐ సారాంశం, ఏఐ రికార్డ్ సారాంశం, ఏఐ క్లియర్ వాయిస్, ఏఐ రైటర్ మరియు ఏఐ స్పీకర్లను స్మార్ట్ఫోన్ల కార్యాచరణల్లోకి చేర్చింది. ప్రొఫెషనల్ ఇమెయిల్లను వ్రాయడం నుండి మీటింగ్ నిమిషాలను సంగ్రహించడం వరకు, రోజువారీ వినియోగ కేసులను మెరుగుపరచడానికి స్మార్ట్ఫోన్ సహాయం చేస్తుంది. క్లిష్టమైన సమాచారాన్ని మళ్లీ కోల్పోవద్దు. ఏఐ సారాంశం సంక్షిప్త సారాంశాలు మరియు నివేదికలు మరియు ఆన్లైన్ కథనాల వంటి సుదీర్ఘమైన కంటెంట్ యొక్క ముఖ్యాంశాలను అందించడం ద్వారా సమాచారాన్ని వేగంగా గ్రహించేలా చేస్తుంది. అదనంగా, ఇది కీలకమైన తేదీలు మరియు ముఖ్యమైన నిబంధనలను గుర్తించగలదు, మీరు సమాచారం మరియు తాజాగా ఉండేలా నిర్ధారిస్తుంది.

## రూ. 1.99 లక్షలతో జావా యెజ్డీ నుంచి కొత్త జావా 350 రేంజ్

పనితీరు-క్లాసిక్ ఔత్సాహికుల కోసం ఒక ఉత్తేజకరమైన అభివృద్ధిలో, జావా యెజ్డీ మోటార్సైకిల్స్ జావా 350 శ్రేణి విస్తరణను ప్రకటించినందుకు థ్రిల్గా ఉంది. రూ. 1.99 లక్షలతో ప్రారంభించి, పునరుద్ధరించబడిన లైనప్లో ఇప్పుడు అల్లాయ్ వేరియంట్లు ఉన్నాయి, ప్రతి రైడర్ అభిరుచి మరియు ప్రాధాన్యత కోసం ప్రత్యేకమైన వాటిని అందిస్తోంది.



జావా యజ్డీ మోటార్సైకిల్స్ ఫీడ్బ్యాక్-ఆధారిత ఉత్పత్తి మెరుగుదలల ద్వారా కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. విభిన్న కస్టమర్ ప్రాధాన్యతలను తీర్చాలనే ఉద్దేశ్యంతో, జావా 350 శ్రేణి ఇప్పుడు ట్యూబ్లెస్ అల్లాయ్ వీల్ మరియు స్పోక్ వీల్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. క్లాసిక్, టైమ్లెస్ సౌందర్యం మరియు మన్నికను కోరుకునే కస్టమర్లు స్పోక్ వీల్స్ను ఎంచుకోవచ్చు, అయితే ఆధునిక సౌందర్యం మరియు ప్రాక్టికాలిటీని ఇష్టపడే వారు అల్లాయ్ వీల్స్ ఎంచుకోవచ్చు.

అదనంగా, జావా 350 శ్రేణి ఇప్పుడు మూడు కొత్త ఘన రంగులను కలిగి ఉంది: అబ్సిడియన్ బ్లాక్, గ్రే మరియు డీప్ ఫారెస్ట్. క్రోమా సిరీస్ ఇప్పుడు కొత్త వైట్ కలర్తో మరింత ఆకర్షణీయంగా ఉంది, ఇప్పటికే మెరూన్, బ్లాక్ మరియు మిస్టిక్ ఆరెంజ్లను కలిగి ఉన్న లైనప్ యొక్క అప్పీల్ను మెరుగుపరుస్తుంది.

జావా యెజ్డీ మోటార్సైకిల్స్ సిఈఓ ఆశిష్ సింగ్ జోషి మిట్లాడుతూ, "జావా 350 వారి కాలంలో ఐకానిక్ అయిన టైప్ 353 మరియు 354 మోడళ్ల యొక్క విప్లవాత్మక డిజైన్కు మా నివాళి. దాని టైమ్లెస్ డిజైన్ మరియు ఆధునిక ఇంజనీరింగ్తో, జావా 350 మోటార్సైకిల్ పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తూనే ఉంది జావా యజ్డీ మోటార్సైకిల్స్లో, కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం మరియు కస్టమర్ల విభిన్న ప్రాధాన్యతలను అందించడం మా ప్రయత్నం, జావా 350 శ్రేణిని మిశ్రమం మరియు స్పోక్ వేరియంట్లతో అందించడం మాకు సంతోషంగా ఉంది.అన్నారు.

## ఎంఎస్ఎంఈ ల కోసం ఏఐ వృద్ధికి నాస్కామ్-మెటా శ్వేత పత్రం




టెక్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడిన మెటా, భారతదేశంలోని టెక్ ఎంఎస్ఎంఈలు ఏఐను అలవర్చుకునే ప్రయాణపు ప్రస్తుత స్థితిని గుర్తించేందుకు నాస్కామ్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా, మెటా మద్దతుతో నాస్కామ్, 'ఎంపవర్లింగ్ ఇండియాస్ గ్రోత్: టెక్-ఎనేబుల్డ్ ఎంఎస్ఎంఈలకు ఏఐ సామర్థాలను అన్లాక్ చేయడం" అనే శీర్షికతో ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఇది టెక్ ఎంఎస్ఎంఈలకు తమ వ్యాపార కార్యకలాపాలలో ఏఐని స్వీకరించడంలో టెక్ ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న కీలక అవకాశాలు మరియు సవాళ్లను పరిశోధించింది. ఎంఎస్ఎంఈల కోసం ఏఐ అవగాహన, సామర్థ్యాన్ని పెంపొందించడం, సవాళ్లు, అందుబాటులో ఉన్న పరిష్కారాలను అర్థం చేసుకోవడం, ఉత్పాదకత మరియు వ్యాపార వృద్ధిని మెరుగుపరచడానికి ఏఐ సాంకేతికతలను స్వీకరించేందుకు ఈ ఏడాది ప్రారంభంలో, నాస్కామ్, మెటా 'ఎంఎస్ఎంఈల కోసం ఏఐ అందుబాటు' కార్యక్రమాన్ని ప్రారంభించాయి. దేశంలోని ఐదు నగరాలు గురుగ్రామ్, బెంగుళూరు, పుణె, ముంబయి, హైదరాబాద్లలోని ఎంఎస్ఎంఈల కోసం దీన్ని నిర్వహించగా- వీటిలో 300 కన్నా ఎక్కువ ఎంఎస్ఎంఈలు శ్వేతపత్రంలోని ఇన్పుట్ల ఆధారంగా హాజరయ్యారు. టెక్-ఎనేబుల్డ్ ఎంఎస్ఎంఈల సమగ్ర సెంటిమెంట్ విశ్లేషణ వారి అవగాహన స్థాయిని అంచనా వేసేందుకు, ఏఐ సాంకేతికతలకు సంబంధించిన విధానాన్ని అంచనా వేసేందుకు నిర్వహించారు. విశ్లేషణ టెక్-ఎనేబుల్డ్ ఎంఎస్ఎంఈలలో ఏఐ సంభావ్యతపై బలమైన నమ్మకాన్ని వెల్లడించింది. వాటిలో 94% వ్యాపార వృద్ధిని నడిపించే సామర్థ్యాన్ని గుర్తించగా, దీనికి స్పందించిన వారిలో 87% మంది మొత్తం ఉత్పాదకతను మెరుగుపరచగల సామర్థ్యం దీని ఉందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.నాస్కామ్ సీనియర్ ఉపాధ్యక్షురాలు మరియు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ సంగీతా గుప్తా మాట్లాడుతూ, "భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఎంఎస్ఎంఈలు నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్స్కేప్లో కీలకమైన దశలో ఉన్నాయి. ఏఐని ఏకీకృతం చేయడం వలన వారికి అపూర్వమైన వృద్ధి, పెరిగిన ఉత్పాదకత మరియు స్థిరమైన ఆవిష్కరణలకు ఒక ప్రత్యేక అవకాశం లభిస్తుంది. కస్టమర్-ఫ్రెండ్లీ సాధనాలు, వనరుల అందుబాటుతో పాటు పర్యావరణ వ్యవస్థ సహకారం, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు, మరియు భారతదేశం తన ఏఐ డివిడెండ్లను పెంచుకునేందుకు సాంకేతికతతో నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈలకు అవసరం" అని తెలిపారు.

## లడఖ్లో రామ్కి ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ 131.19 కోట్ల ఒప్పందాలు

హైదరాబాద్ : పవర్ గ్రిడ్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ నుండి లడఖ్ పవర్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ యొక్క ఇన్ఫ్రాస్ట్రక్చరల్ పనుల పంపిణీని అమలు చేయడానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ రంగంలో ప్రముఖ సంస్థ రామ్కీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రెండు ఆర్డర్లను అందుకుంది. లడఖ్లోని యుటి లోని లేహ్ %౩% కార్గిల్ జిల్లాల్లో ప్లాంట్ మరియు ఇన్స్టాలేషన్ సేవల సరఫరా కోసం వరుసగా రూ107.39 కోట్ల విలువైన మొదటి ఒప్పందం మరియు రూ 23.80 కోట్ల విలువైన రెండవ ఒప్పందం కావటం గమనార్హం.

పవర్గ్రిడ్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్, పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, రామ్కీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్కు 30 నెలల వ్యవధిలో అమలు చేయడానికి కాంట్రాక్టులను ఇచ్చింది. లేహ్ జిల్లాలో పునరుద్ధరణ (ఫలితాలు-అనుసంధానం చేయబడిన) పంపిణీ రంగ పథకం కింద నష్టాన్ని తగ్గించే పని కోసం కాంట్రాక్టులు ఇవ్వబడ్డాయి.ఆర్డిఎస్ఎస్ పథకం లడఖ్లో మొత్తం సాంకేతిక వాణిజ్య నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించబడింది, ఇది 2021-22లో 49.04% నుండి 2024-25 నాటికి 27.85%కి తగ్గుతుందని అంచనా వేయబడింది. మంజూరైన రూ. 687.05 కోట్లు, ఆర్డిఎస్ఎస్ లో చాంగ్తంగ్ ప్రాంతం యొక్క గ్రిడ్ కనెక్టివిటీ, జన్స్కార్ ప్రాంతంలో డౌన్లైన్ మౌలిక సదుపాయాలతో పాటు లడఖ్ యూటీలోని లేహ్ మరియు కార్గిల్ జిల్లాలలో నష్టాన్ని తగ్గించే పనులు ఉన్నాయి. భారతదేశంలోని ఉత్తరాన ఉన్న కేంద్రపాలిత ప్రాంతంలో కాంట్రాక్టులను స్వీకరించిన సందర్భంగా, రామ్కీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఆర్ నాగరాజా మాట్లాడుతూ, "లడఖ్ యూనియన్ టెరిటరీలోని లేహ్ జిల్లాలో నష్టాన్ని తగ్గించే పనుల కోసం కాంట్రాక్టులను అమలు చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది మా నిబద్ధత మరియు నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండడాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాజెక్ట్ సవాలు మరియు సంక్లిష్టమైన భూభాగాలలో పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి మా సామర్థ్యాన్ని పెంచుతుంది. మేము 2027 చివరి నాటికి లేదా 2028 ప్రారంభంలో ఒప్పందాన్ని అమలు చేయడానికి ఎదురుచూస్తున్నామన్నారు.

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ ప్రత్యేక నాలెడ్జ్ సెషన్

ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవానికి ముందు, భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్డిఎఫ్సిబ్యాంక్, లోతైన భౌగోళిక ప్రాంతాలలో వ్యాపారాలకు ప్రోత్సాహాన్ని అందించడానికి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) కోసం ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. వివిధ బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవలు, ఎంఎస్ఎంఈల కోసం ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించడం మరియు వారి వ్యాపార లావాదేవీలలో డిజిటలైజేషన్ను అనుసరించేలా ప్రోత్సహించడం ఈ ప్రచారం లక్ష్యం.ప్రచారంలో భాగంగా, బ్యాంక్ వర్కింగ్ క్యాపిటల్ లోన్లు, బిజినెస్ లోన్లు, బిజినెస్ కార్డు, ట్రేడ్ సర్వీసెస్ మరియు దుకందర్ ఓవర్డ్రాఫ్ట్ అనేక ఆఫర్లను అందిస్తుంది. హెచ్డిఎఫ్సి స్కై, హెచ్డిఎఫ్సి ఎర్గో నివామూపా జనరల్ ఇన్సూరెన్స్, బజాజ్ అలయన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ మరియు ఆదిత్య బిర్లా జనరల్ ఇన్సూరెన్స్తో భాగస్వామ్యంతో బ్యాంక్ వర్చువల్ మరియు ఆన్-ది-



గ్రౌండ్ నాలెడ్జ్ సెషన్లను కూడా నిర్వహిస్తుంది. వ్యాపారాల డిజిటల్ పరివర్తనకు సంబంధించిన ఈ సెషన్లు కింది 15 నగరాల్లో జరుగుతాయి: ఇండోర్, సూరత్, రూర్కీ, నాసిక్, లూథియానా, రాయ్పూర్, డెహ్రాడూన్, కోయంబత్తూర్, వారణాసి, వైజాగ్, పాట్నా, నాగ్పూర్, కాన్పూర్, హుబ్బాలి మరియు గౌహతి ఇక్కడ 1,000 కంటే ఎక్కువ చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు ఆహ్వానించబడతాయి.

ఈ సందర్భంగా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ను తమ బ్యాంకింగ్ భాగస్వామిగా విశ్వసించినందుకు ఎంఎస్ఎంఈకి ధన్యవాదాలు తెలుపుతూ బ్యాంక్ ఒక ప్రత్యేక చిత్రాన్ని విడుదల చేసింది.హెచ్డిఎఫ్సి బ్యాంక్ గ్రూప్ హెడ్ - కమర్షియల్ అండ్ రూరల్ బ్యాంకింగ్ (సిఆర్బి) రాహుల్ శ్యామ్ శుక్లా మాట్లాడుతూ, "ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులు తమ పట్టుదల మరియు సంస్థ ద్వారా భారతదేశ ఆర్థిక వృద్ధి పథాన్ని రూపొందించడంలో బలమైన పాత్ర పోషిస్తున్నారు. హెచ్డిఎఫ్సి బ్యాంక్ జిడిపి, ఎగుమతులు మరియు ముఖ్యంగా ఉపాధి కల్పనకు వారి సహకారాన్ని గుర్తిస్తుంది. సమాచారం అందుబాటులో లేని కారణంగా రుణాలకు అర్హత ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో మైక్రో ఎంటర్ప్రైజెస్ క్రెడిట్ కోసం దరఖాస్తు చేయడం లేదు. మేము 700 కంటే ఎక్కువ జిల్లాల్లో సేవలను అందించడం ద్వారా, వివిధ రకాల ప్రభుత్వ పథకాలపై విద్యను విస్తరించడం ద్వారా మరియు సంస్థ పరిమాణం, విలువ జోడించడం, వాణిజ్య క్రెడిట్కు ప్రాప్యత వంటి సాధారణ అంచనా ప్రమాణాలకు మించి ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈల ఆర్థిక అవసరాలను పరిష్కరిస్తూనే ఉన్నాము. వారి అవసరాలను తీర్చండి." అన్నారు.

హెచ్డిఎఫ్సి హెర్గో జనరల్

## ఇన్సూరెన్స్ డక్ క్రీక్ టెక్నాలజీ

దేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ సాధారణ బీమా సంస్థ హెచ్డిఎఫ్సి హెర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, . డక్ క్రీక్ ప్లాట్ఫారమ్ అందించే కొత్త-యుగ సాంకేతిక సామర్థ్యాలను ఉపయోగించుకోవడం, భారీ కార్యాచరణ సామర్థ్యాలతో 'డిజిటల్ ఫస్ట్' బీమా సంస్థ యొక్క నిబద్ధత దిశగా సంస్థ యొక్క ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క విస్తరణతో, బీమా సంస్థ ఇప్పుడు కస్టమర్లకు మెరుగైన అతుకులు లేని మరియు సహజమైన అనుభవాలను అందించడానికి మరియు మెరుగైన హైపర్ పర్సనలైజ్డ్ బీమా పరిష్కారాలను అందించడానికి సన్నద్ధమవుతుంది. అంతేకాకుండా, ఈ కొత్త-యుగం సాంకేతికత బీమాను మరింత సరసమైనదిగా మరియు కస్టమర్లలోని పెద్ద వర్గానికి అందుబాటులోకి తీసుకురావడానికి అనుకూలీకరించిన ఉత్పత్తుల రోల్-అవుట్ మరియు కొత్త-ఏజ్ ఇన్సర్టెక్లతో టై-అప్ చేయడం ద్వారా కొత్త కస్టమర్లను చేరుకోవడానికి బీమాదారుని అనుమతిస్తుంది. విభాగాలు. ఈ ల్యాండ్మార్క్ తరలింపు ఏపిఐ ద్వారా ప్రముఖ థర్డ్-పార్టీ ఇన్సర్టెక్లతో ఏకీకరణను ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో బీమా సంస్థకు సహాయం చేస్తుంది, కస్టమర్లకు హైపర్ పర్సనలైజ్డ్ ఉత్పత్తులు మరియు సేవలను అందించడానికి అనుమతిస్తుంది మరియు అతుకులు లేని క్లెయిమ్ల అనుభవాన్ని అందిస్తుంది, అన్నింటికీ దాని స్వంత ఇంజనీరింగ్ బృందం మద్దతు ఇస్తుంది. హెచ్డిఎఫ్సి హెర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ,జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పార్థనీల్ ఘోష్ మాట్లాడుతూ, "భారతదేశంలో ఒక ప్రముఖ జీవితేతర బీమా సంస్థగా, మా కస్టమర్లకు ఉన్నతమైన మరియు హైపర్ పర్సనలైజ్డ్ సొల్యూషన్లను అందించడానికి కట్టుబడి ఉన్నారు. కొత్త-యుగం డిజిటల్ సొల్యూషన్స్తో, అధునాతన టెక్నాలజీ ప్లాట్ఫారమ్కు అనుగుణంగా మారడం యొక్క ప్రాముఖ్యతను మేము అర్థం చేసుకున్నాము. అందువల్ల నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో మా కస్టమర్లకు మరింత విలువను అందించాలనే లక్ష్యంతో, మేము డక్ క్రీక్తో ఏడాదిన్నర క్రితం ఈ ప్రయాణాన్ని ప్రారంభించాము మరియు ఈ రోజు ఈ ప్లాట్ఫారమ్ యొక్క మా తదుపరి దశను అమలు చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కొత్త ప్లాట్ఫారమ్ యొక్క దృఢమైన శక్తి మాకు మార్కెట్కి వెళ్లే సామర్థ్యాలు, అనుకూలీకరించిన ఆఫర్లు, మెరుగైన సామర్థ్యాలు మరియు మెరుగైన డేటా భద్రతను అనుమతిస్తుంది. వినూత్నమైన మరియు అనుకూలీకరించిన పరిష్కారాలతో మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించడంలో ఈ కొత్త చొరవ మాకు సహాయపడుతుందని మరియు బీమాను సరసమైనదిగా మరియు భారత పౌరులకు అందుబాటులోకి తీసుకురావాలనే రెగ్యులేటర్ దృష్టికి దోహదం చేస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## సెల్లర్లు, కస్టమర్లకు ఉత్సాహాన్నిచ్చిన గ్రాండ్ షాప్సీ మేళా

బెంగళూరు జూన్ 27, 2024: ఫ్లిప్కార్ట్కు చెందిన, భారతదేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్-వేల్యూ ఈ-కామర్స్ ప్లాట్ఫామ్ షాప్సీ, అందరూ ఎదురుచూస్తున్న షాపింగ్ వేడుక %-% గ్రాండ్ షాప్సీ మేళాలో ఐదో ఎడిషన్ను ఇటీవలే పూర్తి చేసింది. జూన్ 11-16 తేదీల్లో జరిగిన ఈ ఆరు రోజుల ఈవెంట్లో, షాప్సీలో కస్టమర్ల వృద్ధి 50% నమోదైంది, ఇందులో 43% మంది ఈ-కామర్స్లో తొలిసారి షాపింగ్ చేస్తున్నవారు కావడం గమనార్హం. ఈ సేల్ సమయంలో, భారత్ నుండి రికార్డు స్థాయిలో భాగస్వామ్యం నమోదైన విషయాన్ని షాప్సీ గమనించింది, లక్షలాది మంది కస్టమర్లకు సేవలందించడం కోసం దేశవ్యాప్తంగా సెల్లర్లు ఈ మేళాలో పాల్గొన్నారు. షాప్సీ బిజినెస్ హెడ్ ప్రత్యూష అగర్వాల్ మాట్లాడుతూ, "మా అతిపెద్ద సేల్స్ ఈవెంట్ అయిన గ్రాండ్ షాప్సీ మేళా విజయ పరంపర కొనసాగుతుండటం మాకు సంతోషం కలిగిస్తోంది. ప్రతి ఏటా ఇది మరింత భారీగా మారుతోంది, దీని కోసం కస్టమర్లు వేచి చూస్తున్నారన్న విషయం కూడా మాకు తెలుసు. అద్భుతమైన హైపర్ వేల్యూ షాపింగ్ గమ్యస్థానంగా కస్టమర్లు మాపై ఉంచుతున్న నమ్మకాన్ని కూడా ఇది ప్రతిబింబిస్తోంది. అసాధారణ విలువను అందించాలన్న మా మిషన్లో మేము పురోగతి సాధిస్తున్న కొద్దీ, ఎండ్-టు-ఎండ్ నవకల్పన - సులభతరమైన బ్రౌజింగ్ అనుభవానికి విస్తృతమైన ఎంపిక కోసం మేము కట్టబడి ఉంటాము. మార్కెట్ విశ్లేషణ ద్వారా, నవలకల్పనలతో పాటు వినియోగదారుల మారుతున్న ప్రాధాన్యతలను అందిపుచ్చుకోవడం, మా వృద్ధి పథం పటిష్టంగా ఉండేలా చూసుకోవడాన్ని మేము కొనసాగిస్తాము" అని పేర్కొన్నారు.

## కండోమ్స్ వాడకం పెరిగింది

డ్యూరక్స్ అంతర్జాతీయ సెక్స్ సర్వే



డ్యూరెక్స్ సరికొత్త గ్లోబల్ సెక్స్ సర్వే ప్రకారం భారతదేశంలో తమ మొదటి లైంగిక అనుభవం సమయంలో కండోమ్ ను వినియోగించే ప్రజల శాతం 2006 నుండి 37% కి అనగా 2024కి 59%కి పెరిగింది. డ్యూరెక్స్ ఇప్పుడు ప్రతి ఏడాది అంతర్జాతీయంగా 2 బిలియన్ లైంగిక సందర్భాల్లో ఉంటోంది మరియు గత రెండు దశాబ్దాలుగా, ప్రపంచవ్యాప్తంగా 118,000కి పైగా ప్రజలు దీని అంతర్జాతీయ సెక్స్ సర్వేలో పాల్గొన్నారు. సరికొత్త 2024 ఎడిషన్లి 36 దేశాల్లో నిర్వహించ బడింది.ముఖ్యంగా మొదటిసారి లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనే వారికి గర్భనిరోధకంగా కండోమ్స్ అత్యంత ప్రసిద్ధి చెందిన పద్ధతిగా ఉందని డ్యూరెక్స్ 95వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచంలో అత్యంత సమగ్రమైన లైంగిక ఆరోగ్యం మరియు సంక్షేమం సర్వే యొక్క నాలుగవ ఎండిషన్ కనుగొంది. తమ మొదటి లైంగిక అనుభవం కోసం అంతర్జాతీయంగా 55% రెస్పాండెంట్స్ కండోమ్స్ ఉపయోగించారు, ఇది 2006 నుండి 34%కి పెరిగింది. తమ మొదటి లైంగిక అనుభవం సమయంలో కండోమ్స్ ఉపయోగించిన వారు వాటిని భవిష్యత్తులో కూడా వినియోగించే అవకాశం దాదాపు మూడు రెట్లు ఉన్నందున ఇది ప్రత్యేకించి ప్రధానమైనది. ప్రపంచవ్యాప్తంగా లైంగిక సంతృప్తి స్థాయిలు పెరిగాయని సరికొత్త డేటా వెల్లడించింది, ఎందుకంటే తాము ఉద్వేగభరితంగా సంతృప్తి చెందామని 57% రెస్పాండెంట్స్ చెప్పారు మరియు తమ లైంగిక జీవితాలతో తాము శారీరకంగా సంతృప్తి చెందామని 56% మంది చెప్పారు, 2006 నుండి ఉద్వేగభరితమైన సంతృప్తిలో ఇది 12% పెరుగుదల మరియు శారీరకంగా సంతృప్తి చెందడంలో 21% పెరుగుదలగా నమోదైంది. భారతదేశం అంతర్జాతీయంగా అత్యధిక సంతృప్తి రేట్స్ నమోదు చేసింది, ఎందుకంటే తాము ఉద్వేగభరితంగా సంతృప్తి చెందామని 73% రెస్పాండెంట్స్ చెప్పారు మరియు తమ తాము శారీరకంగా సంతృప్తి చెందామని 76% మంది చెప్పారు. అయితే ఎల్లప్పుడూ లేదా లైంగిక కార్యకలాపంలో పాల్గొన్న సమయంలో ఎల్లప్పుడూ మహిళల కంటే మగవారికే 20% భావప్రాప్తి అనుభవిస్తారు డ్యూరెక్స్ తాజా ఫలితాలు చూపించాయి.డ్యూరెక్స్-ఓనర్ రెకిట్, బెన్ విల్సన్, ఇంటిమేట్ వెల్ నెస్ గ్లోబల్ కాటగిరి డైరెక్టర్ మాట్లాడుతూ : "ఈ ఏడాది సర్వేలో పాల్గొన్న చాలా దేశాల్లో సంతృప్తికరమైన, కావలసినంత లైంగిక జీవితాన్ని చాలామంది ఆనందించడం చూసి ప్రోత్సాహకరంగా ఉంది. పూర్తి ఆరోగ్యానికి సన్నిహితమైన సంక్షేమం ఎంతగానో తోడ్పడుతుందని మాకు తెలుసు మరియు ప్రతి ఒక్కరు లైంగిక జీవితాన్ని సానుకూలంగా భావిస్తారని నిర్ధారించడానికి మేము కట్టుబద్ధాము. డ్యూరెక్స్ 95 సంవత్సరాలుగా వినూత్నత మరియు సాంస్కృతిక నాయకత్వం యొక్క మార్గదర్శిగా నిలిచింది మరియు మేము కేవలం ప్రారంభించాము. ఉత్తేజభరితమైన వినూత్నతలు మరియు వినియోగదారులకు నిజంగా ఏంటి కావాలని ఎల్లప్పుడూ అవగాహన పెరగడంతో, రాబోయే 95 సంవత్సరాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మరింత ఎక్కువమంది ప్రజలకు గొప్ప లైంగిక అనుభవం కలిగించడంలో మాకు సహాయపడతాయన్నారు.

# త్వరలోనే టీపీసీసీ అధ్యక్షుని ఎంపిక

● కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు ● ఎవరిని నియమించినా..కలిసి పనిచేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన ప్రస్తావించారు. అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని వునరుద్ఘాటించారు. బీఆర్ఎస్కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. ఢిల్లీ మీడియాతో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్ చేశారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్ను లోక్సభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను వునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయింది అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# పేపర్ లీకేజీ నిందితులపై కఠిన చర్యలు

● పార్లమెంట్ ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ● ప్రజాస్వామ్య పరిరక్షణలో సభ్యులు విజయవంతం కావాలి ● పరీక్షల్లో పారదర్శకత పెరగాల్సిన అవసరం ఉంది ● పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నతస్థాయిలో విచారణ ● జమ్మూకశ్మీర్‌పై అంతర్జాతీయ వేదికలపై శత్రువులది దుష్ప్రచారం



ఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. కొత్తగా కొలువుదీరిన 18వ లోక్సభ తో పాటు రాజ్యసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం ప్రసంగించారు. మూడోసారి అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వ ప్రాధమ్యాలను ఆమె వివరించారు. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి పార్లమెంట్ చేరుకున్న రాష్ట్రపతికి గజ ద్వారం వద్ద ప్రధాని మోదీ, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సాదర స్వాగతం పలికారు.

అనంతరం ఉభయ సభలనుద్దేశించి ప్రథమ పౌరురాలు ప్రసంగం చేశారు. 18వ లోక్సభకు ఎన్నికైన సభ్యులను అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలు సజావుగా జరిగాయి. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఈసీకి అభినందనలు. ఈ ఎన్నికల్లో ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారు. నిజాయతీని నమ్మి ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి మీరంతా (లోక్సభ సభ్యులు) సభకు వచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో సభ్యులు విజయవంతమవుతారని ఆశిస్తున్నా. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి అని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఇటీవల నీట్, నెట్ వంటి ప్రవేశ పరీక్షల్లో వెలుగుచూసిన అక్రమాలను రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రభుత్వం చేపట్టే నియామకాలు, పరీక్షల్లో పవిత్రత ఉండాలి. పారదర్శకంగా జరగాలి. పేపర్ లీక్లు, పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నతస్థాయిలో విచారణ జరుగుతోంది. ఇలాంటి ఘటనల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరముంది. నీట్, తదితర పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం. పేపర్ లీకేజీ నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ముర్ము తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలివే..

ప్రభుత్వం పదేళ్లలో సుస్థిర అభివృద్ధిని సాధించింది. జమ్మూకశ్మీర్పై శత్రువులు అంతర్జాతీయ వేదికలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, ఈసారి కశ్మీర్ లోయలో మార్పు కన్పించింది. శత్రువుల కుట్రలకు అక్కడ ప్రజలు గట్టిగా బదులిచ్చారు. ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్లో పాల్గొనడం విశేషం.

రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్ఫార్మ్ (సంస్కరణలు, పనితీరు, మార్పు) ఆధారంగా ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది.

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోంది. చిన్న, సన్నకారు రైతుల కోసం పీఎం సమ్మాన్ నిధి కింద ఇప్పటివరకు రూ.3.20లక్షల కోట్లు ఇచ్చాం. ఆర్థిక భరోసా కోసం నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఈ రోజుల్లో ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. అందుకు అనుగుణంగా భారత్ ఉత్పత్తులు అందిస్తోంది.

ఆరోగ్య రంగంలో దేశం అగ్రగామిగా ఉంది. ఆయుష్మాన్ భారత్ అనేది గేమ్ ఛేంజర్గా నిలుస్తోంది. దీంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. 70 ఏళ్లు దాటిన వారందరికీ ఆయుష్మాన్ భారత్ కింద సేవలు కల్పిస్తున్నాం.

ప్రజా సంక్షేమం కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం. మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాయి. నారీమణుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. పెద్ద ఎత్తున మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం. ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టాం.

ప్రపంచ వృద్ధిలో భారత్ 15శాతం భాగస్వామ్యం అవుతోంది. అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా రోడ్ల విస్తరణ జరుగుతోంది. పౌర విమానయాన రంగంలో పలు మార్పులు తీసుకొచ్చాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది.

డిజిటల్ ఇండియా సాధనకు ప్రభుత్వం సంకల్పించింది. బ్యాంకుల క్రెడిట్ బేస్ పెంచి వాటిని బలోపేతం చేశాం. డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయి.

సైనిక దళాల్లో స్థిరమైన సంస్కరణలు రావాలి. మన బలగాలు స్వయంసమృద్ధి సాధించాయి. రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేశాం. సైనికులకు ఒకే ర్యాంకు ఒకే పింఛను అమలు చేశాం. రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగాయి.

సీఏఏ కింద శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం కల్పించింది. జులై 1 నుంచి కొత్త నేర చట్టాలు అమల్లోకి రానున్నాయి.

ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి అధ్యాయం. రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి. అత్యయిక స్థితి నాటి రోజుల్లో దేశ ప్రజలు ఎన్నో బాధలు అనుభవించారు. కానీ అటువంటి రాజ్యాంగ విరుద్ధ శక్తులపై వ్యతిరేకంగా దేశం విజయం సాధించింది.

ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చేందుకు విభజన శక్తులు కుట్రలు పన్నుతున్నాయి. ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఏ చర్యనైనా మనమంతా తీవ్రంగా ఖండించాలి.

# డిప్యూటీ స్పీకర్ పదవి ఎన్డీయేకే..!

త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం



ఢిల్లీ: 18వ లోక్సభ స్పీకర్గా ఓం బిర్లా మరోసారి ఎన్నికయ్యారు. అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 48 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ పదవికి ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. బుధవారం జరిగిన ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్పై ఓం బిర్లా విజయం సాధించారు. కాగా.. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవినీ తమ కూటమి ఎంపీకే ఇవ్వాలని మోదీ సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం.

వాస్తవానికి ఈ ఉప సభాపతి పదవి కారణంగానే స్పీకర్ పదవిని ఎన్నిక అనివార్యమైంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో లోక్సభలో తమ బలాన్ని పెంచుకున్న విపక్ష ఇండియా కూటమి .. డిప్యూటీ స్పీకర్ పదవికి పట్టుబట్టింది. ఉపసభాపతి పదవి తమకు ఇస్తే.. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తామని ప్రతిపక్షాలు కండీషన్ పెట్టాయి. ఇందుకు ఎన్డీయే కూటమి నిరాకరించింది. అయితే, ఇప్పుడు భాజపా లేదా దాని మిత్రపక్షాలకు చెందిన నేతనే ఉప సభాపతిగా ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఆ ఎంపీ ఎవరనే దానిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. డిప్యూటీ స్పీకర్ పదవికీ విపక్షాలు పోటీపడితే.. అప్పుడు ఎన్నిక నిర్వహిస్తారు.

2014లో మోదీ సర్కారు ఎన్నికైన తర్వాత సుమిత్రా మహాజన్ స్పీకర్గా వ్యవహరించగా.. అన్నాడీఎంకేకు చెందిన తంబిదొరై ఉపసభాపతి పదవి చేపట్టారు. ఆ తర్వాత 2019లో ఎన్డీయే రెండోసారి విజయం సాధించిన డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచారు. ఈసారి ఎన్డీయే మిత్రపక్షాలకు ఆ పదవిని కేటాయించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యం

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ● నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ ● జాతీయ రహదారులు, వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి.. ● లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరు ● సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుంబిగించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. గడిచిన నాలుగు రోజుల్లో నలుగురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపికైన లోక్సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కలుస్తున్నారు. హైదరాబాద్లో రక్షణ భూముల బదలాయింపు, రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఇళ్ల నిర్మాణం, నగరాల్లోని పెండింగ్ పనుల పూర్తి, వైద్యారోగ్య శాఖ బకాయిల మంజూరు విషయమై కేంద్ర మంత్రులతో సమావేశమై వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు.

**రాజధాని ప్రగతిపై...**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిసారించారు. ఈక్రమంలోనే హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో తొలిరోజైన సోమవారం ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రిని కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు. నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆ కారిడార్లకు ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో రక్షణ శాఖ పరిధిలోని మరో 2,450ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ను కోరారు. ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ అయితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకాలు తొలగిపోతాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**మూసీ రివర్ ఫ్రంట్... మెట్రో రైలు..**

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్ను పరిశీలించారు. మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. నగరంలో వివిధ మార్గాల్లో మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

**వరంగల్.. కరీంనగర్ సమస్యలపైనా...**

హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**ఎన్హెచ్ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి....**

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**లోక్సభలో....**

లోక్సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.

**ఆర్ఆర్ఆర్... రహదారుల విస్తరణ... ఐకానిక్ బ్రిడ్జి....**

జాతీయ రహదారుల నిర్మాణం, నూతన జాతీయ రహదారుల ప్రకటనలో తెలంగాణ రాష్ట్రం వెనుకంజలో ఉండడంతో ఆ అంశంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించినందున, దక్షిణ భాగంలోని చౌటుప్పల్ నుంచి అమన్గల్-షాద్నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగంలో భూ సేకరణ, పనుల తీరును వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ను అనుసంధానించే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని (ఎన్హెచ్-65) ఆరు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-కొత్తగూడెం రహదారి (ఎన్హెచ్-930పీ), కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-కరివెన-నంద్యాల (ఎన్హెచ్-167కే) జాతీయ రహదారుల పనుల్లోని జాప్యం, ఐకానిక్ బ్రిడ్జి పనులు ప్రారంభంకాకపోవడంతో వాటిని వెంటనే ప్రారంభించాని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్- కల్వకుర్తి (ఎన్హెచ్ 765కే) రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని, హైదరాబాద్-శ్రీశైలం (ఎన్హెచ్ 765) మార్గంలో ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారికి (ఎన్హెచ్-163) ఎదురవుతున్న పర్యావరణ ఆటంకాలు తొలగించాలని, సేతు బంధన్ స్కీం కింద 12 ఆర్వోబీలు/ఆర్యూబీలను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న 1617 కి.మీ. పొడవైన జాతీయ రహదారుల స్థాయిని పెంచాలని ముఖ్యమంత్రి కోరారు.

# తెలుగు రాష్ట్రాల కేంద్ర మంత్రులకు బండారు విందు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి గెలుపొంది కేంద్ర మంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టిన పలువురికి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. నరేంద్ర మోడీ క్యాబినెట్ లో తెలుగు రాష్ట్రాల నుండి నూతనంగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ లను హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ న్యూఢిల్లీలోని హరియాణా భవన్ లో విందు ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులుగా నియమితులైన వారిని బండారు దత్తాత్రేయ ఘనంగా సత్కరించడం జరిగింది.

# రైతు బంధు డబ్బులు ఎప్పుడు వేస్తారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతు బంధు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి,మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతు బందు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు అని హరీష్ రావు పేర్కొన్నారు.

# వరంగల్ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు

టిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి సూటి ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; వరంగల్ కి ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరునెలల తరువాత జిలాల్లో అధికారికంగా తిరగడానికి ముఖ్యమంత్రికి తీరిందని, ప్రతిపక్ష పార్టీపై దాడులు, ఢిల్లీ టూర్లు కేసులు నమోదు చేయించడం ఇవ్వన్నీ పూర్తి చేసుకుని పర్యటనకు వెళ్తున్నారు. ఉద్యమాల గడ్డ ఓరుగల్లు పర్యటన మొదట ఎంచుకోవడం మంచిదే కానీ ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభించడానికి వెళ్లడం విడ్డురంగాఉందన్నారు. ఓరుగల్లు పర్యటన సందర్భంగా సీఎంకు మా 5 డిమాండ్లు పెట్టారు. ఎంజీఎంను సదర్శించాలి, కేసీఆర్ శంకుస్థాపన చేసిన మల్టిస్పెషాలిటి ఆస్పత్రి పనులు త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలి, ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉన్న సమస్యలు తీర్చాలి, కాకతీయ తోరణం ఉంచుతారా లేదా...? సీఎం వైఖరి చెప్పాలి, గొప్ప చరిత్ర ఉన్న ఎంజీఎం సందర్శించాల్సింది పోయి కార్పోరేట్ ఆస్పత్రి సీఎంతన చేతులతో ఓపెన్ చేయబోతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో దయనీయంగా ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయని,ఆస్పత్రిలో తక్కువ మంది వైద్యులతో రోగుల భారీ క్యూ లైన్లు కనిపిస్తున్నాయి.ప్రభుత్వ ఆస్పత్రుల్లో టెస్ట్ ల కోసం ప్రైవేట్ సంస్థల పై ఆధారపడాల్సి వస్తుందన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో సరిపడ బెడ్లు లేవు, పారామెడికల్ విధానం లేదు,ఒక్కో బెడ్ లో ఇద్దరు ముగ్గురు రోగులు ఉంటున్నారు.చాలి చాలని వసతుల మధ్య చికిత్స చేస్తున్న డాక్టర్లకు మొక్కాలన్నారు.ఎంజీఎం ఆస్పత్రిలో కరెంట్ 5 గంటల పాటు లేకపోవడంతో రోగులు విలవిల్లాడారు,కాంగ్రెస్ పాలన అటకెక్కిందని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లుగా ఉందన్నారు.స్వతంత్ర దేశంలో ఉచిత వైద్యం కోసం ఇంకా మీడియా ముందు మాట్లాడం దురదుష్టకరం అని అన్నారు. పనికిమాలిన పథకాల మీద కోట్లు ఖర్చు పెడుతున్నారు పేద వాడి ఆరోగ్యం కోసం ఖర్చు చేయండని హితవు పలికారు.

# నీట్ పేపర్ లీక్ కేసులో అరెస్టులు

● నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు వేగవంతం ● రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను బదలాయించాలని సూచన




న్యూఢిల్లీ : నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసు దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. దీనికి సంబంధించి అరెస్టులు మొదలుపెట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మనీశ్ ప్రకాశ్, అశుతోష్ను బిహార్లోని పట్నాలో అదుపులోకి తీసుకొంది. ఈ కేసులో లీకైన పేపర్ను పొందిన విద్యార్థులను మనీశ్ తన కారులోనే తరలించినట్లు గుర్తించారు. వీరిలో రెండు డజన్ల మందికి అతడే ఒక రూమ్ కూడా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రెండో నిందితుడైన అశుతోష్ పేపర్ లీక్లో భాగస్వాములైన విద్యార్థులకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించాడు.

ఇప్పటికే పేపర్ లీక్కు సంబంధించి సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీంతోపాటు బిహార్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు నమోదుచేసిన అభియోగాలను కూడా తమకు బదలాయించాలని నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే గుజరాత్లోని గోద్రా తాలుకా పోలీస్స్టేషన్లో మాజిస్ట్రేట్పై ఓ ఎఫ్ఐఆర్ నమోదైంది. సీబీఐ మొత్తం ఈ వ్యవహారంలో ఆరు కేసులను దర్యాప్తు చేస్తోంది. నీట్-యూజీ 2024 పరీక్షను దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నిర్వహించింది. దీనికి 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పేపర్ బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో లీకైనట్లు ఇటీవల కాలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మధ్యలోనే జూన్ 4న ఎన్టీఏ ఫలితాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.

# రాష్ట్రంలో వారం రోజుల పాటు వర్షాలు

● పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ● అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతనిధిః రాష్ట్రంలో రాగల వారంరోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఉపరితలగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఉపరితల గాలులువీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది. ఇక గడిచిన 24 గంటల్లో జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ, జనగామ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల మోస్తరు వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



# సీఎం కావాలనే నా ఆకాంక్ష నెరవేరింది: రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి కావాలనే తన చిరకాల స్వప్నం నెరవేరిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ను గద్దె దించాలనే జీవిత లక్ష్యం నెరవేరిందన్న సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక తన ముందు ఉన్నది తెలంగాణ పునర్నిర్మాణమేనని వ్యాఖ్యానించారు..పీసీసీ పదవీ కాలం ముగిసిందనీ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
ఎవరికి బాధ్యతలు అప్పగించినా కలిసి పని చేస్తానని చెప్పారు.
తన హయాంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ను గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం... అలాగే ముఖ్యమంత్రిని కావాలనే తన ఆకాంక్ష నెరవేరాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక తన ముందు ఉన్నది తెలంగాణ పునర్నిర్మాణం మాత్రమేనన్నారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తన పీసీసీ పదవీ కాలం ముగిసిందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానన్నారు. అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏమీ లేదని వెల్లడించారు. తన పదవీ కాలంలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి పనితీరును కనబరిచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటింగ్ శాతం పెరిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేశారని అందుకే బీజేపీ బలం పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసమైందని విమర్శించారు. బీఆర్ఎస్కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని లోక్ సభలో జీరో చేశామని... ఆ పార్టీని సున్నా చేయాలన్న తన కోరిక నెరవేరిందన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

● పంచాయతీరాజ్ సంస్థలలో 20 నుంచి 42 శాతం కు పెంచాలి ● కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి
● రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య చర్చలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, వేముల రామకృష్ణ, రామకోటి, ఉదయ్ నేత, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. ఇంకా కులగణన ప్రక్రియ ప్రారంభించలేదు. ఇది పూర్తి కావడానికి 2నెలలు పడుతుంది. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరుపుతారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తొందరగా ఏముందని ప్రశ్నించారు. బి.సి రిజర్వేషన్లను పెంచిన తర్వాత జరపాలని కోరారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారము విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని బడ్జెట్ కేటాయిస్తామని – బిసి ఎజెండా ఎత్తుకొని బీసీల అభిమానం చూర గొంటుంటే ఇక్కడ బీసీలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 45శాతం ప్రాతినిధ్యం కల్పించారు. జనరల్ స్థానాలలో కూడా బీసీ జిల్లా పరిషత్ చైర్మెన్, ఎంపీపీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు ఇస్తుంటే ఇక్కడ ఎన్నికల వాగ్దానం ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదు అన్నారు.
గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి రామ రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు.

రాజ్యాంగ సవరణ చేయాలి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాయున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు.

బీసీల డిమాండ్లు

1. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బి.సి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి.
2. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించి పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 శాతం నుండి 42 శాతం కు పెంచాలి.
3. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కులాల వారి లెక్కలు తీస్తామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని పలు బహిరంగ సభలలో ప్రసంగిస్తున్నారు.
4. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించిన తర్వాత విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు 29 శాతం నుంచి జనాభా ప్రకారం 50శాతంకు రాహుల్ గాంధీ పెంచుతాం అని ప్రకటించారు.
5. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి.
6. ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రస్తుతం యున్న 11 పెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ :

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి డిమాండ్ ను అమలు చేస్తామని రెవెన్యూమంత్రవర్యులు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదు

● జీవన్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం చేయాలని ఎదురు చూసిన గుంటనక్కలు
● పార్టీలో పరిస్థితులు సద్దుమణిగాయి ● సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతనిధిః జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో గందరగోళం నెలకొందని, ఇప్పుడు అంతా సర్దుకుందని.. పరిస్థితి చక్కబడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఇంకా ఖరారు కాలేదని సీఎం తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. విద్యాశాఖ తన పరిధిలోనే ఉందని, అన్ని పరీక్షలు సవ్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. శాఖలకు మంత్రులు లేరనడం సరికాదన్నారు. మంత్రులు నిరంతరం సమీక్షలు చేస్తున్నారని, జీవన్రెడ్డి వల్ల కాంగ్రెస్ కు నష్టం జరగాలని.. గుంట నక్కలు ఎదురుచూస్తున్నాయని, ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్లో పడుకోవడానికి తాను కేసీఆర్ ()ని కాదని, క్యాలెండర్ డేట్ ప్రకారం నిర్దిష్టంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖ మీద అనేక రివ్యూలు చేశామని, ఏ ఒక్క శాఖ ఖాళీగా లేదని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని, సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో అన్ని శాఖల మంత్రులను కలుస్తున్నామని, బీజేపీ పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కూడా కేంద్రాన్ని కలవలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్కు సిగ్గు ఉండాలి... ఆయనకు మతి తప్పిందని, 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పార్టీలోకి తీసుకున్నారని, ఫిరాయింపులకు పునాది వేసింది కేసీఆరేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్కు ఓట్లు వేయకపోతే ప్రజల తప్పు అన్నట్టు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వేయించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారంటూ కేసీఆర్పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకొని కేంద్రం నుంచి రావాల్సిన అంశాలు...పక్క రాష్ట్రంతో సంబంధాలు కొనసాగిస్తామని, రోజుకు 18 గంటలు పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్పై కమిషన్ తాము ప్రతిపాదించలేదని.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారని, దీంతో రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించామన్నారు. వాళ్లు కమిషన్ అడిగారు.. మేము కమిషన్ వేశామని.. కేసీఆర్ తన వాదనను కమిషన్ ముందు వినిపించుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం

● ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం బీఆర్ఎస్ పార్టీ విధానం.. ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి ప్రాంత నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో తెలంగాణ భవన్లో కేటీఆర్ సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని కేటీఆర్ తెలిపారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కై బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. భసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నవ్వుకుంటూ సింగరేణి గనులను అమ్మకానికి పెట్టినట్లు ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోంది అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ రంగ సంస్థలతో ఉద్యమ కాలం నాటి నుంచే పనిచేస్తున్నారు. సకల జనుల సమ్మె సమయంలో సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించింది. సమ్మె కాలంలో ఐదు దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలమైనయ్. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ తెలంగాణ ఉద్యమ కాలంలో అద్భుతంగా పనిచేశాయి. హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు గొప్పగా పని చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం అనేది మన పార్టీ విధానం. ఉద్యమ కాలం నుంచిఆ తర్వాత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఇదే మా విధానం. అందుకే ప్రైవేటు కంపెనీలు ఎంత ఒత్తిడి తెచ్చిన పక్కకు పెట్టి రైతు బీమాను ఎల్ఐసీ ఇచ్చాం. విద్యుత్ ప్రాజెక్టులను కట్టే బాధ్యతలను బీహెచ్ఈఎల్కి అప్పగించాం అని కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్ల పాటు సింగరేణి సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం పనిచేశామో ప్రతి సింగరేణి కార్మికునికి అవగాహన ఉంది. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ.. తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నాం అని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు వారాలు కాకముందే బీజేపీ ఎంపీలు ఆ పార్టీ నాయకత్వం కలిసి తెలంగాణ బొగ్గు గనులను వేలంకు పెట్టాయి. తెలంగాణ గొంతుక పార్లమెంట్లో లేదన్న భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నాయి. కానీ సింగరేణి కోసం ఆది నుంచి పోరాటం చేసి సింగరేణిని బలోపేతం చేసింది బీఆర్ఎస్. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్న విషయం మర్చిపోతున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

సాగునీటి రంగంలో కేసీఆర్ కృషికి సీతారామ ప్రాజెక్టు మరో నిదర్శనం.. కేటీఆర్ ట్వీట్

సాగునీటి రంగంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషికి సీతారామ ప్రాజెక్టు మరో నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల పరిధిలోని 10 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనుందని ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో.. ఇంజినీర్లు, బ్యూరోక్రాట్లు, ఏజెన్సీలు, ప్రజాప్రతినిధులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, సీతారామ ప్రాజెక్టు నా గుండెకాయలాంటిదని గతంలోనే కేసీఆర్ పేర్కొన్న విషయం తెలిసిందే. అంతేకాదు చెప్పినట్లుగానే ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేసే ప్రయత్నం చేశారు. సీతారామ పనులు కేసీఆర్ హయాంలోనే 70శాతం పనులు పూర్తయ్యాయి. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 17 వేల కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును చేపట్టారు

# పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలకాలి

జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టుకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకాలని జనసేన నాయకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం 5 ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికేందుకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారీ గా జూన్ 29వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు అంజన్న సన్నిధిలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుటకై విచ్చేస్తున్నారని జనసేన నాయకులు మరియు వీర మహిళలు నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయుట కొరకై ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కాకుమాను లక్ష్మణరావు ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు, పసుపులేటి ప్రసాద్, ఆకాష్ రెడ్డి, మణికంఠ, వీర మహిళలు అడబాల లక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆ కమిషన్ రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్...

# విచారణ వాయిదా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ను వేసిన ప్రభుత్వం, కమిషన్ను రద్దు చేయాలని మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నోటీసులపై కేసీఆర్ సమాధానం ఇవ్వకముందే ప్రెస్ మీట్ పెట్టారన్న లాయర్ వాదించారు. విద్యుత్ కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. విద్యుత్ కొనుగోళ్లపై తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ను వేసింది. దీనిని రద్దు చేయాలని కేసీఆర్ కోర్టుకు వెళ్లారు. నేటి విచారణ అనంతరం కేసీఆర్ తరపు న్యాయవాది ఆదిత్య మీడియాతో మాట్లాడుతూ... విద్యుత్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్మీట్ పెట్టి ఏకపక్షంగా వివరాలు వెల్లడించారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమన్నారు. విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై వివరణ ఇవ్వాలని కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని... అయితే ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఉండటంతో కొంత గడువు కోరినట్లు చెప్పారు. నోటీసులకు సమాధానం ఇవ్వకముందే జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో తీవ్ర విద్యుత్ సమస్య ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం తర్వాతే విద్యుత్ కొనుగోళ్లు జరిగినట్లు చెప్పారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ జ్యుడీషియరీ సంస్థనే అన్నారు. దేశంలో ఎన్నో పవర్ ప్లాంట్లను భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ల పద్ధతిలో నిర్మించారని... కానీ ఇక్కడ లోపాలు ఉన్నట్లు కమిషన్ చెబుతోందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయాలపై ప్రత్యేకంగా కమిషన్ వేయకూడదని తెలిసినా ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. కేసీఆర్ సమాధానం ఇవ్వకముందే విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణంలో తప్పు జరిగినట్లు జస్టిస్ నర్సింహారెడ్డి మాట్లాడారన్నారు.

# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు

● ఇటు సీనియర్లు, అటు జూనియర్లు ● మంత్రి పదవుల కోసం తీవ్రమైన పోటీ ● జిల్లాల నుండి పదవులు ఆశిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పోచారం, సుదర్శన్ రెడ్డి, శ్రీహరి ● నగరం నుండి దానం, మల్ రెడ్డి రంగారెడ్డి
● ఎవరికి దక్కుతుందోనని ఉత్కంఠ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంతడ్డి ఫోకస్ పెట్టారు. కొత్త పార్లమెంట్ సమావేశాల సందర్భంగా హస్తిన టూర్ వెళ్లిన సీఎం పనిలో పనిగా క్యాబినెట్ విస్తరణపైనా అధిష్టానం నుంచి గ్రీన్సిగ్నల్ పొందారట. ఇక ఢిల్లీ నుంచి సీఎం రాగానే కొత్త మంత్రులపై కసరత్తు ముమ్మరం అవుతోందని కాంగ్రెస్ వర్గాల సమాచారం. ఇప్పటికే కొత్త మంత్రులుగా ఎవరిని తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయమై పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకున్న సీఎం ఎవరికి చాన్స్ ఇస్తారనేదే సస్పెన్స్గా మారింది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు సమయం దగ్గర పడుతోంది. గత ఏడాది డిసెంబర్లో సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంతడ్డి తొలి విడతలో 10మంది మంత్రులను తీసుకున్నారు. ఇంకా క్యాబినెట్లో ఆరు ఖాళీలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాజకీయ పరిణామాలను బట్టి ఈ ఖాళీలను భర్తీ చేయాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో మంత్రివర్గ విస్తరణ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు ఆశావహులు. మరోవైపు సీఎం రేవంతడ్డి ఇప్పటికే కొంత మందిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ముందే మంత్రివర్గాన్ని విస్తరించాలని సీఎం ఆలోచనగా ఉందంటున్నారు. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్లో ఎందరో సీనియర్లు ప్రస్తుతం ఖాళీగా ఉన్నారు. వీరంతా మంత్రి పదవులను ఆశిస్తున్నారు. ఇదే సమయంలో జూనియర్ నేతలు కూడా అమాత్య యోగం కోసం పైరవీలు మొదలుపెట్టారట.. ఇటు సీనియర్లు, అటు జూనియర్లు సీఎం రేవంత్ రెడ్డితోపాటు అధిష్టానం పెద్దల ఆశీస్సుల కోసం తెగ లాబీయింగ్ చేసుకుంటున్నారు. కులాలు, జిల్లాలు, బలాలు ఇలా ఎవరికి వారు లెక్కలు వేసుకుని మంత్రి పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఖాళీగా ఉన్న ఆరు బెర్త్ కోసం దాదాపు డజను మంది నేతలు విస్తృతంగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం క్యాబినెట్ లో హైదరాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రాధాన్యం దక్కలేదు. ఈ విస్తరణలో ఈ జిల్లాలకు మంత్రి పదవులు కేటాయించాలని సీఎం భావిస్తున్నారని చెబుతున్నారు. ఖాళీగా ఉన్న ఆరు బెర్తో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అవకాశమివ్వాలని సీఎం నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి ఆశ పడుతున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి చాన్స్ పక్కా అనే విశ్లేషణలు ఉన్నాయి. ఇక ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, ఆయన సోదరుడు గడ్డం వినోద్ మంత్రి పదవిని ఆశిస్తుండగా, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వెడ్మ బొజ్జు, ప్రేమ్సాగర్రావు కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకుని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన తనపేరు పరిశీలించాల్సింగా ప్రేమ్సాగర్రావు ఒత్తిడి ఎక్కువ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక నిజామాబాద్ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి బెర్త్ కన్ఫార్మ్ అన్న టాక్ వినిపిస్తోంది. ఐతే ఇదే జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేశ్కుమార్ గౌడ్ కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. తనకు పీసీసీ ప్రెసిడెంట్ కావాలని కోరుతున్న మహేశ్కుమార్గౌడ్ పీసీసీ లేదంటే మంత్రి పదవి కచ్చితంగా ఇవ్వాల్సిందేనని లాబీయింగ్ చేస్తున్నారట. ఇక తాజాగా పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేరు వినిపిస్తుంటే సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఒక్కచాన్స్ ఇవ్వాలంటున్నారట. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన వారిన ఒకరిద్దరిని మంత్రివర్గంలోకి తీసుకంటారన్న చర్చ కూడా నడుస్తోంది. మొత్తానికి ఆరు మంత్రి పదవుల కోసం డజనుకు పైగా నేతలు పోటీ పడుతుండటం కాంగ్రెస్లో హాట్టాపిక్గా మారింది.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు..రాయితీ కల్పించాలి

● గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి ● ప్రభుత్వం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి ● విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరవున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పురస్కరించుకొని సరికొండ సుదర్శన్ రావు శక్తి కేంద్రం పరిధిలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అధ్యక్షులు నర్సింగరావు అధ్యక్షతన బూత్ అధ్యక్షులు వై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలోసప్తగిరి కాలనీలో జరిగింది . తల్లోజు నరసింహ చారి సరికొండ రవిశంకర్. ఈ ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో మురళి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల డ్రామారావా...

● తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్!
● సీతారామ ప్రాజెక్టుపై ట్వీట్ చేసిన కేటీఆర్ ● మీ హయాంలో అవినీతితో ఆగమాగం చేశారంటూ తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్ ● ప్రజా ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల్లో పూర్తయ్యేలా కార్యాచరణ ప్రారంభించామని వ్యాఖ్య


తెలంగాణ బ్యూరోప్రతినిదిః సీతారామ ప్రాజెక్ట్ ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరు అందనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్పై 'తెలంగాణ కాంగ్రెస్' ఎక్స్ హ్యాండిల్ స్పందించింది. 'కల్వకుంట్ల డ్రామారావా!' అంటూ ట్వీట్ చేసింది. 2014 లోనే రూ.3000 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుని, మీ కమిషన్ల కోసం రీడిజైన్ పేరుతో రూ.18,500 కోట్లకు పెంచి పదేళ్లు ఆలస్యం చేశారని పేర్కొంది. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల్లో, భూ సేకరణలో, బాధితులకు పునరావాసం అందించడంలో నిర్లక్ష్యం చేసి, మీరు మాత్రం అందినకాడికి దోచుకున్నారని ఆరోపణలు గుప్పించింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక జనవరి 7, 2024 నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్ట్ పురోగతిపై రివ్యూ నిర్వహించి, ఆరు నెల్లలో పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రారంభించారని పేర్కొంది. దాని ఫలితమే ఇప్పుడు నువ్వు చూస్తున్న ఈ గోదావరి జలకళ అని పేర్కొంది. అవినీతితో ఆగమాగం ప్రాజెక్టులు కట్టి, పడగొట్టడం, పంపుహౌజులను కట్టి, వరదతో ముంచెత్తడం, మంచిచేసే వారిపై దుష్ప్రచారాలతో బురద జల్లడమే మీకు తెలుసునని ఎక్స్ వేదిగా విమర్శలు గుప్పించింది.
'ఇప్పుడు చెప్పు.. కాంగ్రెస్ వస్తే ఏమొచ్చే! ఎగిసిపడే గోదావరమ్మ జల కళ వచ్చే! తెలంగాణ రైతన్నల జీవితాల్లో వెలుగొచ్చే!' అని పేర్కొంది. కాగా, సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్త... ఈరోజు ట్రయల్ రన్ను నిర్వహించింది.



# చంద్ర మండల యాత్రల్లో చైనా ఘనత

**ప్రపంచ చరిత్రలో తొలిసారి జాబిల్లికి ఆవలి వైపు నమూనాలు సేకరణ**
**విజయవంతంగా భూమి మీదకు తీసుకొచ్చిన చాంగే-6 వ్యోమనౌక**
**ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియా ప్రాంతాల్లో సురక్షితంగా ల్యాండ్**

**చంద్రమండల యాత్రల్లో చైనా మరో ఘనత సాధించింది. ప్రపంచ చరిత్రలో తొలిసారి జాబిల్లికి ఆవలి వైపు నమూనాలు సేకరించి.. వాటిని విజయవంతంగా భూమి మీదకు తీసుకొచ్చింది. చంద్రుడి రెండో వైపు నుంచి మట్టి, శిథిలాలను మోసుకుని చాంగే-6 వ్యోమనౌక భూమిని చేరుకుంది. ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియా ప్రాంతాల్లో ఇది సురక్షితంగా ల్యాండ్ అయింది. మే 3వ తేదీన చాంగే-6 నింగి కెగిరి దాదాపు 53 రోజుల పాటు ప్రయాణించి జాబిల్లిని చేరింది. జూన్ 2న చంద్రుడి ఆవలి వైపున సౌత్ పోల్-అయిట్కిన్ ప్రాంతంలో ఉన్న అపోలో బేసిన్ లో సురక్షితంగా దిగింది.**



డ్రిల్లింగ్ యంత్రాన్ని ఉపయోగించి దిగువన ఉన్న ప్రాంతం నుంచి మట్టిని తీసుకుంది. అనంతరం వాటిని తీసుకుని భూమికి తీసుకొచ్చింది. చాంగే-6 వ్యోమనౌక తీసుకొచ్చిన నమూనాలను 2.5 మిలియన్ ఏళ్ల పురాతన అగ్ని పర్వత శిలలు కూడా ఉండొచ్చని చైనా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

చంద్రుని ఆవలి భాగం ఉపరితలాన్ని పరిశోధించేందుకు గత నెలలో చైనా ప్రయోగించిన 'చాంగే-6' లూనార్ ప్రోబ్ అక్కడి మట్టి నమూనాలను తీసుకుని విజయవంతంగా భూమికి తిరిగొచ్చింది. ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియా ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటల 7 నిమిషాలకు చాంగే-6 రిటర్న్ క్యాప్సూల్ ల్యాండ్ అయినట్టు చైనా జాతీయ ఖగోళ పరిశోధన సంస్థ (సీఎన్ఎస్ఏ) వెల్లడించింది. దీంతో చంద్రుని ఆవలి భాగం మట్టి నమూనాలను భూమికి తీసుకొచ్చిన తొలి దేశంగా చైనా రికార్డులకెక్కింది. ఇప్పటివరకు దక్షిణ ధృవాన్ని ఏ దేశం అన్వేషించలేదు. 'చాంగే-6' లూనార్ ప్రోబ్ గత నెల 3న భూమి నుంచి బయల్దేరి జూన్ 2న చంద్రుని దక్షిణ ధృవంలోని అయిట్కిన్ (ఎస్పీఏ) బేసిన్లో దిగింది.

చైనా ప్రయోగించిన చాంగే-6 ప్రోబ్, జాబిల్లి పైనుంచి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చింది. తొలిసారి చంద్రుని అవతలి వైపు నుంచి రాళ్లు, మట్టి నమూనాలను సేకరించి ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియన్ ప్రాంతంలో ప్రోబ్ ల్యాండ్ అయింది. ఇందుకోసం నెల రోజుల ముందు నుంచే ల్యాండింగ్ ప్రాంతంలో వాతావరణశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. మే 3న చాంగే-6ను చైనా ప్రయోగించింది. 53 రోజులు ప్రయాణించి అది చంద్రుని చేరింది. కోర్లో ప్రాంతంలో డ్రిల్ చేసి ఉపరితలం నుంచి రాళ్లను సేకరించింది. గతంలోనూ చైనా చాంగే-5 ప్రోబ్ను పంపి చంద్రుని సమీప వైపు నుంచి చైనా నమూనాలను సేకరించింది.

## సంక్లిష్ట ప్రక్రియ!


చందమామకు సంబంధించి మనకు ఎప్పుడూ కనిపించే ఇవతలి భాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి, భూమికి తీసుకొచ్చింది. కానీ అవతలి భాగం నుంచి ఈ నమూనాలను తీసుకురావడం చాలా సంక్లిష్ట ప్రక్రియ. ఆ ప్రాంతం గురించి శాస్త్రవేత్తలకు పెద్దగా అవగాహన లేదు. ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. ఈ చాంగే-6 యాత్ర ద్వారా అక్కడి వాతావరణంతోపాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చంద్రుడి రెండు ప్రాంతాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయని రిమోట్ సెన్సింగ్ పరిశీలనల్లో వెల్లడైంది. ఇవతలి భాగం ఒకింత చదునుగా ఉంటుంది. కానీ అవతలి ప్రాంతం అంతరిక్ష శిలలు ఢీకొట్టడం వల్ల ఏర్పడిన బిలాలతో నిండిపోయి ఉంటుంది. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో భిన్న రీతుల్లో ఉన్నట్లు ఇప్పటికే వెల్లడైంది. అవతలి భాగం పైపొర ఒకింత మందంగా ఉందని పరిశీలనల్లో తేలింది. దీనికి కారణాలు అంతుచిక్కకుండా ఉన్నాయి.

## ఈ నమూనాలను అధ్యయనం చేస్తే..

చంద్రుడికి రెండు వైపులా ఉన్న భౌగోళిక వ్యత్యాసాలకు సంబంధించి పలు ప్రశ్నలకు సమాధానం దొరుకుతుందని విశ్వసంగా ఉన్నారు. చందమామకు సంబంధించిన ఒక భాగం మాత్రమే భూమి నుంచి కనిపిస్తోంది. ఇవతలి భాగం నియర్ సైడ్ గా పేర్కొంటారు. రెండో భాగం ఫార్ సైడ్గా పిలుస్తారు. ఇప్పటి వరకూ అమెరికా, సోవియట్ యూనియన్ తో పాటు చైనా కూడా పలుమార్లు నియర్ సైడ్ నుంచి నమూనాలు సేకరించి భూమికి తీసుకొచ్చింది. అవతలి భాగం నుంచి మట్టి, శిథిలాలను తీసుకురావడం ఇదే తొలిసారి. చంద్రుడి రెండు ప్రాంతాలు పూర్తిగా వేరుగా ఉంటాయని రిమోట్ సెన్సింగ్ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవతలి భాగం ఒకింత చదునుగా ఉంటుంది. అవతలి ప్రాంతమంతా అంతరిక్ష శిలలు ఢీకొట్టడం వల్ల భారీ బిలాలు ఏర్పడ్డాయి. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో వేరుగా ఉన్నట్లు పరిశోధనలో తేలింది.


## ఎందుకు అన్వేషించాలి?

చంద్రుని యొక్క చాలా వైపు తరచుగా చీకటి వైపు అని పిలుస్తారు, ఎందుకంటే ఇది భూమి నుండి చూడబడదు, సూర్యుని కిరణాలను పట్టుకోదు కాబట్టి కాదు. చంద్రుడు భూమితో టైడల్లీ లాక్ చేయబడింది మరియు అందువల్ల, మనం చంద్రుని యొక్క ఒక వైపు మాత్రమే చూస్తాము, దీనిని సమీప వైపు అని కూడా పిలుస్తారు.సమీప వైపు నుండి చాలా భిన్నంగా ఉన్నందున ఇటీవలి సంవత్సరాలలో దూరంగా ఉన్న వైపు దృష్టి ఉంది. ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం, "ఇది మందమైన క్రస్ట్, ఎక్కువ క్రేటర్స్ మరియు తక్కువ మారియా లేదా



ఒకప్పుడు లావా ప్రవహించే మైదానాలను కలిగి ఉంది. చంద్రుని యొక్క మూలం మరియు పరిణామం గురించి రహస్యాలను పరిష్కరించడానికి శాస్త్రవేత్తలు చాలా వైపు నుండి నమూనాలను పరిశీలించడంలో సహాయపడుతుంది - ఇప్పటి వరకు, శాస్త్రవేత్తలు సమీప వైపు నుండి మాత్రమే నమూనాలను విశ్లేషించగలిగారు. చాలా కాలంగా ఉన్న ప్రశ్నకు దూర-వైపు నమూనాలు కూడా సమాధానాలు ఇవ్వగలవు: ఇది సమీప వైపు నుండి ఎందుకు భిన్నంగా ఉంటుంది?జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ అప్లైడ్ ఫిజిక్స్ ల్యాబ్లోని గ్రహ భూవిజ్ఞాన శాస్త్రవేత్త బ్రెట్ డెనెవి, "ఈ సుదీర్ఘమైన, దీర్ఘ-కాల రహస్యాన్ని గుర్తించడానికి చాలా వైపుకు వెళ్లడం, నమూనాలను పొందడం మరియు వివిధ రకాల జియోఫిజికల్ కొలతలు చేయడం చాలా ముఖ్యం చెప్పారు.

## 20 లక్షల ఏళ్ల నాటి అగ్నిపర్వతశిలలు



చాంగే-6 ప్రోబ్ తీసుకొచ్చిన నమూనాలు 20లక్షల 50 వేల ఏళ్ల క్రితానికి చెందిన అగ్నిపర్వతశిలలకు సంబంధించినవని శాస్త్రవేత్తలు తెలిపారు. చంద్రుని ఆవలివైపున అగ్నిపర్వత శిలలు, క్రేటర్లు ఉంటాయని ఇప్పటికే స్పష్టమైంది. చంద్రుని పుట్టుక, ఉల్కాపాతం వంటి ఎన్నో పరిశోధనలకు ఈ నమూనాలు కీలకం కానున్నాయి. జాబిల్లి ఉపరితలాల మధ్య భౌగోళిక వ్యత్యాసాల గురించిన ప్రశ్నలకు జవాబు చెప్పనున్నాయి. గతంలో అమెరికా, సోవియట్ మిషన్లు చంద్రుని దగ్గరి వైపు నుంచి నమూనాలను సేకరించాయి. అయితే చైనా తొలిసారి జాబిల్లిపై దూర ప్రాంతాల నుంచి మట్టిని సేకరించింది.





## చాంగ్-6 మిషన్ ఏమిటి?

చాంగ్ -6 53 రోజుల సుదీర్ఘ మిషన్. చంద్రుని కక్ష్యకు చేరుకున్న తర్వాత, మిషన్ యొక్క ఆర్బిటర్ సహజ ఉపగ్రహాన్ని చుట్టుముట్టింది, అయితే దాని ల్యాండర్ చంద్ర ఉపరితలంపై 2,500 కిలోమీటర్ల వెడల్పు గల దక్షిణ ధ్రువం-ఐట్కెన్ బేసిన్లోకి దిగింది. "బేసిన్ను సృష్టించిన ప్రభావం - సౌర వ్యవస్థ చరిత్రలో అతిపెద్దది - చంద్ర మాంటిల్ నుండి పదార్థాన్ని తవ్వినట్లు భావిస్తున్నారు. ఆ పదార్థాన్ని తిరిగి పొందగలిగితే, శాస్త్రవేత్తలు చంద్రుని లోపలి చరిత్ర గురించి మరింత తెలుసుకోవచ్చు, "అని నివేదిక తెలిపింది.స్కూపింగ్ మరియు డ్రిల్లింగ్ ద్వారా నమూనాలను సేకరించిన తర్వాత, ల్యాండర్ ఆరోహణ వాహనాన్ని ప్రారంభించింది, ఇది నమూనాలను ఆర్బిటర్ సర్వీస్ మాడ్యూల్కు బదిలీ చేసింది. ఈ మాడ్యూల్ భూమికి తిరిగి వచ్చింది. చంద్రునికి అవతల వైపున సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన ఏకైక దేశం చైనా. 2019లో, దాని చాంగ్-4 మిషన్ ఈ ప్రాంతంలో దిగింది మరియు రోవర్ సహాయంతో చంద్రుని వాన్ కర్మన్ బిలంను



## బుమ్రా నాకంటే 1000 రెట్లు బెటర్

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ ప్రదర్శనపై క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ ప్రశంసల జల్లు కురిపించాడు. తన కంటే చాలా రెట్లు బెటర్ అంటూ కొనియాడటం గమనార్హం.
భారత్కు తొలిసారి వన్డే వరల్డ్ కప్పు అందించిన కెప్టెన్ కపిల్ దేవ్. ఈ టీమ్ఇండియా క్రికెట్ దిగ్గజం ఆల్రౌండర్గా జట్టులో కీలక పాత్ర పోషించాడు. అయితే, తన కంటే అద్భుతమైన బౌలర్ ఉన్నాడని.. అతడే జస్ప్రీత్ బుమ్రాగా కపిల్ అభివర్ణించాడు. టీ20 ప్రపంచ కప్లో బుమ్రా బౌలింగ్ను చూస్తుంటే చాలా ముచ్చటేసిందని వ్యాఖ్యానించాడు. వైవిధ్యమైన బంతులతో ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాడని అభినందించాడు. ప్రస్తుత జట్టుపైనా ప్రశంసల వర్షం కురిపించాడు. బుమ్రా నాకంటే వెయ్యి రెట్లు అద్భుతమైన బౌలర్. ఇప్పుడున్న క్రికెటర్లలో చాలా మంది మంచి నైపుణ్యం కలిగిన వారే. మాకు అనుభవం ఉంది. వారు ఇంకా మెరుగవుతారు. ప్రస్తుత జట్టులో చాలా మంది నాణ్యమైన క్రికెట్ ఆడటంతోపాటు ఫిట్నెస్ విషయంలో చాలా ముందున్నారు. తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇలాగే కొనసాగితే గొప్ప క్రికెటర్లుగా కావడం పెద్ద కష్టమేం కాదు అని కపిల్ వ్యాఖ్యానించాడు.

**మేం కూడా దూకుడుగానే ఆడతాం: ఇంగ్లాండ్ కెప్టెన్**

ఈసారి ప్రపంచ కప్లో భారత్ దూకుడుగా ఆడుతోందని.. తాము కూడా అదే స్థాయిలో ఆడేందుకు ప్రయత్నిస్తామని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. టీమ్ఇండియా వంటి జట్టుతో తలపడేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉంటాం. తీవ్ర ఒత్తిడి ఉంటుంది. అందుకు తగ్గట్టుగా యాక్టివ్గా ఉండాల్సి ఉంది. గత పొట్టి కప్లో మేం 10 వికెట్ల తేడాతో విజయం సాధించాం. ఆ ఫీట్ను మరిచిపోలేం. ఈసారి కూడా ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాం అని జోస్ బట్లర్ పేర్కొన్నాడు.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన దక్షిణాఫ్రికా..



## అఫ్గానిస్థాన్‌పై అలవోక విజయం

టీ20 ప్రపంచకప్లో దక్షిణాఫ్రికా ఫైనల్కు దూసుకెళ్లింది. అఫ్గాన్తో జరిగిన సెమీస్ పోరులో ఘన విజయం సాధించింది. టీ20 ప్రపంచకప్ (20  2024) చరిత్రలో దక్షిణాఫ్రికా తొలిసారి ఫైనల్కు దూసుకెళ్లింది. ట్రినిడాడ్ వేదికగా అఫ్గానిస్థాన్తో జరిగిన సెమీఫైనల్-1 మ్యాచ్లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కీలక మ్యాచ్లో ఆల్రౌండర్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇప్పటి వరకు అనూహ్య విజయాలతో అందరి దృష్టినీ ఆకర్షించిన అఫ్గాన్ ఈ మ్యాచ్లో చేతులెత్తేసింది. దక్షిణాఫ్రికాపై ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది. కేవలం 56 పరుగులకే పరిమితమైంది. స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ డికాక్ (5) తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. అఫ్గాన్ బౌలర్లు చురకత్తుల్లాంటి బంతులు సంధిస్తుండటంతో మరో ఓపెనర్ హెండ్రిక్స్ (29★), తొలి డౌన్లో వచ్చిన మార్క్రమ్ (23★) తొలుత ఒకింత తడబడ్డారు. ఆ తర్వాత క్రీజులో నిలదొక్కుకొని ఆడటంతో మ్యాచ్ సులువుగానే ముగిసింది. అఫ్గాన్ బౌలర్లలో ఫరూకీ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్ - 1 లైవ్ అప్డేట్స్
అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన అఫ్గానిస్థాన్.. 11.5 ఓవర్లలో కేవలం 56 పరుగులకు ఆలౌటైంది. టోర్నీ ఆరంభం నుంచి ఇప్పటివరకు అసాధారణ ప్రతిభ కనబరిచిన అఫ్గాన్ బ్యాటర్లు కీలక మ్యాచ్లో చేతులెత్తేశారు. అజ్మతుల్లా ఒమర్జాయ్ (10) మినహా మిగతా వారెవరూ రెండంకెల స్కోరు చేయలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లు వరుస వికెట్లు పడగొడుతూ అఫ్గాన్ను కుప్పకూల్చారు. ఓపెనర్లు గుర్బాజ్ (0), జర్దాన్ (2), తొలి డౌన్లో వచ్చిన గుల్బాదిన్ నైబ్ (9) పూర్తిగా విఫలమయ్యారు.
ఇన్నింగ్స్ను చక్కదిద్దేందుకు ఒమర్జాయ్ ప్రయత్నించాడు. కానీ, నోకియా బౌలింగ్లో స్టబ్స్కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కెప్టెన్ రషీద్ ఖాన్ (8) కూడా ఆకట్టుకోలేక పోయాడు. నబీ (0), జనత్ (8), నూర్ అహ్మద్ (0), నవీనుల్ హక్ (2), ఫరూకీ (2★) ప్రభావం చూపించలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో జాన్సెన్, షంసీ చెరో 3 వికెట్లు తీయగా.. రబాడా, నోకియా రెండేసి వికెట్లు పడగొట్టారు.

## సెమీఫైనల్‌కు ఇలాంటి మైదానమా?


### అఫ్గాన్ కోచ్ అసహనం



టీ20 సెమీఫైనల్ 1కు ఎంపిక చేసిన మైదానంపై అఫ్గానిస్థాన్ కోచ్ టార్ట్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. టీ20 ప్రపంచకప్ సిరీస్లో అసాధారణ పోరాటం చేసి, అందరి దృష్టినీ ఆకర్షించిన అఫ్గానిస్థాన్ జట్టు సెమీఫైనల్లో చేతులెత్తేసింది. 9 వికెట్ల భారీ తేడాతో ప్రత్యర్థి దక్షిణాఫ్రికా చేతిలో పరాజయం పాలైంది. కేవలం 56 పరుగులకే ఆలౌటైంది. టీ20 ప్రపంచకప్ (20  )చరిత్రలో ఇదే అత్యల్ప స్కోరు. టీ20 ప్రపంచకప్ 2024లో అఫ్గాన్ ప్రయాణం ముగిసిన నేపథ్యంలో ఆ జట్టు కోచ్.. జొనాథన్ ట్రాట్ స్పందించారు. పిచ్ ఎంపికపై తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. సెమీఫైనల్ లాంటి కీలక మ్యాచ్కు ఇలాంటి వేదికను ఎంచుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు.
విజయం మాకు అందని ద్రాక్షగా మిగిలిపోయిందన్న ఉద్దేశంతో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. సెమీఫైనల్ లాంటి మ్యాచ్కు ఈ వేదిక సరికాదు. సింపుల్గా చెప్పాలంటే.. ఇరుజట్ల మధ్య పోటీ న్యాయమైన పోరాటం జరగాలి. స్పిన్నర్లకు, సీమర్లకు అనుకూలంగా లేకుండా.. పిచ్ ఫ్లాట్గా ఉండాలని నేను అనను. బంతిని ఆడేందుకు బ్యాటర్ ఎంత కష్టపడ్డాడో ఈ మ్యాచ్ చూసిన ప్రతిఒక్కరికీ అర్థమవుతుంది. టీ 20 మ్యాచ్లంటేనే అటాక్ చేయడం, పరుగులు రాబట్టడం, వికెట్లు తీయడం అంతే తప్ప.. వికెట్లు కాపాడుకోవడానికి బ్యాటర్లు ప్రయత్నించడం కాదు. ఇరు జట్లకూ పిచ్ ఇబ్బందికరంగానే ఉంది. అయితే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ టీమ్ తక్కువ స్కోరు చేయడంతో విజయం దక్షిణాఫ్రికా వశమైంది. అంతే తప్ప ఈ మ్యాచ్లో అసలైన పోరు జరగలేదు అని ట్రాట్ వ్యాఖ్యానించారు.

## అందుకే నితీశ్‌ను తప్పించారా?


### దరిద్రానికి బ్రాండ్ అంబాసిడర్‌లా ఉన్నావే!



భారత జట్టులో చోటు దక్కిందనే సంతోషం తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి కొన్ని రోజులు కూడా లేకపోయింది. టీమిండియా జెర్సీని ధరించకుండానే జట్టు నుంచి వైదొలిగాడు. జింబాబ్వే పర్యటనకు ఇటీవల ప్రకటించిన భారత జట్టులో తొలుత నీతీశ్ చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్లో సత్తాచాటి భవిష్యత్ స్టార్గా అందరి దృష్టిని ఆకర్షించాడు.
దీంతో ఏకంగా జాక్పాట్ కొట్టి భారత జట్టుకు తక్కువ వ్యవధిలోనే ఎంపికయ్యాడు. కానీ బుధవారం బీసీసీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. 'అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ గాయపడిన నితీశ్ రెడ్డి స్థానాన్ని శివమ్ దూబేతో భర్తీ చేసింది. నితీశ్ గాయాన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోంది' అని బీసీసీఐ పేర్కొంది. అయితే నితీశ్ గాయం గురించి బీసీసీఐ స్పష్టత ఇవ్వలేదు. దీంతో నితీశ్పై వేటు వేశారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దూబెను హార్దిక్ పాండ్యలా సిద్ధం చేయాలనే ఉద్దేశంతో నితీశ్కు బదులుగా దూబెకు అవకాశం ఇచ్చేరేమో అనే సందేహాలు కూడా వచ్చాయి. అయితే నితీశ్ గాయం కారణంగానే జట్టులో చోటు కోల్పోయాడని తెలిస్తోంది. హెర్నియా సమస్యతో ఈ తెలుగు తేజం బాధపడుతున్నట్టు సమాచారం.
దేశం తరఫున ప్రాతినిథ్యం వహిస్తూ విజయాలు సాధించడం ప్రతి క్రికెటర్ కల. కొందరికి ఈ అవకాశం చాలా ఆలస్యంగా వస్తుంది. కానీ 21 ఏళ్లకే నితీశ్ ఛాన్స్ దక్కించుకున్నాడు. అయితే అదృష్టం తలుపు తట్టిన కొన్ని గంటలకే దురదృష్టం గాయం రూపంలో అతని దరికి చేరింది. భారత జట్టు నుంచి దూరం చేసింది. ఈ నేపథ్యంలో నితీశ్ పరిస్థితి ఎవరికీ రాకూడదని, దరిద్రానికి బ్రాండ్ అంబాసిడర్లా ఉన్నాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, జులై 4 నుంచి ప్రారంభమయ్యే జింబాబ్వే పర్యటనలో టీమిండియా ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది.
జింబాబ్వే పర్యటనకు ఎంపికైన భారత జట్టు:
శుభ్మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజూ శాంసన్(కీపర్), ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్పాండే, శివమ్ దూబే.

## ఈ ప్రపంచ కప్‌ను మేము ఎప్పటికీ గుర్తుంచుకుంటాం

### ఆఫ్ఘన్ కెప్టెన్ రషీద్ భావోద్వేగ ట్వీట్!



2024 టీ20 ప్రపంచకప్లో ఆఫ్ఘనిస్థాన్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి ఛాంపియన్ జట్లకు షాకిచ్చి మరీ సెమీ ఫైనల్ వరకు దూసుకెళ్లింది. అయితే, వరల్డ్కప్లో ఆఫ్ఘన్ అద్భుత జర్నీ ముగిసింది. గురువారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి సెమీస్లో ఓడి మెగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలిసారి వరల్డ్కప్ టోర్నీలో ఫైనల్కి చేరాలనుకున్న ఆఫ్ఘన్కు పరాభవం ఎదురైంది. దీంతో ఆ జట్టు కెప్టెన్ రషీద్ ఖాన్ తో పాటు జట్టు ఆటగాళ్లంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే మ్యాచ్ అనంతరం రషీద్ ఖాన్ భావోద్వేగ ట్వీట్ చేశాడు.
ఈ ప్రపంచకప్ను మేము ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. మా జట్టులో ప్రతి ఒక్కరూ అద్భుతంగా పోరాడారు. వారి పట్ల నిజంగా గర్వంగా ఉంది. ఈ ఓటమి నుంచి నేర్చుకొని వచ్చే సీజన్లో గొప్పగా తిరిగొస్తాం. టోర్నీలో మాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని రషీద్ తన ట్వీట్లో పేర్కొన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘన్ తడబడింది. 11.5 ఓవర్లలో 56 రన్స్కే కుప్పకూలింది. ఆ జట్టులో 10 పరుగులు చేసిన అజ్మతుల్లా టాప్ స్కోరర్. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. ఇక సఫారీ బౌలర్లలో జాన్సెన్, షంసీ చెరో 3 వికెట్లు తీస్తే.. కసిగో రబాడ, నోకియా తలో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం దక్షిణాఫ్రికా 8.5 ఓవర్లలోనే 1 వికెట్ కోల్పోయి 57 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించింది.

## అప్పుడు కెమెరా తనవైపే ఉందని కోహ్లీకి తెలియదు

బంగ్లాదేశ్తో మ్యాచ్లో భారత స్టార్ బ్యాటర్ రిషభ్ పంత్ ఔటైన తీరుపై విరాట్-రోహిత్ మాట్లాడుకున్న దృశ్యాలు నెట్టింట వైరల్గా మారిన సంగతి తెలిసిందే.
టీ20 ప్రపంచకప్ (20  2024) చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే ఒక సెమీస్ ముగియగా.. రెండో సెమీస్లో భారత్-ఇంగ్లాండ్ (గ్రా  ) జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే, సూపర్-8లో భాగంగా బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడి క్యాచ్ ఔట్గా పెవిలియన్కు చేరాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ-రోహిత్  తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంభాషించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. డగౌట్కు వచ్చిన పంత్తో ఇదే విషయంపై కోహ్లీ చర్చించిన దృశ్యాలు నెట్టింట హల్చల్ చేశాయి. దీనిపై భారత మాజీ క్రికెటర్ పీయూశ్ చావ్లా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు ఫర్వాలేదు. పెద్ద మ్యాచుల్లో పునరావృతమైతే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. వరుసగా రెండుసార్లు ఇదే తప్పిదం చేయకూడదు. రోహిత్-విరాట్ మాట్లాడుకుంటూ కనిపించారు. రిషభ్ పంత్ ( ) సత్తా ఏంటో వారికి తెలుసు. ఇలా అనవసరంగా వికెట్ను సమర్పించడం వారిని నిరాశకు గురి చేసింది అని భారత మాజీ ఆటగాడు పీయూశ్ చావ్లా వ్యాఖ్యానించాడు. కామెంటేటర్లు దీప్దాస్ గుప్తా, సంజయ్ మంజ్రేకర్ కూడా ఆ మ్యాచ్ సమయంలో ఇలానే స్పందించారు.
రోహిత్తో విరాట్ మాట్లాడుతున్న దృశ్యాలను మనం చూశాం. రిషభ్ చాలా బాగా ఆడాడు. కానీ, అవసరమైన సమయంలో ఇలాంటి షాట్తో పెవిలియన్కు చేరాడు. అదే అతడిని నిరుత్సాహానికి గురి చేసింది అని దీప్దాస్ తెలిపాడు.
రిషభ్ పంత్ ఔటైనప్పుడు విరాట్ రియాక్షన్ను గమనించారా? ఆ సమయంలో కెమెరా తనవైపు ఉందని కోహ్లీ అనుకోలేదు. పంత్ అలాంటి క్యాచ్ ఇచ్చిన వెంటనే స్పందించి తన మొహానికి టవల్ అడ్డు పెట్టుకున్నాడు. సగటు క్రికెట్ అభిమాని ఎలా స్పందిస్తాడో.. కోహ్లీ కూడా అలాంటి రియాక్షనే ఇచ్చాడు అని మంజ్రేకర్ వెల్లడించాడు.



### అప్పుడు సచిన్ కోసం గెలిచాం.. ఇప్పుడు అతని కోసం

## ప్రపంచ కప్ గెలవండి



హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కోసమైనా టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలవాలని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. సచిన్ టెండూల్కర్ కోసం తాము 2011 వన్డే ప్రపంచకప్ గెలిచామని చెప్పిన సెహ్వాగ్.. ఇప్పుడు ద్రవిడ్ కోసం గెలవాలని సూచించాడు.
ఆటగాడిగా రాహుల్ ద్రవిడ్కు ప్రపంచకప్ దక్కలేదని, కోచ్గానైనా ఆ ముచ్చట తీర్చాలన్నాడు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత టీమిండియా మరో ఐసీసీ టైటిల్ గెలవలేదు. అప్పటి నుంచి నాకౌట్ దశ దాటలేదు. రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా పరాజయాలే ఎదురయ్యాయి. 2022 టీ20 ప్రపంచకప్లో ఇంగ్లండ్తో సెమీఫైనల్లో ఓడిన టీమిండియా.. గతేడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆసీస్ చేతిలో పరాజయంపాలైంది. టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ఈ టీ20 ప్రపంచకప్తోనే ముగియనుంది. వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో అసాధారణ ప్రదర్శన సెమీఫైనల్ చేరిన టీమిండియా.. మరికాసేపట్లో జరిగే ఈ నాకౌట్ మ్యాచ్లో ఇంగ్లండ్తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే .. ఫైనల్లో సౌతాఫ్రికాతో టీమిండియా తలపడనుంది. ఓడితే మాత్రం ఇంటిదారి పట్టనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో ప్రముఖ క్రికెట్ వెబ్సైట్తో మాట్లాడిన సెహ్వాగ్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'సచిన్ టెండూల్కర్ కోసమే మేం 2011 వన్డే ప్రపంచకప్ ఆడాం. అతని కోసమే టైటిల్ గెలిచాం. ఇప్పుడు రాహుల్ ద్రవిడ్ కోసం ప్రపంచకప్ గెలవండి. ప్లేయర్గా ప్రపంచకప్ గెలవని రాహుల్ ద్రవిడ్కు కోచ్గానైనా ఆ ముచ్చట తీర్చండి. రోహిత్ పవర్ ప్లే ఆడితే గొప్ప అనుకున్నా. కానీ అతను పవర్ ప్లే తర్వాత కూడా చెలరేగాడు.

## సెమీఫైనల్‌కు ఈ పిచ్ ఎవరైనా వాడతారా?

దక్షిణాఫ్రికా వర్సెస్ అఫ్గానిస్థాన్ సెమీఫైనల్ను నిర్వహించిన పిచ్పై ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ తీవ్ర విమర్శలు చేశాడు. కీలక మ్యాచ్లో ఎలా స్పందిస్తుందో తెలియని కొత్త వికెట్ను ఉపయోగించడం వింతగా ఉందని అన్నాడు. మ్యాచ్లో అస్థిర బౌన్స్ లభించిందని పేర్కొన్నాడు. ట్రిండాడ్ వేదికగా గురువారం అఫ్గానిస్థాన్తో జరిగిన మ్యాచ్లో దక్షిణాఫ్రికా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్కు దూసుకెళ్లింది. వరల్డ్ కప్ చరిత్రలో ప్రొటీస్కు ఇదే తొలి టైటిల్ పోరు.
మందకొడి పిచ్పై మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ 11.5 ఓవర్లలో 56 పరుగులకే ఆలౌటైంది. వరల్డ్ కప్ సెమీఫైనల్ చరిత్రలోనే అత్యల్ప స్కోరు నమోదు చేసిన జట్టుగా అఫ్గానిస్థాన్ కోరుకోని రికార్డు సాధించింది.
సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జేన్సన్ (3/16), షంసీ (3/6) చెరో మూడు వికెట్లతో విజృంభించారు. రబాడ (2/14), నోకియా (2/7) తలో రెండు వికెట్లతో సత్తాచాటారు.
అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 8.5 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఆదిలోనే డికాక్ (5; 8 బంతుల్లో, 1 ఫోర్) ఔటైనా రీజా హెండ్రిక్స్ (29 నాటౌట్; 25 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), మార్క్రమ్ (23 నాటౌట్; 21 బంతుల్లో, 4 ఫోర్లు) జట్టును విజయతీరాలకు చేర్చారు. అయితే మ్యాచ్ అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్క్రమ్ కూడా పిచ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్కు ఎంతో సవాలుగా ఉందని తెలిపాడు.
కాగా, కొత్త పిచ్ కాకుండా గతంలో వెస్టిండీస్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్ జరిగిన పాత్ పిచ్పై మ్యాచ్ నిర్వహిస్తే బాగుండేదని రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. "ఎలా స్పందిస్తుందో తెలియని కొత్త వికెట్ను సెమీఫైనల్లో ఉపయోగించడం వింతగా ఉంది. పది రోజుల్లో ఈ వికెట్ను సిద్ధం చేశారని విన్నాను. ఈ ప్రపంచకప్లో ఈ వేదికపై వెస్టిండీస్-న్యూజిలాండ్ మ్యాచ్ జరిగింది. వాళ్లు ఆడిన వికెట్ 140-150 పరుగులు చేస్తుందనే అవగాహన ఉంది. బంతి స్వింగ్ అవుతుందని తెలుసు. దాన్ని ఎదుర్కోగలం. కానీ బౌన్స్లో అనూహ్య మార్పులు రావడమేంటి? నేనే గ్రౌండ్ సిబ్బంది అయితే, కీలక పోరులో ఇలా చేయను" అని పాంటింగ్ అన్నాడు.



## విరాట్ విధ్వంసం మాకు తెలుసు.. మేం ప్రిపేర్డ్‌గానే ఉన్నాం : ఇంగ్లాండ్ కోచ్

కొన్ని మ్యాచుల్లో సరిగా ఆడనంత మాత్రాన విరాట్ కోహ్లీని తక్కువగా అంచనా వేయడం లేదని ఇంగ్లాండ్ ప్రధాన కోచ్ మాథ్యూస్ మాట్ వ్యాఖ్యానించాడు.
టీ20 ప్రపంచ కప్ (20  2024) రెండో సెమీస్కు సమయం ఆసన్నమైంది. భారత్తో తలపడేందుకు ఇంగ్లాండ్ సిద్ధమైంది. గయానా వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇంగ్లిష్ జట్టును కలవరపెట్టే ఆటగాళ్లలో కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు ( ) విరాట్ కోహ్లీ ఉన్నాడు. ప్రస్తుత పొట్టి కప్లో కోహ్లీ పెద్దగా ఫామ్లో లేడు. అయినా, తాము మాత్రం విరాట్పై ఓ కన్నేసి ఉంచుతామని ఇంగ్లాండ్ ప్రధాన కోచ్ మాథ్యూస్ మాట్ వ్యాఖ్యానించాడు. అతడి విధ్వంసం గురించి తమకు తెలుసునని... అడ్డుకొనేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించాడు. విరాట్ కోహ్లీ చాన్నాళ్లుగా క్లాస్ క్రికెట్తో తన సత్తా ఏంటో నిరూపించుకొన్నాడు. అతడిని అడ్డుకోవడానికి అన్ని మార్గాల్లోనూ సిద్ధంగా ఉన్నాం. ఒక్కసారి కోహ్లీ కుదురుకున్నాడంటే అతడిని ఆపడం చాలా కష్టం. ఈ భారత స్టార్ దూకుడు ఎలా ఉంటుందో మాకు తెలుసు. కీలకమైన మ్యాచుల్లో విరాట్ మరింత నైపుణ్యం ప్రదర్శిస్తాడు. టీమ్ఇండియాకు అతడే కీలక ప్లేయర్ అనడంలో సందేహం లేదు. ఇప్పటి ఈ టోర్నీలో కోహ్లీ పెద్దగా రాణించలేదు. అలాగని అతడిని తక్కువగా అంచనా వేస్తే మేం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. పెద్ద మ్యాచుల్లో తమ విలువేంటో స్టార్లు ఆటతీరుతో చెబుతారు అని మాట్ వ్యాఖ్యానించాడు.

**టాప్-2లోకి రావాలంటే..**


ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన తొలి బ్యాటర్గా రోహిత్ శర్మ (4,165) కొనసాగుతున్నాడు. అతడి తర్వాత పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ (4,145) ఉన్నాడు. విరాట్ కోహ్లీ 4,103 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్తో మ్యాచ్లో కనీసం 43 పరుగులు చేస్తే కోహ్లీ రెండో స్థానంలోకి వస్తాడు. అప్పుడు టీ20ల్లో టాప్ స్కోరర్లు ఇద్దరూ భారత స్టార్లే అవుతారు.



# పవన్ ఉస్తాద్ హిందీవర్షన్ రిలీజ్ డేట్ ఫిక్స్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ప్రారంభం అయిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. తమిళ సూపర్ స్టార్ విజయ్ నటించిన హిట్ మూవీ తేరి కి ఉస్తాద్ భగత్ సింగ్ రీమేక్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మాణం మొదలు పెట్టారు. కేవలం మూడు నెలల్లో ముగించి విడుదల చేస్తానంటూ దర్శకుడు హరీష్ శంకర్ చెప్పాడు. కానీ ఆ మూడు నెలల డేట్లను కూడా పవన్ ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటి వరకు కేవలం పది నుంచి పదిహేను రోజుల షూట్ మాత్రమే పూర్తి అయ్యింది. బ్యాలన్స్ షూట్ ఇంకా చాలా ఉందని సమాచారం అందుతోంది.

పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏపీ ఉప ముఖ్యమంత్రి, అంతే కాకుండా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన చేయాల్సిన సినిమాలను పూర్తి చేస్తాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సగానికి పైగా పూర్తి అయిన సినిమాలకు ఏదో ఒక విధంగా డేట్లు ఇస్తాడనే టాక్ వినిపిస్తుంది. తేరి సినిమా తెలుగు రీమేక్ పరిస్థితి ఉందా? లేదా? అన్నట్టుగా ఉంటే, హిందీ రీమేక్ మాత్రం రెడీ అవుతోంది. వరుణ్ ధావన్ హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ రీమేక్ కు 'బేబీ జాన్' అనే టైటిల్ ను ఖరారు చేయడం జరిగింది. ఒరిజినల్ వర్షన్ దర్శకుడు అట్లీ హిందీలో రీమేక్ ను నిర్మిస్తూ ఉంటే, కలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా బేబీ జాన్ సినిమాను ఇదే ఏడాది డిసెంబర్ 25న విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు.



# షూటింగ్ లొకేషన్ లో బిగ్ బాస్ అమర్ దీప్ కు సన్మానం



ఎమ్ 3 మీడియా మరియు మహా మూవీస్ పతాకంపై మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ చౌదరి మరియు సుప్రియ సురేఖావాణి హీరో హీరోయిన్ గా నటిస్తున్న చిత్రానికి మహేంద్ర నాథ్ కూ%శీ%డ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే స్టార్ మా లో నిర్వహించిన నీతోనే డాన్స్ షో లో అమర్ దీప్ చౌదరి మరియు తన భార్య తేజు విజేతగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ షూటింగ్ మధ్యలో కేక్ ని కట్ చేసి హీరో అమర్ డీప్ ని సన్మానించారు. ఈ సందర్భంగా అమర్ దీప్ చౌదరి మాట్లాడుతూ "నేను స్టార్ మా లో నిర్వహించిన నీతోనే డాన్స్ షో లో నేను నా భార్య విజేతగా నిలవటం చాలా సంతోషంగా ఉంది. నన్ను గెలిపించిన తెలుగు ప్రేక్షకులకి మరియు స్టార్ మా కి నా కృతజ్ఞతలు. మా సినిమా షూటింగ్ జరుగుతుంది. త్వరలోనే మరిన్ని విషయాలతో మీ ముందుకు వస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేంద్ర నాథ్ కూ%శీ%డ్ల , డైరెక్టర్ మాల్యాద్రి రెడ్డి, హీరోయిన్ సుప్రీత తదితరులు లు పాల్గొన్నారు.

# 'సంబరాల ఏటి గట్టు' మధ్య సాయి ధరమ్‌తేజ్

మెగా హీరో సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష సినిమాతో చివరిగా సాలీడబ్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ తో కలిసి బ్రో సినిమాలో నటించారు. ఈ సినిమా ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. తరువాత సంపత్ నంది దర్శకత్వంలో గంజా శంకర్ అనే సినిమాని ఎనౌన్స్ చేశారు. అయితే మూవీ బడ్జెట్‌తో పాటు ఇతర కారణాల వలన క్యాన్సిల్



అయినట్లు తెలుస్తోంది. టైటిల్ పైన కూడా అభ్యంతరాలు వచ్చాయి. దీంతో కొంత గ్యాప్ తీసుకొని హనుమాన్ మూవీ ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి నిర్మాణంలో కొత్త సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రస్తుతం మూవీకి సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని తెలుస్తోంది. ఐశ్వర్య లక్ష్మి ఈ సినిమాలో తేజ్‌కి జోడీగా కనిపించబోతోందంట. భారీ బడ్జెట్‌తోనే మూవీ తెరకెక్కను న్నట్లు తెలుస్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ ఉండబోతోం దంట. ఈ సినిమాకి ఇంటరెస్టింగ్ టైటిల్ ని చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. 'సంబరాల ఏటిగట్టు' అనే టైటిల్ ని ఖరారు చేసారంట. ఈ టైటిల్ ఫ్యామిలీ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యే విధంగా ఉందనే మాట వినిపిస్తోంది. అలాగే విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కథ ఉండబోతోందని టైటిల్ బట్టి అర్థమవుతోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన పూర్తి వివరాలు బయటకొచ్చే అవకాశం ఉందంట. ఈ మధ్యకాలంలో అందరూ పీరియాడిక్ డ్రామాలు ఎక్కువగా టచ్ చేస్తున్నారు. అలాగే తేజ్ కూడా విరూపాక్ష సిని మాలో ఇంచుమించు పీరియాడికల్ ఫిక్షన్ జోనర్ లోనే చేసి సక్సెస్ అందుకు న్నాడు. సంబరాల ఏటిగట్టు కూడా అదే తరహాలో ఉంటుందంట. అలాగే యాక్షన్ పార్ట్ కి ఈ సినిమాలో ప్రాధాన్యత ఉంటుందనే మాట వినిపిస్తోంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కోసం పెద్ద సెట్ కూడా వేశారంట.





# క్రేజీ క్రేజీగానేషనల్ క్రష్ డ్యాన్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా తన అభిమానులతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సరదాగా ఉండేందుకు ఇష్టపడుతుంది. పాన్-ఇండియా స్టార్ గా ఎదిగినా కూడా ఆమె తరచుగా ఫన్నీ పోస్ట్ లతో వార్తల్లో నిలుస్తుంది. తాజాగా పుష్ప ఫేం రష్మిక తన ఇన్స్టాగ్రామ్ లో ఒక సరదా వీడియోను షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంది. ఆ వీడియో కాస్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆ వీడియోలో రష్మిక యానిమల్ సినిమాలోని మోస్ట్ ట్రెండింగ్ 'జమాల్ కుదు' అనే పాటకు డ్యాన్స్ చేస్తూ, తలపై కొబ్బరికాయను బ్యాలెన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఈ ఫన్నీ వీడియోను షేర్ చేస్తూ రష్మిక "నిద్ర లేని రాత్రి తర్వాత నా ఆటుపోట్లను బ్యాలెన్స్ చేసుకునే మార్గాలు" అంటూ సరదా ఎమోజీలను జత చేసింది. అలాగే, "తమకసరదాగా ఉండేందుకు విభిన్న సవాళ్లను ముందుకు తెచ్చుకోండి" అంటూ స్మైలీ ఎమోజీతో క్యాప్షన్ జత చేసింది. రష్మిక అభిమానులు ఆమె ప్రత్యేక ప్రతిభను మెచ్చుకుంటూ, కామెంట్స్‌లో ప్రేమను వెల్లబోసారు. ఒక అభిమాని వావ్ అని కామెంట్ చేయగా, మరొకరు ఆమె సింప్లిసిటీని గుర్తు చేస్తూ, "ఈగో లేని నటి" అని లవ్లీ కామెంట్ అందించాడు. కొందరు ఆమెను "క్రష్మిక" అని ప్రేమగా పిలిస్తే, మరికొందరు "నేషనల్ క్రష్ కు ఇలాంటివి చేయడం చాలా సులభం" అంటూ ప్రశంసించారు. రష్మిక సినిమా కెరీర్ విషయానికి వస్తే.. గత కొంతకాలంగా ఆమె ఎలాంటి సినిమా చేసినా కూడా బాక్సాఫీస్ వద్ద సాలీడ్ రిజల్ట్ ను అందుకుం టున్నాయి. రాబోయే ప్రాజెక్టులలో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'పుష్ప 2', మరియు 'సికందర్' సినిమాలు ఉన్నా యి. 'ది గర్ల్‌ఫ్రెండ్' అనేది రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తెలుగు రొమాంటిక్ డ్రామా, ఇందులో రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# జూలై 12 నుంచి స్ట్రీమింగ్ కు "అగ్నిసాక్షి"



డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఫస్ట్ టైమ్ లాంగ్ ఫార్మేట్ షోగా అగ్ని సాక్షి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. జూలై 12వ తేదీ నుంచి అగ్నిసాక్షి స్ట్రీమింగ్ ప్రారంభం కానుంది. ఈ షోలో పాపులర్ టెలివిజన్ జంట అర్జున్ అంబడి, ఐశ్వర్య నటిస్తున్నారు. డ్రామాతో కూడిన ఇంటెన్స్ స్టోరీలైన్, పవర్ ఫుల్ పర్ ఫార్మెన్స్‌లతో అగ్నిసాక్షి ప్రేక్షకుల్ని ఆకట్టుకో నుంది. డెడికేటెడ్ పోలీస్ ఆఫీసర్ శంకర్‌గా అర్జున్ అంబడి, జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయిన యువతి గౌరి పాత్రలో ఐశ్వర్య కనిపించను న్నారు. ఒక మిస్టీరియస్ మర్డర్ కేసు ఈ జంట జీవితాన్ని మలుపుతిప్పు తుంది. సస్పెన్స్, ఎమోషన్, ట్విస్టులతో అగ్ని సాక్షి ఆద్యంతం ఆసక్తికరంగా సాగనుంది. అగ్నిసాక్షికి అన్ని వర్గాల ప్రేక్షకుల మంచి రెస్పాన్స్ వస్తుందని డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఆశిస్తోంది.

# "గ్యాంగ్ స్టర్" మూవీ టీజర్ లాంచ్



చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ లో రవి, నరసింహా సమర్పణలో ఈ చిత్రానికి కొరియోగ్రఫీ, ఎడిటింగ్, ఫైట్స్ అందించడమే కాదు నిర్మిస్తూ దర్శక త్వం వహించారు చంద్రశేఖర్ రాథోడ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న గ్యాంగ్ స్టర్ సినిమా ఆగస్టులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ - సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ లో డీఎఫ్ టీ కోర్స్ చేశాను. కొన్ని షార్ట్ ఫిలింస్ చేసిన తర్వాత నాలుగేళ్ల కిందట ఈ మూవీ స్టోరీ డెవలప్ చేశాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా వర్క్ చేసుకుంటూ వచ్చాం. మనం ఏదైనా బలంగా అనుకుంటే జరిగి తీరుతుంది అనేందుకు గ్యాంగ్ స్టర్ సినిమా ఎగ్జాంపుల్. మాకు ఫిలిం మేకింగ్‌లో ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. అయితే ఎలాగోలా, ఎవరో ఒకరి ద్వారా అవి సాల్వ్ అయ్యేవి. మా ఈవెంట్ కు ఇంతమంది పెద్దలు వచ్చి బ్లెస్ చేయడం కూడా నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. సినిమా టైటిల్స్ లో నాలుగైదు పేర్లు నావే ఉండాలని నేను అనుకోలేదు. డబ్బులు లేక ఫైట్స్, ఎడిటింగ్, కొరియోగ్రఫీ నేనే చేసుకున్నా. గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ ను విజయేంద్రప్రసాద్ గారికి చూపించాను. ఆయన హగ్ చేసుకుని టీజర్ బాగుందంటూ ఆశీర్వదించారు. త్వరలోనే మీ ముందుకు మా గ్యాంగ్ స్టర్ సినిమాను తీసుకు రాబోతున్నాం. కల్కితో పాటు మా మూవీ టీజర్ కొన్ని థియేటర్స్ లో ప్లే చేస్తున్నాం. కల్కి మూవీ వెయ్యి కోట్ల వసూళ్లు సాధించాలి అన్నాం.

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఎలక్ట్రిఫైయింగ్



స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మ కమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి ట్రెమం డస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్ కి మరో బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సెకండ్ లుక్‌ని రిలీజ్ చేశారు. అజిత్ బ్లాక్ షేడ్స్ ధరించి ప్రిజనర్ యూనిఫామ్‌లో ఎలక్ట్రిఫైయింగ్ న్యూ అవతార్ లో కనిపించిన ఈ పవర్ ప్యాక్డ్ లుక్ అదిరిపోయింది. అజిత్ చేతిపై వున్న టాటూ, బ్యాక్ గ్రౌండ్ లో మ్యాసీవ్ గన్ ఫైరింగ్ స్టన్నింగ్‌గా వున్నాయి. అందరినీ ఆకట్టుకున్న ఈ ఎలక్ట్రిఫైయింగ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



# స్పై థ్రిల్లర్‌లో ఆషికా



2024 లో గ్రాండ్ సక్సెస్ తో ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాథ్. అమ్మడికి ఏడాది ఆరంభం లోనే 'నా సామి రంగ' రూపంలో మంచి కమర్షియల్ సక్సెస్ దక్కిన సంగతి తెలిసిందే. అప్పటికే 'అమిగోస్' తో బ్యూటీ ఫుల్ గార్ల్ గా మంచి ఇమేజ్ సంపాదించుకున్న కన్నడ బ్యూటీకి రెండవ సినిమా విజయం మంచి బూస్టింగ్ లా కలిసొచ్చింది. దీంతో ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాకే ప్రమోట్ అయింది. ఆయన హీరోగా నటిస్తోన్న 'విశ్వంభర'లో ఛాన్స్ అందుకుంది. 'సామిరంగ' విజయం చూసే చిరు కూడా అవకాశం కల్పించారు. చిరు-నాగ్ ల స్నేహం కూడా ఇక్కడ కన్నడ బ్యూటీకి కలిసొచ్చిన అంశం. ఇవిగాక శాండిల్ వుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఓ కోలీవుడ్ హిట్ సినిమా సీక్వెల్ లో భాగమైంది. కార్తీ సరసన సర్దార్ -2లో నాయికగా ఎంపిక చేసారు. ఇంతవరకూ అమ్మడికి స్పై యాక్షన్ థ్రిల్లర్ లో నటించే ఛాన్స్ రాలేదు. కమర్షియల్ చిత్రాల్లోనే నటిం చింది. తొలిసారి యాక్షన్ స్కోప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ రావడంతో అమ్మడి ఆనందానికి అవధుల్లేవ్. నటిగా ఆమెలో కొత్త కోణాన్ని బయటకు తెచ్చే సినిమా అవుతుందని చెప్పొచ్చు. హీరోల సరసన రొమాంటిక్ పాత్రలకు పక్కా హీరోయిన్ అనే ఇమేజ్ ఆషీకా పై ఉంది. నేచురల్ పెర్ఫార్మర్ గానూ పేరుంది. కానీ యాక్షన్ చిత్రాలకు ఈ రెండు పనికిరావు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.